30-01Pg1fS:Layout 1 1/1/02 7:00 AM Page 1

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

శ్రీకాకుళం : fb.com/vaartha

PUBLISHED FROM SRIKAKULAM , VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM

30-1-2024 మంగళవారం సంపుటి : 29 సంచిక : 360, పేజీలు : 12 వెల : 6.50




**SHOWROOMS: ANDHRA PRADESH: SRIKAKULAM:** RENAULT Srikakulam Mob: +91 8448481380. **VISAKHAPATNAM:** RENAULT Visakhapatnam Mob: +91 8527240397.



సోమవారం కూచ్‌బెహార్ జిల్లాలో పర్యటించిన పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ

# రాష్ట్రంలో ఉన్నది బిజెపి ప్రభుత్వమే

>> నాన్ని బిజెపి ప్రభుత్వ పెద్దల దగ్గర తాకట్టుపెట్టారని రాష్ట్రంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని కేవలం ప్రచారాలతోనే ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని చెబుతున్నారని విమర్శించారు.2014 నుండి 2019 వరకు చంద్రబాబు పాలనలో ప్రత్యేక హోదా తేవాలని ధర్నాలు నిర్వహించిన జగన్‌మోహన్‌రెడ్డి ఈ రోజు 31 మంది ఎంపీలు ఉన్నా కూడా కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా సాధించలేక పోయారని, ప్రత్యేక హోదా విషయంలో చంద్రబాబు,జగన్‌మోహన్‌రెడ్డి ఒకటే విధానాన్ని పాటించి ఆంధ్రప్రదేశ్ ప్రజలకు తీరని ద్రోహం చేశారని అలాగే ఆంధ్రప్రదేశ్‌లో రాజధాని ఎక్కడ అని ప్రశ్నలు సంధించారు.కర్నూలు న్యాయ రాజధాని చేస్తానని చెప్పి జగన్‌మోహన్‌రెడ్డి మాట తప్పారని చంద్రబాబు,జగన్ ఇద్దరు కూడా ప్రధాన మంత్రి మోడీ దగ్గర రాష్ట్ర ప్రజల ఆత్మాభిమానాన్ని తాకట్టుపెట్టారని అలాగే కర్నూలు జిల్లాలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో వచ్చిన నీటి ప్రాజెక్టుల మినహా ఇప్పటి వరకు ఒక్క ప్రాజెక్టు కూడా చంద్రబాబు గాని,జగన్‌మోహన్‌రెడ్డి గాని తేలేదని రాష్ట్రంలో కల్తీ మద్యంతో అత ధికంగా మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఇది కేవలం ప్రభుత్వ వైఫల్య మని కార్యకర్తలకు వివరించారు.ఈ సందర్భంగా వైఎస్ షర్మిల కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తూ ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి అనేది కాంగ్రెస్‌తోనే సాధ్యమని పోలవరం, ప్రత్యేక హోదా, ఆంధ్రప్రదేశ్ రాజధాని ఏర్పాటు అన్ని కూడా కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతాయని కాబట్టి రానున్న ఈ 70 రోజులు ప్రతి కార్యకర్త కూడా ఒక యుద్ధ సైనికుడిగా పనిచేయాలని భవిష్యత్తు మొత్తం కాంగ్రెస్ పార్టీదేనని కేంద్రంలో,రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏర్పడుతాయని దీని కోసం ప్రతిఒక్క కార్యకర్త శయశక్తుల కృషి చేయాలని వైఎస్ షర్మిల కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కెవిపి రామచంద్ర రావు, గిడుగు రుద్రరాజు,మస్తాన్ వలి,కర్నూలు డిసిసి అధ్యక్షులు బాబురావు,నంద్యాల డిసిసి అధ్యక్షులు లక్ష్మీనరసింహ యాదవ్,పలువురు ముఖ్య కాంగ్రెస్ నేతలు,కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రాజకీయాలు చేస్తారా?

>> ర్తిలో టిడిపి సానుభూతిపరులైన మత్స్యకారులను వైఎస్సార్సీలో చేరాలి లేదా రూ.2లక్షలు కప్పం కట్టాలని ఎస్ఐ శ్రీహరి వేధించటంతో బెస్తసోదరుడు దుర్గారావు బలవన్మరణానికి పాల్పడ్డాడని పేర్కొన్నారు.. వైఎస్సార్సీ నేతలకు తొత్తుగా మారి దుర్గారావుపై తప్పుడు కేసు బనాయించటమే కాకుండా పార్టీ మారాలని వత్తిడి చేయటం, ఆత్మహత్యకు పురిగొల్పడం యావత్ పోలీసుశాఖకే మాయనిమచ్చ అని పేర్కొన్నారు.. ఖాకీ దుస్తులు వేసుకుని వైఎస్సార్సీ నేతలకు ఊడిగం చేయటం దారుణమన్నారు.. దేశంలో మరెక్కడైనా ఇలాంటి విపరీత పోకడలు ఉన్నాయా? అని ప్రశ్నించారు. బిసి సోదరుడి మరణానికి కారకుడైన ఎస్ఐ శ్రీహరి వంటి పోలీసులు మరికొద్దిరోజులోల రాబోయే ప్రజాప్రభుత్వంలో కఠినచర్యలను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలన్నారు.. ఎస్ఐ వేధింపులతో ఆత్మహత్యకు పాల్పడిన దుర్గారావు కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా నిలుస్తుందని లోకేష్ పేర్కొన్నారు.

# ఆచితూచి ఎంపికలు!

>>న్నారట. నెల్లూరు జిల్లా వైఎస్సార్సీ టికెట్ల విషయంలో దాదాపు క్లారిటీ ఉంది. కానీ ఒక్క స్థానానికి తాజాగా తీసుకున్న నిర్ణయం కారణంగా ఖాళీ ఏర్పడింది. ఆ సీటు కోసం ఇప్పుడు తీవ్రమైన ప్రయత్నాలు మొదలు పెట్టారు. ఆశావహులు. కానీ అధిష్ఠానం దృష్టిలో ఉన్నది మాత్రం ఆ ఇద్దరేనట. నిన్నటి దాకా మరో అభ్యర్థి ప్రస్తావన కూడా లేని ఇక్కడ నుంచి ఈ ఎన్నికల్లో ఎవరు పోటీ చేస్తారనేది చర్చనీయాంశంగా మారింది. గతంలో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారే అభ్యర్థులుగా ఉండగా. రెండు సార్లు బీసీ సామాజికవర్గానికి చెందిన అనిల్ పోటీ చేశారు. ఈ సారి కూడా అతనే అభ్యర్థిగా ఉండగా అనూహ్య పరిణామంతో కొత్తవారిని బదిలీ దింపాల్సిన పరిస్థితి అవకాశం కోసం ఆశావహుల జాబితా పెద్దదే ఉంది. నూడా ఛైర్మన్ ముక్కాల ద్వారకానాథ్, వైసీపీ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మాలెం సుధీర్ కుమార్ రెడ్డి మరో నాయకులు సన్నపురెడ్డి పెంచల్ రెడ్డి ప్రయత్నాల్లో ఉన్నారు. కానీ ఇద్దరి పేర్లు అధిష్ఠానం వద్ద అన్వస్థగా ఉన్నట్లు సమాచారం. ఒకరు రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సతీమణి, టిటిడి ఉత్తరాది ఆలయాల ఛైర్ పర్సన్ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, అలాగే ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పేర్లు పరిశీలనలో ఉన్నాయట. ఈ ఇద్దరిలోనే ఒకరిని నెల్లూరు సిటీ నుంచి బరిలో దింపే ఆలోచనలో ఉందట అధిష్ఠానం. అధినేత జగన్ ఒకటి రెండు రోజుల్లో అభ్యర్థిని ఫైనల్ చేయనున్నారట. నారాయణతో తలపడాలంటే ఆర్థికంగా బలమైన నేత అభ్యర్థి ఉండడం మంచిదన్న ఆలోచనలో ఉందట వైఎస్సార్సీ అధిష్ఠానం. రానున్న ఎన్నికల్లో రెండోసారి అధికారంలోకి వచ్చేందుకు వైకాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విషయంలో కసరత్తులు చాలా దృష్టిపెట్టి అభ్యర్థులను ఎంపిక చేస్తోంది.

# ప్రభుత్వ ప్రోత్సాహం

>> వేత్తలను ప్రోత్సహించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ రంగానికి నైపుణ్యం కలిగిన మానవనరుల అవసరం ఎంతో ఉంది న్నారు. టెక్నికల్ టెక్స్‌టైల్స్ పరిశ్రమ అభివృద్ధికి నిధుల కొరత లేదని, కేవలం పరిశోధన కోసమే రూ.1000 కోట్లు కేటాయించామని వివరించారు. అతి తక్కువ వ్యయంతో యంత్ర సామగ్రి అభివృద్ధిపై దృష్టి పెట్టామన్నారు. మార్కెట్ అభివృద్ధి ఎగుమతుల ప్రోత్సాహం, స్టార్టప్‌ల కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ రంగంలోకి యువతను ఆకర్షించేలా టెక్నికల్ టెక్స్‌టైల్స్ రంగంలో యుజి పిజి కోర్సులు రూపకల్పన జరుగుతుందన్నారు. చేనేత జౌళి శాఖ ముఖ్య కార్యదర్శి సునీత మాట్లాడుతూ వ్యవసాయ టెక్నికల్ టెక్స్ టైల్ రంగం ద్వారా వ్యవసాయ వ్యర్థాల సమర్థవంతంగా వినియోగించుకోగలుగుతామన్నారు. అగ్రారంగం టెక్నికల్ టెక్స్ టైల్ కు పెద్ద వినియోగదారునిగా ఉందని. ఈ రంగం నుండి డిమాండ్ గణనీయంగా ఉండనుందని తెలిపారు. ఆగ్రోటెక్ టెక్స్ టైల్స సుస్థిర వ్యవసాయం వనరుల సామర్థ్యం వ్యర్థాల తగ్గింపునకు దోహదం చేస్తాయన్నరు. ఎపి ప్రధానంగా వ్యవసాయ ఆధారితం కాగా, నికర విస్తీర్ణం (చేలప పెంపకంతో సహా) 60.88 లక్షల ఎకరాలలో 37.35 శాతం భూమిని కలిగి ఉందన్నారు. హార్టికల్చర్‌లో ఆగ్రో టెక్స్ టైల్స్ వల్ల పంట ఉత్పత్తి పెరుగుతుందని, నీటి వినియోగం 30 నుంచి 45 శాతం తగ్గుతుందని, ఎరువుల వాడకం 25 నుంచి 30 శాతం తగ్గుతుందని, అధ్యయనాలు చెబుతున్నాయన్నారు. దేశంలో, ఆంధ్రప్రదేశ్ అరటి ఉత్పత్తిలో మొదటి స్థానంలో ఉందగా, జనవనార ఉత్పత్తిలో 5వ స్థానంలో ఉందని, వ్యవసాయ వ్యర్థాలను టెక్స్‌టైల్ విలువ జోడింపు గొలుసులోకి తీసుకురావడానికిఎన్నో అవకాశాల ఉన్నాయని సునీత పేర్కొన్నారు. సాంకేతిక వస్త్రాల భవిష్యత్తు ఆశాజనకంగా కనిపిస్తోందని, ప్రపంచ మార్కెట్ 2022 లో 195 బిలియన్ డాలర్ల నుండి 2032 నాటికి 351 బిలియన్ డాలర్లకు పెరుగుతుందని అంచనా ఉన్నాయాన్నారు. ఇది 2023నుండి 2032వరకు 6.5 శాతం సమ్మేళన వార్షిక వృద్ధి రేటు (సిఎజిఆర్) కు ప్రాతినిధ్యం వహిస్తుందని వివరించారు. గత ఐదేళ్లలో మార్కెట్ ఏడాదికి 8-10 శాతం చొప్పున వృద్ధి చెందగా, వచ్చే ఐదేళ్లలో 15-20 శతం లక్ష్యం కలిగి ఉన్నామన్నారు.



సోమవారం బీహార్‌లోని కిషన్‌గంజ్‌లో రాహుల్ గాంధీ జోడో న్యాయ్‌యాత్ర దృశ్యం

# మంగళ సూత్రాలు, లక్ష్మీ కాసులు

>> తయారుచేస్తున్న శ్రీవారి కళ్యాణ్యాన్ని ప్రోత్సహించడంలో భాగంగా,వారి వేతనాలు పెంచేందుకు బోర్డు ఆమోదించింది. టిటిడిఅనుబంధ, విలీన ఆలయాల్లో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు అర్చకులు, సంభావన అర్చకుల వేతనాలను 26వేల రూపాయల నుండి 31వేల రూపాయలకు పెంచేందుకు ఆమోదించారు. 1,400 మంది వేదపారాయణ దారులకు ప్రస్తుతం ఇస్తున్న పెన్షన్ 10వేల నుండి 12వేలకు పెంచారు. హైందవసనాతన ధర్మప్రచారంలో భాగంగా వేద విద్యను వ్యాప్తిచేసేందుకు టిటిడి ఆధ్వర్యంలో ఆరు వేదపాఠశాలలు నడుస్తున్నాయని, ఈ పాఠశాలల్లోని 51మంది సంభావన అధ్యాపకుల వేతనాలను 35వేల రూపాయల నుండి 54వేల రూపాయలకు పెంచేందుకు ఆమోదం తెలిపారు. దేవదేవుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి ప్రతిరోజూ లక్షలాదిమంది భక్తులు విచ్చేస్తుం డటంతో మెరుగైన వసతికోసం సప్తగిరిసత్రాలు, -6,7 బ్లాక్‌లు అభివృద్ధికోసం టెండర్ ఆమోదించారు. తిరుమలలో శ్రీవేంకటేశ్వర, ఆదిశేష,శంకుమిట్ట అతిథి గృహాల అభివృద్ధి,రంగులు వేయడం పనులకు 10.90 కోట్లు రూపాయలు మంజూరుకు పరిపాలన అనుమతికి ఆమోదం తెలిపారు. టిటిడి పాలనా వ్యవహారాలు మరింత వేగంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు సరికొత్త సాంకేతిక పరిజ్ఞానంతో ఐదేళ్ల కాలపరిమితికి ఒరాకిల్ ఫ్యూజన్ క్లౌడ్ ఇఆర్‌పి ప్రవేశపెట్టేందుకు బోర్డు ఆమోదించింది. రాష్ట్ర విభజన అనంతరం ఎపిలో చిన్నపిల్లలకు ప్రత్యేకించి వైద్యసేవలు అందించాలన్న సిఎం వైఎస్ జగన్ సూచనల మేరకు దేవుని పాదాలచెంత పద్మావతి చిన్నపిల్లల సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రిని ఇకపై "పద్మావతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఛైల్డ్ హెల్త్"గావ్యవహరించనున్నారు. ఈ సమావేశంలో పాలకమండలి సభ్యులు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, శిద్దా వీరవెంకట సుదీర్‌కుమార్, వై.సీతారామిరెడ్డి, బాలసుబ్రమణియన్ పళనిస్వామి, సిద్దవటం యానాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కులం, మతం ఇక ఆపండి

>> హిక వివాదానికి సంబంధించిన కేసును రాజస్తాన్ ఫ్యామిలీ కోర్టు నుంచి పంజాబ్ కోర్టుకు బదలీ చేయాలని బాధిత మహిళ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను విచారిస్తున్న సందర్భంగా పిటిషనర్, ప్రతివాది పేర్లతో పాటు వారి కులం, మతం వివరాలను ప్రస్తావించడం జస్టిస్ హిమాకోహ్లీ గమనించారు. తన అభ్యంతరాన్ని ధర్మాసనంలో ఉన్న మరో న్యాయమూర్తి జస్టిస్ అహ్సానుద్దీన్ అహ్మద్ దృష్టికి తెచ్చారు. ఇద్దరు న్యాయమూర్తులు ఏకీభవించి పిటిషన్‌లో కులం, మతం పేర్లు ఎందుకు ప్రస్తావించారో చెప్పాలని పిటిషనర్ తరపు న్యాయవాదిని ప్రశ్నించారు. రిజిస్ట్రీ పరంగా ఇబ్బందులు ఎదురవుతాయని భావించి ఉన్నది ఉన్నట్లుగానే రాశామని తెలిపారు. దీంతో ఆగ్రహానికి గురైన ధర్మాసనం ఇకపై పిటిషన్లు, సూట్‌లు ఇతర కేసుల్లో కులాలు, మతాలకు సంబంధించిన పేర్లను రాయవద్దని సూచించింది. అంతేగాక అన్ని రాష్ట్రాల హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్స్ కు ఆదేశాలు జారీ చేయాలని సుప్రీంకోర్టు రిజిస్ట్రీని ఆదేశించింది. ఈ కేసులో పిటిషనర్ల తరపున న్యాయవాదులు అనికేత్ జైన్, విద్యుత్ కాయర్కర్, ఉమాంగ్ శంకర్ వాదనలు వినిపించారు. ప్రతివాది తరపున న్యాయవాది హాజరుకాలేదు. ఇదిలా ఉండగా రాజస్తాన్‌కు సంబంధించిన మరొక కేసులో కూడా కులం, మతం వివరాలను పిటిషన్లో ప్రస్తావించడాన్ని సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ పంకజ్ మిట్టల్ కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేయడం విశేషం.

## హైకోర్టు తిరస్కృతి

>>వాదులు వాదించారు.ఈ అంశాన్ని విచారించిన ఏపీ హైకోర్టు ఈ విషయంలో తాము జోక్యం చేసుకోలేమని స్పష్టం హైకోర్టు చేసింది.మరో వైపు వైకాంగ్రెస్ రేబల్స్ స్పీకరు నిర్వహించిన విచారణకు హాజరయ్యారు. అంశంపై వైకాంగ్రెస్ రేబల్ ఆనం నారాయణరెడ్డి మాట్లాడుతూ స్పీకరు తమపై ఫిర్యాదు చేసిన ప్రభుత్వవిప్ ప్రసాద్‌రాజును విచారణకు పిలవకపోవడాన్ని తప్పుపట్టామన్నారు.

# వచ్చే 27న పోలింగ్

>> కోసం వచ్చేనెల 8వ తేదీ నోటిఫికేషన్ జారీచేస్తుంది. 15వ తేదీవరకూ నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ అని ఇసి వెల్లడించింది. వచ్చేనెల 16వ తేదీ నామినేషన్ల పరిశీలన జరగనుండగా నామినేషన్‌పత్రాల ఉపసంహరణకు ఫిబ్రవరి 20వ తేదీని చివరితేదీ అని పేర్కొంది. చివరికి వచ్చేనెల 27వ తేదీ పోలింగ్ జరుగుతుంది. ఆరోజు ఉదయం తొమ్మిది గంటలనుంచి సాయంత్రం నాలుగు గంటల వరకూ జరుగుతుంది. ఓటింగ్‌పూర్తయిన వెంటనే అదేరోజు లెక్కింపు పూర్తిచేసి ఫలితాలు వెల్లడిస్తారు. ఇక ఈఎన్నికలు జరగనున్న రాష్ట్రాల్లో ఎక్కువస్థానాలున్న రాష్ట్రంగా పదిస్థానాలతో ఉత్తరప్రదేవ్ తొలిస్థానంలో ఉంది. బీహార్‌లో ఆరు,మహారాష్ట్రలో ఆరు, పశ్చిమ బెంగాల్‌లో ఐదు, మధ్యప్రదేశ్ ఐదు, గుజరాత్ నాలుగు, కర్ణాటక నాలుగు ఒడిశామూడు, రాజస్థాన్ మూడు, తెలంగాణ మూడు, ఆంధ్రప్రదేశ్‌లో మూడుస్థానాలకు ఎన్నికలు నిర్వహిస్తారు. హర్యానా, ఛత్తీస్‌గఢ్, హిమాచల్‌ప్రదేశ్ ఉత్తరాఖండ్‌లో ఒక్కోరాజ్యసభ స్థానానికి పోలింగ్ జరగనుంది. దేశవ్యాప్తంగా 15 రాష్ట్రాలకు చెందిన 56 మంది రాజ్యసభ సభ్యుల పదవీకాలం ఏప్రిల్ 2వ తేదీతో ముగుస్తుంది. వీటిని భర్తీచేసేందుకే ఇపుడు ఎన్నికలు నిర్వహిస్తున్నారు.తెలుగురాష్ట్రాల్లో వద్దిరాజు రవిచంద్ర, బడుగుల లింగయ్య యాదవ్, జోగినపల్లి సంతోష్‌ల పదవీకాలం ముగుస్తుంది. ఏపినుంచి సీఎం రమేష్, కనకమేడల రవీంద్రకుమార్, వేమిరెడినడప్రభాకర్‌రెడ్డిలపదవీకాలం ముగియనుంది. దీనితో ఆయా స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు.

# ఇక వైఎస్సార్సీ ఖాళీ

>> వైఎస్సార్సీ పేటిఎం బ్యాచ్‌కు ఏమైనా అనుమానం ఉంటే మీ పిల్లలను అడగండి. వారు కూడా నా లబ్ధిదారులే అని చంద్రబాబు అన్నారు.

**'ఖబడ్దార్ వైఎస్సార్సీ నేతలారా ?.. ఆడబిడ్డల జోలికొస్తే తోలుతీస్తా '**

నిన్ననే మాచర్లలో దుర్గారావు అనే వ్యక్తిని పోలీసులు వేధించారు కొట్టారు. పార్టీ మారమని ఒత్తిడి తెచ్చారు. ఆ బాధలు తాళలేక అతను ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సైకో పాలనలో బలవంతపు మరణాలు లెక్కలేనన్ని జరిగాయి. నీ దగ్గర అధికారం ఉందని తప్పుడు కేసులు పెట్టించి వేధిస్తున్నావ్. ఇలాంటి వారిని చాలా మందిని చూశాను. కాలగర్భంలో కలిసిపోవడం గ్యారంటీ.అనంతపురంలో ఒక మహిళను వైఎస్సార్సీ నేత నటరాజ్ కోరిక తీర్చమని వేధించాడు. అందుకు ఒప్పుకోలేదని నడిరోడ్డుపై కొట్టాడు. మరో వైఎస్సార్సీ నేత సంక్షేమ పథకాలు ఇవ్వమంటే పడుకుంటావా అని అడిగాడు. ఆంబోతుల మాదిరిగా వైఎస్సార్సీ నేతలు ఊరిమీద పడ్డారు. నా ఆడబిడ్డల జోలికొస్తే ఖబడ్దార్ జగన్ రెడ్డి అని హెచ్చరించారు.

**' తెలుగుదేం గేట్లు తెరిస్తే వైసీపీ ఖాళీ ..!**

వైఎస్సార్సీలో తిరుగుబాటు మొదలైంది. ఆ పార్టీలో ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి కూడా నేతలు భయపడి పారిపోతున్నారు. 68 మందిని తీసేశారు. అందులో 29 మందికి సీట్లు గల్లంతు. బదిలీలు చేసేస్తున్నారు నేతలను. నా రాజకీయ జీవితంలో నేతల బదిలీ ఎప్పుడూ చూడలేదు. ఒక ఊరి చెత్త ఇంకో ఊరిలో వేస్తే బంగారం అవుతుందా 49 మంది బడుగు, బలహీన వర్గాల నేతలను, 11 మంది దళితులు, నలుగురు బిసిలను దూరం పెట్టారు. మీ సీటుకో దండమని 4గురు ఎంపీలు పారిపోయారు. మనం గేట్లు ఓపెన్ చేస్తే వైఎస్సార్సీ ఖాళీ. ఇద్దరు ఎమ్మెల్యేలు రాజీనామా చేశారు.తానేటి వనిత, చెల్లని వేణుగోపాల్, ఆదిమూలపు, మేరుగ, గుమ్మనూరు, జోగి, ఉషశ్రీ చరణ్ సహా 10 మంది మంత్రులు అవుటయ్యారు. గేమ్ ఈజ్ ఓవర్ తమ్ముళ్లూ గుడివాడ 10 మంది మంత్రులు అవుట్.

**'వచ్చేది మన ప్రభుత్వమే'**

మన ప్రభుత్వం వచ్చాక రాజమండ్రిని టూరిజనం హబ్‌గా తయారు చేస్తాను. ధాన్యం రైతులను, ఆక్వా రైతులను ఆదుకుంటాం. రోడ్లు బాగుచేస్తాం. ఉచిత ఇసుక తెస్తా. పంట కాలువలు ఆధునీకరిస్తా. కలియుగ భస్మాసురుణ్ణి తరిమికొడదాం. ఎంపీ జయదేవ్.. రాజకీయ విరామం కోరాడంటే అర్థం చేసుకోండి. సైకో దెబ్బకు అందరూ పారిపోతున్నారు. రాష్ట్రాన్ని కాపాడుకుందాం. ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరిద్దాం. 72 రోజుల్లో జరిగే ఎన్నికల్లో వజ్రాయుధం లాంటి మీ ఓటుతో భస్మాసురుడిని తుదముట్టించండి. నష్టపోయిన బాధితులే నాకు స్టార్ క్యాంపెయినర్లు. సైకో పాలన పోవాలి. సైకిల్ పాలన రావాలి. అన్నదాతల సంక్షేమం కోసం, మన బిడ్డల ఉద్యోగాల కోసం జీవనాడి పోలవరం కోసం, గంజాయి లేని సమాజం కోసం, బడుగుల ఆత్మగౌరవం కోసం, రాతియుగం పోవాలి - స్వర్ణయుగం రావాలి. తెలుగుదేశం - జనసేన ఐక్యత వర్ధిల్లాలి అని చంద్రబాబు నాయుడు రా కదలిరా సభలో పిలుపునిచ్చారు.

## వారం - వర్జ్యం

తేది : 30-01-2024,మంగళవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
పుష్య మాసం, ఉత్తరాయణం
హేమంత ఋతువు, బహుళపక్షం
చవితి ఉ.8.55, ఉత్తర రా.08.05
వ.ఉ.07.33-09.21, దు.ఉ.9.04-9.49
2) రా.10.41-11.26, శ్రావణ కార్తె
శుభసమయం ఉ.7.30-8.10
రాహుకాలం-మ.3.00-4.30 వరకు

## వారఫలం

**మేషం** : వృత్తి, ఉద్యోగ వ్యాపారములలో గల సమస్యలు కొంతవరకు పరిష్కారమవుతాయి.

**వృషభం** : శత్రువులను బాధించడానికి పరోక్షంగా మీ పరపతిని ఉపయోగిస్తారు.

**మిథునం** : సెల్ఫ్‌డ్రైవింగ్‌కు దూరంగా ఉండటం శ్రేయస్కరం. ధనం అధికంగా ఖర్చు చేస్తారు.

**కర్కాటకం** : స్నేహితుల తోడ్పాటు సరిదిద్దుతారు. వ్యక్తిగత విషయాలకు ప్రాముఖ్యతనిస్తారు.

**సింహం** : కుటుంబ అవసరాలను దృష్టిలో ఉంచుకొని కొన్ని కీలక నిర్ణయాలు తీసుకుంటారు.

**కన్య** : అధికంగా లాభం వచ్చే దీర్ఘకాలిక వ్యాపారాలలో ధనాన్ని మదుపు చేస్తారు. రుణాలు చేస్తారు.

**తుల** : అనుకూలమైన వాతావరణం నూతనోత్సాహాన్ని ఇస్తుంది. సంఘ సేవాకార్యక్రమాలలో పాల్గొంటారు.

**వృశ్చికం** : కుటుంబంలో ఐకమత్యత మానసిక ప్రశాంతతను ఇస్తుంది. శుభకార్యాల ప్రస్తావన వుంటుంది.

**ధనుస్సు** : యోగాభ్యాసం ప్రకృతి వైద్యం ప్రత్యేకంగా ఆకర్షిస్తాయి. వ్యాపారంలో లాభాలు పొందుతారు.

**మకరం** : వ్యాపారంలో కొటేషన్ లాభాలు బాగుంటాయి. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**కుంభం** : ప్రజాసంబంధాలను బలపరచుకోవడానికి మరింత శ్రమిస్తారు. వస్త్ర లాభాలు.

**మీనం** : బంధువుల ద్వారా ధన, ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. దైవదర్శనం.

- శ్రీమతి [illegible], హైదరాబాద్

## SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:29/01/24

DAY - SINGAM SERIES Dr No:224
1st Prize Rs.100000/- 195949
2nd Prize Rs.7000/- 87402
3rd Prize Rs.3500/-
87569 22269 48900 50155 50514
66134 68952 72403 75868 96348
4th Prize Rs.200/-
1441 1991 2231 4287 4562 6508 7476
7963 8145 9627
5th Prize Rs.100/-
0057 1478 3410 4601 4979 5016 7063
7929 8804 9581
6th Prize Rs.50/-
0137 2013 3153 4743 6062 7247 8754
0219 2146 3805 4758 6240 7378 8906
0258 2176 3828 4847 6283 7501 9087
0303 2322 3839 4894 6287 7568 9227
0434 2608 3896 4951 6463 7675 9360
0620 2689 3898 5008 6529 7734 9453
0686 3055 3992 5012 6562 7924 9800
0737 3086 4024 5091 6578 7975 9832
0772 3259 4057 5631 6635 8030 9883
1044 3382 4089 5641 6642 8111 9930
1381 3393 4307 5732 6729 8170
1412 3442 4407 5747 6773 8255
1512 3516 4484 5792 6857 8291
1633 3625 4552 5997 7161 8437
1750 3678 4663 6055 7183 8688

DAY - KUIL SERIES Dr No:224
1st Prize Rs.100000/- 568128
2nd Prize Rs.7000/- 22567
3rd Prize Rs.3500/-
07075 08486 13058 17597 34910
44835 46839 63524 73233 79805
4th Prize Rs.200/-
0130 2436 5072 5244 5690 7094 7726
8822 9058 9522
5th Prize Rs.100/-
0075 0771 3102 3106 4031 6062 6495
8082 8774 9625
6th Prize Rs.50/-
0026 1505 2419 3731 5889 7235 8689
0061 1644 2468 3784 6045 7439 8864
0173 1704 2478 3977 6063 7519 9238
0248 1710 2493 4222 6168 7525 9359
0366 1799 2520 4357 6227 7562 9479
0585 1801 2529 4506 6292 7613 9511
0746 1856 2603 4548 6511 7701 9534
0881 1917 2812 4928 6615 7975 9746
0931 1933 2828 5030 6626 8213 9912
0966 2059 3027 5232 6697 8223 9918
1088 2079 3144 5289 6864 8358
1132 2153 3422 5466 6980 8424
1215 2223 3474 5471 6981 8470
1283 2237 3570 5490 7109 8572
1362 2355 3665 5696 7174 8583

## ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:29/01/24

DAY - ROSA SERIES Dr No:224
1st Prize Rs.100000/- 853624
2nd Prize Rs.7000/- 32556
3rd Prize Rs.3500/-
16955 18745 25244 37434 46085
61531 71291 87583 92488 99033
4th Prize Rs.200/-
1080 1140 1288 1867 2142 2664 2928
4268 5978 6918
5th Prize Rs.100/-
0413 0451 0705 0707 1631 2164 4180
5200 6126 6683
6th Prize Rs.50/-
0145 1572 2595 4067 6197 7917 9306
0163 1665 2630 4116 6270 8004 9670
0276 1715 2729 4280 6358 8310 9713
0550 1824 2777 4439 6413 8331 9718
0551 1826 2868 4591 6552 8473 9751
0552 1846 2896 4680 6871 8482 9753
0586 1898 2943 5340 7201 8522 9805
0590 1910 3111 5342 7220 8581 9888
0737 1944 3408 5427 7329 8619 9958
1040 1946 3581 5475 7505 8650 9975
1046 1952 3818 5769 7577 8717
1116 2337 3855 5818 7612 8895
1417 2438 3859 6002 7673 9017
1420 2497 3922 6145 7685 9063
1511 2579 4016 6154 7863 9155

DAY - DEAR SERIES Dr No:224
1st Prize Rs.100000/- 235827
2nd Prize Rs.7000/- 29305
3rd Prize Rs.3500/-
05989 11586 14852 27427 33364
68713 74401 79308 81909 98091
4th Prize Rs.200/-
0379 4708 5423 6858 7802 8397 8422
9101 9401 9963
5th Prize Rs.100/-
1347 1404 1899 4705 4814 5144 6781
8442 8871 9508
6th Prize Rs.50/-
0140 1385 2762 4198 5599 7997 9227
0245 1593 2920 4206 5726 8010 9239
0319 1702 2968 4231 5894 8329 9388
0339 1855 3018 4264 5918 8350 9552
0358 1875 3092 4265 6069 8509 9621
0450 1947 3477 4308 6348 8525 9789
0454 1968 3639 4380 6450 8658 9858
0624 2037 3667 4689 6699 8730 9905
0961 2173 3669 4814 6933 8772 9980
1026 2271 3723 4881 7259 8908 9994
1069 2327 3734 4941 7494 9010
1111 2347 3794 5001 7554 9037
1146 2391 3923 5476 7748 9058
1288 2655 3969 5495 7798 9084
1314 2712 4080 5549 7924 9158

## THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:29/01/24

DAY - THANGAM SERIES Dr No:224
1st Prize Rs.100000/- 326104
2nd Prize Rs.7000/- 31283
3rd Prize Rs.3500/-
00309 02556 23239 24780 45340
46236 50462 62405 74610 78659
4th Prize Rs.200/-
0208 1360 2957 4084 4985 5698 5972
6470 7523 9053
5th Prize Rs.100/-
0328 1694 2700 2740 3354 4124 6062
7165 7356 9351
6th Prize Rs.50/-
0196 1791 3600 4868 5990 7491 8790
0212 1871 3607 4865 6058 7547 8828
0345 1877 3630 5008 6160 7600 8855
0649 1995 3747 5178 6367 7610 9104
0695 2138 3798 5202 6554 7704 9124
0783 2216 3948 5345 6665 7719 9216
0885 2252 4061 5403 6704 7745 9304
0916 2503 4122 5463 6817 7831 9353
1147 2644 4351 5540 7067 7834 9677
1148 2708 4464 5660 7092 7937 9714
1156 2788 4506 5684 7096 7984
1320 2804 4540 5819 7185 8145
1375 3200 4675 5863 7190 8281
1568 3298 4692 5932 7270 8416
1657 3598 4811 5941 7417 8745

DAY - VAIRAM SERIES Dr No:63
1st Prize Rs.50000/- 761582
2nd Prize Rs.7000/- 81566
3rd Prize Rs.3500/-
04462 10634 19827 43381 44637
49974 58260 61187 61724 84990
4th Prize Rs.200/-
0710 1398 2384 3075 3606 3608 3937
4614 6192 7360
5th Prize Rs.100/-
0398 1119 1814 2517 5442 7111 7180
7912 8869 9372
6th Prize Rs.50/-
0059 1196 3337 4967 6508 7777 9004
0164 1304 3406 5001 6554 8267 9085
0411 1544 3498 5319 6681 8280 9165
0598 1575 3634 5337 6662 8283 9208
0621 1791 3716 5363 6984 8330 9258
0650 1897 3981 5425 7114 8444 9403
0719 2174 4048 5470 7170 8551 9465
0735 2577 4292 5613 7207 8615 9614
0776 2714 4298 5771 7309 8644 9617
0809 2729 4409 5786 7337 8653 9636
0945 2825 4581 5847 7455 8721
0960 3011 4764 5869 7456 8745
1131 3031 4828 6044 7496 8871
1155 3051 4848 6070 7503 8917
1158 3293 4894 6395 7528 8960

## NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:29/01/24

DAY - NALLANERAM SERIES Dr No:224
1st Prize Rs.50000/- 415236
2nd Prize Rs.7000/- 71221
3rd Prize Rs.3500/-
06420 51358 57681 60391 60633
60792 61559 78577 80058 98258
4th Prize Rs.200/-
0382 0444 1811 2405 4694 5294 5808
7442 7731 9223
5th Prize Rs.100/-
0072 0381 2026 2502 2595 6573 7492
7923 9073 9889
6th Prize Rs.50/-
0112 1587 2500 4121 6384 7621 9236
0181 1603 2721 4405 6342 7733 9330
0342 1662 3028 4613 6555 7796 9399
0433 1807 3071 4727 6825 7811 9420
0592 1836 3205 4977 6847 7864 9479
0629 1910 3308 5232 6946 7988 9506
0641 1935 3422 5287 6951 8081 9538
0646 2009 3625 5479 6953 8173 9547
0757 2016 3789 5508 6973 8548 9747
0845 2048 3822 5582 7059 8596 9794
0906 2077 3911 5664 7128 8836
0917 2155 3955 5769 7248 8946
1118 2248 4089 5788 7426 8954
1542 2300 4043 6078 7435 8981
1585 2350 4182 6108 7613 9008

DAY - MANI SERIES Dr No:83
1st Prize Rs.50000/- 948222
2nd Prize Rs.7000/- 50841
3rd Prize Rs.3500/-
25595 28506 32540 44648 64509
66958 72042 82874 95917 97648
4th Prize Rs.200/-
0158 1237 1245 2049 2338 3331 6384
8368 9315 9982
5th Prize Rs.100/-
0015 2041 3193 3251 4364 4386 4688
6859 9431 9981
6th Prize Rs.50/-
0067 1702 3393 5046 6282 7953 9415
0301 1726 3554 5047 6442 7970 9418
0332 1777 3640 5198 6586 7989 9567
0428 1874 3704 5246 6702 8003 9580
0456 2014 3919 5265 6734 8129 9610
0961 2187 3922 5307 6804 8169 9649
1021 2230 4007 5349 6946 8327 9812
1036 2241 4016 5357 6962 8335 9905
1101 2355 4037 5379 7047 8526 9939
1182 2465 4067 5686 7055 8673 9966
1288 2891 4491 5764 7212 8699
1446 3126 4629 6053 7511 9114
1455 3256 4770 6118 7551 9189
1498 3344 4872 6127 7800 9203
1679 3359 4944 6280 7898 9240

## KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:29/01/24

DAY - KUMARAN SERIES Dr No:224
1st Prize Rs.50000/- 649430
2nd Prize Rs.7000/- 36908
3rd Prize Rs.3500/-
12347 22953 32971 34760 52507
58665 63374 79837 82925 92427
4th Prize Rs.200/-
0245 1004 1343 1847 2555 5989 6634
7614 8618 9811
5th Prize Rs.100/-
1812 2348 3733 4121 4504 7389 7779
8126 9007 9608
6th Prize Rs.50/-
0007 1870 3221 4555 5875 7499 8786
0085 1878 3406 4581 5996 7547 9065
0202 1940 3427 4670 6085 7736 9277
0390 1956 3501 4765 6325 7762 9428
0466 1998 3556 4860 6393 7821 9661
0689 2090 3685 4992 6452 7940 9719
0837 2167 3707 5411 6654 7978 9806
0893 2273 3807 5444 6723 8191 9957
1061 2421 3858 5557 6819 8226 9968
1242 2478 3897 5600 6885 8242 9994
1270 2559 3941 5625 6923 8249
1468 2905 4198 5628 6931 8357
1503 2961 4320 5634 6937 8482
1601 2970 4444 5734 7273 8493
1669 3186 4474 5767 7293 8580

DAY - VISHNU SERIES Dr No:224
1st Prize Rs.50000/- 338421
2nd Prize Rs.7000/- 67392
3rd Prize Rs.3500/-
12959 14298 22196 37152 74789
75792 76856 77174 79073 91463
4th Prize Rs.200/-
0087 0188 2334 2359 7576 7867 9115
9293 9397 9541
5th Prize Rs.100/-
0608 1724 2011 2337 2421 3447 4470
7180 8078 9172
6th Prize Rs.50/-
0143 1528 3218 5102 6508 7578 9245
0181 1669 3249 5280 6594 7685 9355
0218 1695 3402 5291 6644 7766 9491
0246 1732 3499 5393 6694 8054 9798
0355 1807 3709 5427 6698 8116 9880
0387 1880 3785 5493 6725 8145 9898
0455 2274 3795 5604 6843 8318 9936
0481 2325 4112 5676 7290 8393 9948
0622 2439 4235 5752 7319 8555 9963
1007 2591 4240 5800 7324 8629 9971
1119 2798 4349 6033 7373 8724
1196 2891 4533 6192 7449 8778
1200 2910 4849 6311 7458 9033
1340 2969 4905 6476 7465 9041
1509 3124 4974 6501 7569 9116

## SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:29/01/24

DAY - SWARNALAXMI SERIES Dr No:224
1st Prize Rs.50000/- 449749
2nd Prize Rs.7000/- 73316
3rd Prize Rs.3500/-
16166 27651 38240 49178 51404
62547 73728 84511 84734 95439
4th Prize Rs.200/-
0288 2473 2675 3309 3545 3722 4124
5563 5901 6103
5th Prize Rs.100/-
1510 1544 1889 2919 3616 3729 5596
7735 8955 8974
6th Prize Rs.50/-
0158 1880 3339 4853 6312 7824 9583
0208 1897 3399 4926 6372 8062 9587
0228 2118 3775 4960 6398 8158 9627
0280 2182 3837 5148 6493 8241 9674
0335 2185 3880 5151 6607 8422 9687
0449 2278 3921 5209 7000 8656 9691
0493 2691 3968 5274 7027 8854 9703
0767 2842 3979 5360 7272 8862 9741
0906 2871 4009 5696 7519 8881 9905
0975 3015 4045 5880 7636 8896 9950
1330 3060 4143 5908 7653 8905
1333 3091 4276 6053 7672 9004
1520 3134 4564 6109 7729 9064
1623 3135 4831 6163 7754 9103
1660 3203 4858 6275 7774 9357

DAY - LION SERIES Dr No:83
1st Prize Rs.50000/- 126123
2nd Prize Rs.7000/- 59813
3rd Prize Rs.3500/-
15235 15637 26415 37796 48632
59158 61159 72799 83385 94721
4th Prize Rs.200/-
0894 2754 4224 4980 5362 5874 8254
9274 9807 9830
5th Prize Rs.100/-
0374 2427 2638 3295 3949 4111 6024
6932 7101 7189
6th Prize Rs.50/-
0065 1283 2564 4802 6121 7572 9049
0313 1343 2766 4847 6160 7620 9171
0339 1430 2847 4964 6184 7702 9189
0366 1701 2884 5028 6211 7703 9247
0475 1721 2895 5041 6388 7975 9345
0477 1833 3083 5319 6422 8049 9405
0537 2020 3463 5385 6665 8200 9433
0624 2066 3558 5407 6750 8202 9538
0803 2179 3582 5585 6757 8209 9602
0992 2279 3605 5601 6760 8277 9856
1003 2365 3677 5633 6784 8333
1057 2394 4064 5749 6791 8437
1062 2414 4259 5855 7289 8600
1099 2509 4312 5957 7311 8726
1202 2543 4616 5993 7464 8996



ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శ్రీకాకుళం : fb.com/vaartha

Published from Srikakulam, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Kadapa, Nizamabad, Ongole, Warangal, Tirupathi,Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,

30-1-2024 మంగళవారం సంపుటి: 29 సంచిక: 360 పేజీలు: 10+4 వెల: 6.50


చిన్నారులపై 96% పెరిగిన లైంగిక హింస కేసులు

పిల్లల రిపోర్ట్ కార్డు.. మీ విజిటింగ్ కార్డు కాదు: పిఎం 5



## ఏడు రోజుల్లో సిఏఏ అమలు చేస్తాం

### కేంద్ర మంత్రి శంతనూ ఠాకూర్

**పశ్చిమబెంగాల్, జనవరి 29:** వారం రోజుల్లో దేశవ్యాప్తంగా పౌరసత్వ సవరణ చట్టాన్ని (సిఎఎ) అమలు చేస్తామని కేంద్ర నౌకాయాన శాఖ సహాయ మంత్రి శంతనూ ఠాకూర్ సోమవారం వ్యాఖ్యానించారు. ఆయన పశ్చిమబెంగాల్‌లో దక్షిణ 24 పరగణాల జిల్లా కాక్‌ద్వీప్‌లో జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. 'కేవలం మన రాష్ట్రంలోనే కాదు, దేశవ్యాప్తంగా రానున్న వారం రోజుల్లో సిఎ అమల్లోకి వస్తుందని నేను హామీ ఇస్తున్నా. ముఖ్యమంత్రి మాత్రం 1971 తర్వాత భారత్‌కు వచ్చినవారు, ఆధార్‌కార్డులు, ఓటర్ ఐడీలు ఉన్న వారు దేశ పౌరులే అని చెబుతున్నారు. మతువా కులానికి చెందినవారు బిజెపికి మద్దతు ఇస్తున్నారని వేల మందికి ఓటర్ ఐడీలు జారీ చేసేందుకు తిరస్కరించారు. ఇది వారి రాజకీయ అజెండాకు పనికి వస్తుంది. 1971 తర్వాత వలస వచ్చినవారి జీవితాలు బాగుపడటానికి పౌరసత్వం ఉపయోగపడుతుంది. అందుకే సిఎఎను తీసుకొచ్చింది' అని పేర్కొన్నారు. ఆయన పశ్చిమబెంగాల్‌లోని బంగాన్ నుంచి లోక్‌సభకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అక్కడ మతువా తెగ ప్రజలు ఎక్కువగా ఉంటారు. నవంబర్‌లో కోల్‌కతాలో జరిగిన ఓ సభలో సిఎఎను అమలుచేసి తీరతామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా తేల్చిచెప్పారు. దీనిని ఎవరూ ఆపలేరని పేర్కొన్నారు. 2024 లోక్‌సభ ప్రచార ప్రారంభ కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. బుజ్జగింపు రాజకీయాలు, సరిహద్దు చొరబాట్లు, అవినీతి, రాజకీయ హింస వంటి జాడ్యాలతో రాష్ట్రాన్ని నాశనం చేశారని విమర్శించారు. తాజాగా అమిత్‌షా వ్యాఖ్యలను శంతనూ పునరుద్ఘాటించారు. బిజెపి తన రాజకీయ అజెండా కోసం పౌరసత్వ సమస్యను స్వప్రయోజనాలకు వాడుకుంటోందని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కౌంటరిచ్చారు.

# ఆచితూచి ఎంపికలు!



## ఎంపీలు, ఎమ్మెల్యేలతో చర్చల్లో సిఎం జగన్ బిజీబిజీ

### సిఎం కార్యాలయానికి క్యూకడుతున్న నేతలు

### అందరితో ఆంతరంగికంగా మాట్లాడుతున్న సిఎం

**విజయవాడ,జనవరి29,ప్రభాతవార్తప్రతినిధి:** సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్దుల ఎంపికలో సిఎం జగన్ సోమవార పూర్తి బీజీ,బీజీగా ఉన్నారు.వివిధ ప్రాంతాల నుంచి పిలుపులందకుని, గతంలో మరో నియోజకవర్గ ఇన్‌చార్జీలు బాధ్యత అప్పగించిన వారు,తమ విషయంలో పునరాలోచన చేయాలంటూ స్వచ్చందంగా సిఎం జగన్ కార్యాలయానికి తరలిచ్చారు.క్యూలు కట్టి వరుసగా ఆయనను కలుసుకున్నారు.గతంలో వచ్చిన విమర్శలకు భిన్నంగా సిఎం జగన్ వచ్చిన వారందరితో మాట్లాడుతున్నారు.ఈ రోజు ఉదయం నుంచి సిఎం క్యాంపు కార్యాలయం వద్ద రద్దీ కన్పించింది.సీఎంవో వచ్చిన వారిలో ఎమ్మెల్యేలు తోపుదుర్తి ప్రకాశ్,సుచరిత, అన్నా బత్తుని శివకుమార్, రీజనల్ కోఆర్డినేటర్ అయోధ్య రామిరెడ్డి, ఎంపి మోపీదేవి వెంకట రమణ, మంత్రి జోగి రమేష్,అవనిగడ్డ ఎంఎల్ఏ సింహాద్రి రమేష్ తదితరులు వచ్చారు. సిఎం జగన్ అందరితో అత్యంత అంతరంగిక మాట్లాడినట్లు చెబుతున్నారు.


ఒక దశలో సిఎం జగన్ మంత్రి జోగి రమేష్‌ను తీవ్రంగా మందలించినట్లు సమాచారం. తరచు పిల్లచేష్టలు మానుకోవాలని ఆయన గట్టిగానే వార్నింగ్ ఇచ్చారంటున్నారు.నీకు పెనమలూరు బాధ్యతను అప్పగిస్తే మళ్లీ మైలవరం కావాలని అనుచరులతో లొల్లి పెట్టడమేమిటని అడిగినట్లు చెబుతున్నారు.నేను అన్ని ఆలోచించి నిర్ణయం తీసుకుంటానన్నట్లు చెబుతున్నారు,నెల్లూరు జిల్లా కీలకంగా వ్యవహరించే మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్‌కు ఎంఎల్ఎ సీటుకు బదులు నరసరావుపేట ఎంపి అభ్యర్థిగా నిలుపుతారని సమాచారం.అనిల్ కుమార్ యాదవ్ మాత్రం జగన్మోహన్ రెడ్డికి అత్యంత విశ్వాస పాత్రుడిగా జగన్ సైనికుడిగా నిలుస్తారన్న పేరుంది. 2014, 2019 ఎన్నికల్లో వరుసగా విజయం సాధించారు. 2019లో మాజీమంత్రి నారాయణను ఓడించిన అనిల్‌కు మంత్రి పదవి కూడా దక్కింది. మరోసారి నారాయణ టిడిపి నుంచి బరిలోకి దిగనున్నారు. రెండోసారి నారాయణపై విజయం సాధించడంతో పాటు హ్యాట్రిక్ కొట్టాలన్న కసితో ఉన్నారు అనిల్ కుమార్ యాదవ్. అలాంటి సమయంలో ఒక్కసారిగా పరిణామాలు మారిపోయాయి. గుంటూరు జిల్లా నరసరావుపేట ఎంపీగా బిసిని నిలబెట్టాలని అధిష్టానం నిర్ణయం తీసుకుంది. దీంతో అక్కడ అన్ని విధాల సరిపోయే అభ్యర్థిగా మాజీమంత్రి అనిల్ కుమార్‌ను అభ్యర్థిగా నిర్ణయించింది. రాష్ట్రవ్యాప్తంగా పరిచయం ఉన్న నేతగా అనిల్ అక్కడ పోటీచేస్తే లోక్‌సభతో పాటు ఆ పరిధిలోని అసెంబ్లీ స్థానాలపై కూడా అనుకూలంగా ఉంటుందన్న వ్యూహంతో ఈ నిర్ణయం తీసుకుంది.మూడోసారి గెలుపు కోసం మొత్తం వర్కవుట్ చేసుకున్న అనిల్ అధినేత జగన్ కోరడంతో కాదనలేక నర్సారావుపేట నుంచి పోటీకి ఒప్పుకు >>2



## పిటిషన్లలో కులం, మతం ఇక ఆపండి

### హైకోర్టులకు సుప్రీం ఆదేశం

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త :** దేశంలోని అత్యున్నత న్యాయస్థానం ఇటీవల సంచలన ఉత్తర్వులు జారీ చేసింది. న్యాయస్థానాల్లో దాఖలు చేస్తున్న పిటిషన్లలో కులం, మతం వివరాలను ప్రస్తావించడం పట్ల అసహనం వ్యక్తంచేసింది. పిటిషన్లలో వాటి ప్రస్తావనను కోరటం నిలిపివేయాలని రాష్ట్రాల హైకోర్టులకు ఆదేశాలు జారీ చేసి కొత్త ఒరవడిని సృష్టించింది. ఈ ఆదేశాలతో కులం, మతంపేర జరుగుతున్న అరాచకాలకు కొంతైనా బ్రేక్ పడే అవకాశం ఉంది. సుప్రీంకోర్టు న్యాయ మూర్తులు జస్టిస్ హిమాకోహ్లీ, జస్టిస్ అహ్సానుద్దీన్ అహ్మద్ డివిజన్ బెంచ్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. ఒక వైపా >>2



## 56 'పెద్దల' సీట్లకు వచ్చే 27న పోలింగ్

### రాజ్యసభ ఎన్నికల షెడ్యూలు విడుదలచేసిన ఇసి

### రెండు తెలుగు రాష్ట్రాలలో 6 స్థానాలకు ఎన్నికలు

**న్యూఢిల్లీ / హైదరాబాద్ జనవరి 29:** దేశంలో లోక్‌సభ ఎన్నికలకు ముందురాజ్యసభ ఎన్నికలు జరగనున్నాయి. ఖాళీఅవుతున్న రాజ్యసభ స్థానాలను భర్తీచేసేందుకు కేంద్ర ఎన్నికల సంఘం కసరత్తు ప్రారంభించింది. ఈ నేపథ్యంలోనే ఏప్రిల్‌తో గడువుముగియనున్న రాజ్యసభ స్థానాలకు ఎన్నికల షెడ్యూలును విడుదల చేసింది. 15 రాష్ట్రాల్లో ఖాళీ అవుతున్న 56 స్థానాలకు సంబంధించి ఎన్నికలతేదీలను ప్రకటించింది. వచ్చేనెల 27వ తేదీ పోలింగ్ జరుగుతుంది. ఈ షెడ్యూలులో తెలుగు రాష్ట్రాల్లో మొత్తం ఆరుస్థానాలకుకూడా ఎన్నికలు జరగనున్నాయి. తెలంగాణనుంచి మూడు, ఎపినుంచి మూడు స్థానాలున్నాయి. ఏప్రిల్ నెలతో రాజ్యసభలో 56 స్థానాలు ఖాళీ కాబోతున్నాయి. కేంద్ర ఎన్నికల సంఘం సోమవారం షెడ్యూలు విడుదల చేసింది. ఫిబ్రవరి 27వ తేదీ 56 స్థానాలకు పోలింగ్ జరుగుతుందని ఇందు >>2

## రాష్ట్రంలో ఉన్నది బిజెపి ప్రభుత్వమే



సోమవారం కర్నూలులో కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్ షర్మిల

### మోడీ, జగన్ లోపాయికారీ ఒప్పందం

### ప్రత్యేక హోదాను బిజెపికి అప్పగించిన చంద్రబాబు, జగన్

### - పిసిసి చీఫ్ షర్మిల

**కర్నూలు కలెక్టరేట్, జనవరి29, ప్రభాతవార్త:** నూతనంగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన వైఎస్ షర్మిల రాష్ట్రంలో కాంగ్రెస్ కార్యకర్తలకు దిశానిర్దేశం చేయడానికి పార్టీ శ్రేణుల్లో నూతనోత్తేజం తేవడానికి రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తూ చివరిగా సోమవారం కర్నూలు, నంద్యాల పార్లమెంట్ పరిధిలోని కర్నూలులో పర్యటించారు.ఈ పర్యటనలో భాగంగా సాయంత్రం స్థానిక కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా భారీ ఎత్తున తరలివచ్చిన కార్యకర్తలు, అభిమానులను ఉద్దేశించి వైఎస్ షర్మిల మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, చంద్రబాబు, బిజెపి ప్రభుత్వాలపై భారీగా విమర్శలు చేశారు.

రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి గుర్తింపుతో వైఎస్సార్సీ ప్రభుత్వాన్ని ఎన్నుకున్న ప్రజలు ఈ రోజు ఆ ప్రభుత్వాన్ని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బిజెపి ప్రభుత్వానికి తాకట్టుపెట్టారని ప్రస్తుతం రాష్ట్రంలో నడుస్తుంది వైఎస్సార్సీ ప్రభుత్వం కాదని బిజెపి ప్రభుత్వమని ఘాటుగా విమర్శించారు.కేవలం జగన్‌మోహన్‌రెడ్డి వారి కేసుల నిమిత్తం ఎపి ప్రజల ఆత్మాభిమా >>2

# ఇక వైఎస్సార్సీ ఖాళీ

### జగన్ పాలనా బాధితులంతా నా స్టార్ క్యాంపెయినర్లు

### కోడికత్తి శ్రీను జైల్లో, బాబాయి హంతకులు బయట.. సామాజిక న్యాయమా?

### రాజమండ్రి 'రా కదలిరా' సభలో చంద్రబాబు



సోమవారం రాజమండ్రిలో జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతున్న చంద్రబాబు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 29, ప్రభాతవార్త:** వైఎస్సార్సీ గేమ్ ఓవర్.. టిడిపి గేట్లు తెరిస్తే వైఎస్సార్సీ ఖాళీ అని తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అన్నారు. జగన్ పాలనలో నష్టపోయిన బాధితులే నాకు స్టార్ క్యాంపెయినర్లు అని ఆయన ప్రకటించారు. జగన్ సామాజిక న్యాయం అంటాడు.. మళ్లీ రాష్ట్రం అంతా తన వర్గానికి చెందిన సామంతులతో పాలన చేస్తాడు అని ముఖ్యమంత్రిపై చంద్రబాబు నాయుడు మండిపడ్డారు. 10వ తరగతి విద్యార్థి బిసి బిడ్డ అమర్నాథ్‌ను చంపిన వాళ్లు బయట తిరగడమే సామాజిక న్యాయమా అని ప్రశ్నించారు. కోడికత్తి శ్రీను జైల్లో .. బాబాయి హంతకులు బయట ఉండడమే సామాజిక న్యాయమా అని జగన్‌ను ప్రశ్నించారు.

రాజమండ్రి రూరల్‌లో జరిగిన రా కదలి రా సభలో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై చంద్రబాబు మండిపడ్డారు. పలు ప్రశ్నలతో జగన్‌ను నిలదీశారు. ఈ రోజు రాజమండ్రి రంకేసింది. రాజ మహేంద్రవరం దద్దరిల్లింది. త్వరలో మంచి రోజులు వస్తాయి. టిడిపి-జనసేన గెలుపును ఎవరూ ఆపలేరు. రాజమండ్రికి రాజమహేంద్రవరం అని పేరు పెట్టింది నేనే. కందుకూరి వీరేశలింగం ఈ గడ్డపై నుంచే సంస్కరణలు ప్రారంభించారు. సైకో జగన్‌రెడ్డి నుంచి ఈ రాష్ట్రాన్ని కాపాడుకోవాలి. ఆనాడు నేను దూరదృష్టితో హైదరాబాద్‌ను అభివృద్ధి చేశాను. తలసరి ఆదాయంలో తెలంగాణ దేశంలోనే నెంబర్ వన్‌గా ఉందంటే అందుకు తెలుగుదేశం పార్టీ వేసిన పునాదులే కారణం. నేనిచ్చిన ఐటీ ఆయుధంతో తెలుగువారు ప్రపంచ వ్యాప్తంగా బ్రహ్మాండగా స్థిరపడ్డారు. ఈ >>2

## వైఎస్సార్సీ ఎమ్మెల్యేల పిటిషన్‌పై స్టేకు హైకోర్టు తిరస్కృతి

### విచారణ వచ్చే 26కు వాయిదా

**విజయవాడ.జనవరి29,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి స్పీకరు తమ్మినేని సీతారామ్ తమకు జారీ చేసిన అనర్హత అంశానికి సంబంధించి నోటీసులను సవాల్‌చేస్తూ వైకాంగ్రెస్ రేబల్ ఎంఎల్ఎ హైకోర్టులో లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలు చేసారు.ఈ పిటిషన్‌పై స్టే ఇవ్వడానికి హైకోర్టు నిరాకరించింది,తదుపరి విచారణను 26కు వాయిదా వేసింది.ఉండవల్లి శ్రీదేవి,ఆనం రామనారాయణరెడ్డి,మేకపాటి చంద్రశేఖరరెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిలు ఈ పిటిషన్ వేసారు. శాసనమండలిలో రెబల్ అభ్యర్థి అనర్హత పిటిషన్‌పై మండలి చైర్మన్ విచారణకు హాజరు కానని ప్రకటించిన సి.రామచంద్రయ్యకు ఈ అంశంపై హైకోర్టు ఆశ్రయించారు.నలుగురు ఎంఎల్ఏలు,ఎమ్మెల్సీ లంచ్‌మోషన్ పిటిషన్లపై విచారించింది.తమను ఉద్దేశపూర్వకంగా అనర్హత నోటీసులు ఇచ్చారని ఎమ్మెల్సీలు తరపు న్యాయవాదులు హైకోర్టుకు తెలిపారు.తమ వాదన వినడానికి సమయం ఇవ్వలేదని ఎమ్మెల్యేలు న్యాయవాదులద్వారా హైకోర్టు తెలిపారు. నోటీసులు ఇవ్వడం సహజ న్యాయసూత్రాలకు విరుద్ధమని ఎంఎల్ఏల న్యాయ >>2



## ఖాకీ దుస్తులు వేసుకుని రాజకీయాలు చేస్తారా?

### - లోకేష్ సూటి ప్రశ్న

**అమరావతి, జనవరి 29, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ముఖ్యంగా పల్నాడు ప్రాంతంలో ఆటవిక రాజ్యం నడుస్తోందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు.. మాచర్ల నియోజకవర్గంలో కొందరు పోలీసులు, ఎమె ్మల్యే పిన్నెల్లిరామకృష్ణారెడి ప్రైవేటు సైన్యంలా మారిపోయి బలహీనవర్గాలపై మారణహోమం సాగిస్తున్నారని ధ్వజమెత్తారు.. మాచర్ల నియోజకవర్గం వెల్దు >>2

# మంగళ సూత్రాలు, లక్ష్మీ కాసులు



### భక్తులకోసం తయారు చేయాలని టిటిడి నిర్ణయం

### ఒరాకిల్‌ఫ్యూజన్‌క్లౌడ్‌తో సరికొత్త సాంకేతిక పరిజ్ఞానం

### సంభావన వేద అధ్యాపకుల వేతనాలు భారీగా పెంపు

### పద్మావతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చైల్డ్ హెల్త్‌గా పద్మావతి హృదయాలయం

### టిటిడి పాలక మండలి నిర్ణయాలు

**తిరుమల,జనవరి 29ప్రభాతవార్తప్రతినిధి:** ప్రసిద్ధ హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో ధర్మప్రచారంలో భాగంగా బంగారు మంగళ సూత్రాలను తయారుచేసి, స్వామి వారి పాదాల చెంత ఉంచి వెంకన్న ఆశీస్సులు పొందిన తరువాత భక్తులకు విక్రయించాలని టిటిడి పాలక మండలి నిర్ణయించింది. 5గ్రాములు, 10గ్రాములు బరువుతో తయారుచేయనున్న ఈ మంగళసూత్రాలను నాలుగైదు నమూనాల్లో(డిజైన్లలో) సిద్ధం చేయాలని చూస్తున్నారు. వీటితో బాటు బంగారు లక్ష్మీకాసులను కూడా తయారుచేసి భక్తులకు విక్రయించాలని తీర్మానించారు. ఎటువంటి లాభాపేక్ష లేకుండా విక్రయించేందుకు చూడాలని ధర్మకర్తలమండలి పేర్కొంది. సోమవారం ఉదయం తిరుమల అన్నమయ్యభవనంలో 2024-25 వార్షిక బడ్జెట్‌కు సంబంధించిన టిటిడి పాలకమండలి సమావేశం జరిగింది. టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి అధ్యక్షతన టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి,బోర్డు సభ్యులు పాల్గొన్న ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలను తీసుకున్నారు. ఈ సమావేశంలో చర్చించి తీర్మానించిన అంశాలను మీడియాప్రతినిధులకు చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఇఒ ధర్మారెడ్డి వెల్లడించారు.టిటిడి హిందూ ధర్మప్రచారంలో భాగంగా మహిళలకు ఐదునమూనాల్లో బంగారు మంగళ సూత్రాలను తయారుచేసి విక్రయించేందుకు నిర్ణయించారు. గతంలో 32వేలమందికి సామూహిక వివాహాలు జరిపించినపుడు మంగళ సూత్రాలు అందిస్తే ఏ ఒక్కరూ మతం మారలేదని, మహిళలకు ఇది స్వామివారికానుక అన్నారు. తిరుమలలో దేవుని లడ్డుప్రసాదం తయారీలో కీలకమైనపోటు కాంట్రాక్టుకార్మికులు 70మంది లడ్డూ ట్రేలు మోసే సెమిస్కిల్డ్, అన్‌స్కిల్డ్ కార్మికులను స్కిల్డ్ కార్మికులుగా మార్పు చేశారు. వీరి వేతనాలను 12,523రూపాయల నుండి 15వేల రూపాయలకు పెంచేందుకు ఆమోదించారు.

అన్నప్రసాదం విభాగంలో 138మంది క్లీనర్లు, 79మంది వంటమనుషులను స్కిల్డ్ కేటగిరిలోకి మార్చి వారి వేతనాలను 17వేల రూపాయల నుండి 22వేల రూపాయలకు పెంచారు. తిరుపతి అలిపిరిలోని శిల్పకళాశాలలో వివిధ దేవతా మూర్తుల శిల్పాలను >>2

## టెక్నికల్ టెక్స్‌టైల్స్‌కు ప్రభుత్వ ప్రోత్సాహం

### - మంత్రి గుడివాడ అమర్నాథ్

**విజయవాడ జనవరి 29 ప్రభాతవార్త ప్రతినిధి :** జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విస్తృతమైన పరిధిని కలిగిన టెక్నికల్ టెక్స్‌టైల్ ప్రోత్సాహానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర పరిశ్రమలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడులు, వాణిజ్యం, సమచారా సాంకేతిక శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. భారత ప్రభుత్వ నేషనల్ టెక్నికల్ టెక్స్‌టైల్‌స మిషన్ లో భాగంగా రాష్ట్ర చేనేత, జౌళి శాఖ సోమవారం జాతీయ స్థాయిలో సాంకేతిక వస్త్రాల అభివృద్ధి కోసం విధాన మార్గాల రూపకల్పన ప్రధాన అంశంగా విజయవాడ వేదికగా ఒక రోజు సదస్సు నిర్వహించింది. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన అమర్‌నాథ్ మాట్లాడుతూ పారిశ్రామికరంగ అభివృద్ధికి దేశంలోని మరే రాష్ట్రానికి లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో మూడు పారిశ్రామిక కారిడార్లు, సరిపడ సహజ వనరులు మరియు త్వరితగతంగా పరిశ్రమల ఏర్పాటు చేయుటకు క్లియరెన్స కోసం సింగిల్ విండో పోర్టల్ ఉన్నాయి. పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన భూమి విషయంలో నూ కొరత లేదన్నారు.

టెక్నికల్ టెక్స్‌టైల్‌స రంగం రాష్ట్రంలో అభివృద్ధి సాధించేందుకు అవసరమైన ప్రోత్సాహకాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేసారు. అయితే పారిశ్రామిక అభివృద్ధికి విదేశి పెట్టుబడులు అత్యావశ్యకమని, ఈ విషయంలో కేంద్రం మరింత సరళీకృతంగా వ్యవహరించాలన్నారు. ఎగుమతుల పాలసీల విషయంలోనూ మార్పులు అవసరమని అమరనాథ్ కేంద్ర ప్రభుత్వానికి సూచించారు. కేంద్ర జౌళిశాఖ సంయుక్త కార్యదర్శి రాజీవ్ సక్సేనా మాట్లాడుతూ రానున్న కాలంలో దేశాభివృద్ధిలో టెక్నికల్ టైల్స్ రంగం కీలక భూమిక పోషించనుందన్నారు. అయితే ఈ రంగంపై మరింత అవగాహన కల్పించి ఔత్సాహిక పారిశ్రామిక >>2

30-01Pg6exHMNWJQE :Layout 1 1/1/02 6:32 AM Page 1



# రూ.5,141కోట్లతో వెంకన్న పద్దు

## 2024-25 టిటిడి వార్షిక బడ్జెట్ ఆమోదం



**తిరుమల,జనవరి 29ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ ప్రసిద్దిచెందిన తిరుమల తిరుపతిదేవస్థానం 2024-25 ఆర్థిక సంవత్సరానికి వార్షిక బడ్జెట్‌ను 5,141.74కోట్లు రూపాయలు అంచనాతో టిటిడి ధర్మకర్తలమండలి ఆమోదించింది. టిటిడి ఉన్నతాధికారులు రూపొందించి,తుదిమెరుగులు దిద్దిన ఈ బడ్జెట్‌ను సోమవారం ఉదయం తిరుమల అన్నమయ్య భవనంలో జరిగిన పాలకమండలి సమావేశంలో ఛైర్మన్ భూమన కరుణాకరరెడ్డి, బోర్డు సభ్యులు ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదించారు. 2024-25 వార్షిక బడ్జెట్‌లో శ్రీవేంకటేశ్వరస్వామికి ఆదాయం 5,141కోట్లు సమపార్జించుకునే రీతిలో రూపొందించారు. ఇందులో ప్రపంచం నలుమూలల నుండి ఇష్టదైవం దర్శనానికి విచ్చేస్తున్న భక్తులు తమ మొక్కుబడుల్లో భాగంగా కానుకల రూపంలో హుండీకిసమర్పించే ఆదాయం రూపేణా 1,611కోట్లరూపాయలు అంచనా వేశారు. స్వామి వారి ప్రసాదాల విక్రయం ద్వారా 600కోట్ల రూపాయలు,ఆర్జితసేవలు,విఐపి బ్రేక్ దర్శనాలు, ప్రత్యేక ప్రవేశదర్శనాలు ద్వారా 338కోట్లు, ఆర్జితసేవల ద్వారానే 150కోట్లు, కల్యాణమండపాల అద్దె రూపంలో 147కోట్లు రూపాయలు, భక్తులు సమర్పించే తలనీలాల ద్వారా కల్యాణకట్టనుండి 151.50కోట్లు రూపాయలు, వివిధ బ్యాంకుల్లో దేవుని డిపాజిట్లు ద్వారా 1,167కోట్లు రూపాయలు వడ్డీరూపంలో, ఇతరత్రా రూపేణా 129కోట్లు రూపాయలు ఇలా వరుసగా ఆదాయం 5,141కోట్లు సమపార్జించుకునేలా అంచనావేశారు. 2023-24 సంవత్సరానికి దేవుని వార్షిక బడ్జెట్ 4,411కోట్ల రూపాయలుగా అంచనా వేసిన టిటిడి అధికారులు అందుకు అనూహ్యంగా రెట్టింపుస్థాయిలో 5,122.80 కోట్లు రూపాయలు ఆదాయం గడించింది. దాదాపు 711 కోట్ల రూపాయలు ఆదాయం వడ్డీకాసులవాడికి అదనంగా చేకూరింది. గత ఏడాది బడ్జెట్‌లో అంచనాల కంటే హుండీ ద్వారా ఆదాయం, ఆర్జితసేవల టిక్కెట్లు, ప్రసాదాల విక్రయాల ద్వారా గణనీయంగా ఆదాయం చేకూరింది. గత ఏడాది వార్షిక బడ్జెట్‌లో ప్రసాదాల ద్వారా 500 కోట్ల రూపాయలు అంచనా వేయగా 550కోట్లు గడించింది. దీంతో ఈ ఏడాది వార్షిక బడ్జెట్‌లో 600కోట్ల రూపాయలు ఆదాయం చేకూరే అవకాశం ఉంటుందని అంచనావేశారు. 2024-25 వార్షిక బడ్జెట్‌లో బ్యాంకు ఖాతాల నిల్వలరూపంలో 347.10కోట్లుగా వెల్లడించారు. హుండీ కానుకల రూపంలో 1,611 కోట్లు చేకూరుతుందని భావిస్తున్నారు. ప్రపంచంలోనే అత్యంత సంపన్నవంతమైన దేవుడుగా మరోసారి వడ్డీకాసుల వెంకన్న ఖ్యాతి చెందాడు. దేవునికి ఆదాయం రూపంలో వచ్చే కానుకలను భక్తుల సౌకర్యాలకు, భద్రతకు, వసతి కల్పనకు సద్వినియోగం చేసేలా బడ్జెట్‌లో ప్రతిపాదించారు. మానవవనరులకు 1,733కోట్లు, అవసరమైన పదార్థాలు, ముడిసరుకులు, వస్తువులు కొనుగోలుకు 751కోట్లు రూపాయలు, కార్పస్ ఫండ్‌కోసం 750కోట్లు రూపాయలు, తిరుపతిలో ఇప్పటికే పూర్తయిన శ్రీనివాససేతు వారధికి 53కోట్ల రూపాయలు, ఇంజనీరింగ్ పనులకు 350కోట్లు రూపాయలు,స్విమ్స్ ఆస్పత్రిలో అభివృద్ధిపనులు, రోగులకు,వారి సహాయకులకు అవసరమైన మెరుగైన వసతికోసం తదితర పనులకు 120కోట్లు రూపాయలు కేటాయించేలా రూపొందించారు. టిటిడి హిందూ ధర్మప్రచారపరిషత్‌కు 108కోట్లు, టిటిడి విద్యాసంస్థల్లో ఉన్నతప్రమాణాలు, నాణ్యమైన విద్యాబోధనకు విద్యకు 173కోట్లు, ఆరోగ్యం, పారిశుధ్యం విభాగంకు 261కోట్లు రూపాయలు, ఆస్పత్రుల నిర్వహణ, మందుల కొనుగోలుకు 241 కోట్లు రూపాయలు ఇలా వ్యయం చేయడానికి ఈ బడ్జెట్‌లో కేటాయింపులు జరిగాయి.

ఈ బడ్జెట్ సమావేశంలో టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర రెడ్డి , ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, ఎఫ్ఎసిఎ బాలాజీ, సివిఎస్ఓ, డాక్టర్ తలారి రవి,బోర్డు సభ్యులు పాల్గొన్నారు.


# నగరి నుంచే పోటీ: మంత్రి రోజా



**విజయవాడ జనవరి 29 ప్రభాతవార్త ప్రతినిధి :** స్థానికేతరులు ఏపీకి వచ్చి సీఎం జగన్‌పై నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారని క్రీడా,పర్యాటక శాఖా మంత్రి ఆర్కె రోజా ఆరోపించారు.మీడియాకు విడుదల చేసిన ప్రకటనల్లో ఆమె షర్మిల, చంద్రబాబు, పవన్ కల్యాణ్ చేస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. టీడీపీ అధినేత చంద్రబాబు మతి తప్పి మాట్లాడుతున్నాడు. చేసిన అభివృద్ధి గురించి చెప్పుకోలేడు. వైఎస్ షర్మిల నాలుగో కృష్ణుడు లాంటిది. రాష్ట్రాన్ని విభజించి, వైఎస్సార్ కుటుంబాన్ని ఇబ్బంది పెట్టిన పార్టీలో చేరింది అని ఆమె పేర్కొన్నారు. పక్క రాష్ట్రాల్లో కాపురాలు చేసుకునే వారి ఇక్కడకు వచ్చి మాట్లాడుతున్నారు. సంక్రాంతి అల్లుళ్ళు లాగా వస్తున్నారు. ఆవిడ వేషం కాంగ్రెస్, స్క్రిప్ట్ చంద్రబాబు ది. ఆమె మాటలకు విలువ లేదు అని మంత్రి రోజా వెల్లడించారు. ఇక తెలంగాణలో పార్టీ పెట్టినప్పుడు జాతి ఉండేది. ఇప్పుడు ఆమె మాటలకు అర్థం లేకుండా పోయింది అని మంత్రి రోజా పేర్కొన్నారు. ఓటుకు నోటు కేసులో దొరికిపోయిన వాడు నా గురించి మాట్లాడుతుండడం సిగ్గుచేటు అని ఆమె మండిపడ్డారు. 10ఏళ్లలో నేను ఒక్క రూపాయి తీసుకోలేదు. ఒంగోలు నుంచి నేను పోటీ అంటూ తప్పుడు ప్రచారం గురించి ఆదిమూలం మాటలు బాధ పెట్టాయి. ఆయన్ను గెలిపించిది పెద్దిరెడ్డి. కక్ష సాధింపుగా ఆయన మాట్లాడారు అని ఆర్కె రోజా ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ పార్టీలో మార్పులు - చేర్పులు అర్థం చేసుకోవాలన్నారు. సీట్లు కోల్పోయిన వారికి తప్పక న్యాయం జరుగుతుంది. జగన్ మళ్లీ సీఎం కావడం కోసం పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎంతో కష్టపడుతున్నారు. విశాఖ పట్నం మించిన సభ రాయలసీమలో జరుగు తుంది. ఇది జగన్ ప్రజాదరణకు నిలువుటద్దంగా నిలుస్తోంది.జగన్ ప్రజాదరణ చేసి విపక్షాలు మతి తప్పి మాట్లాడుతున్నాయన్నారు.

# బందరు నుంచే ఎంపిగా పోటీ

## అవనిగడ్డ ఎంఎల్ఏ సింహాద్రి రమేష్



**విజయవాడ జనవరి 29 ప్రభాతవార్తప్రతినిధి:** మచిలీపట్నం లోక్‌సభ స్థానానికి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేయనున్నట్టు అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేశ్ సూచనప్రాయంగా ప్రకటించారు.సీఎం తనతో ఈ విషయాన్ని సూత్రప్రాయం తెలిపారన్నారు. ఇందుకు తాను చిన్నవాడినైనా సీఎం జగన్ ఆదేశిస్తే పోటీలో తప్పక ఉంటానన్నారు. తన కన్నా గట్టి అభ్యర్థులున్నారు, సోమవారం అవనిగడ్డలో మీడియాతో ఆయనమాట్లాడుతూ సీఎం జగన్‌నన్న ఎంపీగా పోటీ చేయమని చెప్పారు.పార్టీకి ఏది అవసరమైతే అది చేయడానికి సిద్ధంగా ఉన్నాను. జగన్ ఆదేశిస్తే ఎంపీగా పోటీ చేస్తా. జగన్ ఏది చెప్తే అది చేస్తా. చివరి వరకూ జగన్ వెంటే నా ప్రయాణమన్నారు. కాగా సిట్టింగ్ ఎంపీగా ఉన్న వల్లభనేని బాలశౌరి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని వీడి జనసేన పార్టీవైపు మొగ్గుచూపిన సంగతి తెలిసిందే. ఎమ్మెల్యే సింహాద్రి రమేశ్ బందరు లోక్‌సభ స్థానానికి అభ్యర్థిగా ఖరారైతే అవనిగడ్డ నుంచి సీనియర్ నాయకుడు మోపిదేవి వెంకటరమణను బరిలోకి దించాలని వైసీపీ అధిష్టానం భావిస్తోంది. బందరు పార్లమెంటు స్థానానికి ముందుగా మాజీ మంత్రి సిట్టింగ్ ఎమ్మెల్యే పేర్ని నాని పేరును వైసీపీ అధిష్టానం పరిశీలించింది.మాజీ ఎంపీ బాడిగ రామకృష్ణను రంగంలోకి తీసుకుని రావాలని ప్రయత్నించింది. అయితే క్రియాశీలక రాజకీయాల నుంచి వైదొలగడానికే ఆయన మొగ్గు చూపడంతో సింహాద్రి రమేశ్ పేరును అధిష్టానం ఒకే చేసినట్టు సమాచారం.

# టిడిపి రెబల్స్‌ను విచారించిన స్పీకర్

## వాసుపల్లిగణేష్ ఒక్కరే హాజరు



**విజయవాడ,జనవరి29,ప్రభాతవార్తప్రతినిధి:** టీడీపీ రెబల్ ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పైన సోమవారం మధ్యాహ్నం తరువాత శాసనసభ స్పీకరు తమ్మినేని సీతారామ్ విచారణ నిర్వహించారు.ఈ విచారణకు టీడీపీ రెబల్ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌బాబు హాజరయ్యారు. అయితే స్పీకరు వద్ద కొద్దిసేపు మాత్రమే ఉండి బయటకు వచ్చేసారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై పోటీ చేసి గెలిచాను.తరువాత టీడీపీ పేద వాళ్ళకు అన్యాయం చేస్తోందని, సంక్షేమ కార్యక్రమాలకు అడ్డుతగలుతుందని చెప్పి పార్టీకి దూరంగా జరిగినట్లు తెలిపారు.తాను పార్టీని మోసం చేసానని టీడీపీ చేస్తున్న ఆరోపణలో వాస్తవం లేదన్నారు. ఇదే విషయాన్ని స్పీకరుకు వివరించాను.ఈ విషయంలో స్పీకరు తీసుకునే నిర్ణయానికి కట్టుబడి ఉంటానని చెప్పారు. స్పీకరు ప్రొసీజర్ ప్రకారమే చేస్తున్నారని తాను భావిస్తున్నానన్నారు.ఈ అంశంలో న్యాయ సలహా తీసుకుంటానన్నారు.వాసుపల్లి తమ టీడీపీ రెబల్ ఎమ్మెల్యేలు ముగ్గురు స్పీకరు విచారణకు హాజరుకాలేదు, మద్దాలి గిరి విదేశాల్లో ఉన్నారు. ఆయన ఫిబ్రవరి 2న విచారణకు హాజరవుతానని స్పీకరుకు లేఖ రాసారంటున్నారు.వల్లభనేని వంశీ, కరణం బలరామ్ అనారోగ్యకారణాల వలన విచారణకు హాజరు కాలేకపోతున్నామని,స్పీకరుకు సమాచారం అందించారంటున్నారు. తమ విషయంలో ఆయన తీసుకునేనిర్ణయం ఎటువంటిదైనా కట్టుబడి ఉంటామని వారు తెలిపినట్లు సమాచారం.



మీడియా సమావేశంలో తన పక్కన సీఎం జగన్ చిత్రపటాన్ని పెట్టుకుని మాట్లాడుతున్న నాదెండ్ల

# దమ్ముంటే సీఎం చర్చకు రావాలి

## సవాల్ చేసిన జనసేననేత నాదెండ్ల

**విజయవాడ,జనవరి29,ప్రభాతవార్తప్రతినిధి:** నిజాలను నిగ్గదీస్తారనే సీఎం జగన్ మీడియా ముందుకు రావడంలేదని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ ఆరోపించారు. జవాబుదారీతనం లేనందు వలనే సీఎం జగన్ ఇలా చేస్తున్నారన్నారు. జనసేన పార్టీ కార్యాలయంలో వింతైన రీతిలో ఆయన మీడియా సమావేశం పెట్టారు.ఈ సమావేశంలో ఆయన తన పక్క కుర్చీలో సీఎం జగన్ చిత్రపటాన్ని పెట్టారు. మీడియా ముందుకు సీఎం జగన్ ఎప్పుడు రారని అందుకే తామే ఆయన బొమ్మను మీడియా ముందుకు తీసుకుని వచ్చామన్నారు. అవి చేసాం,ఇవి చేసామంటూ చెబుతున్న సీఎం జగన్‌లో పూర్తిగా పారదర్శకత లోపించిందన్నారు.సంక్షేమ కార్యక్రమాల గురించి.అభివృద్ధి గురించి ఆయన చెప్పేవి నిజాలు కాదన్నారు.తప్పుల తడక లెక్కలతో జనాన్ని మభ్యపెడుతున్నారు. బీసీలు, ఎస్సీ, ఎస్టీలకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. ప్రభుత్వ అవినీతి,తప్పుడు లెక్కలను తాము బయటపెడతామని ధైర్యంగా చర్చించేందుకు మీరు సిద్ధమా ?మేము సిద్ధం !దమ్ముంటే చర్చకు రావాలంటూ ముఖ్యమంత్రి చిత్రపటానికి నాదెండ్ల సవాల్ విసిరారు.అంతకు ముందు జనశతఘ్ని ఈ రోజు కార్యాలయంలో జరిగే ప్రెస్‌మీట్‌లో నాదెండ్ల పక్కన ఎవ్వరు కూర్చుంటారో చెప్పుకోండి అంటూ ట్విట్ చేసారు.ఆసక్తిగా ఈ మీట్‌కు వచ్చిన వారికి సీఎం జగన్ చిత్రపటం కన్పించింది.ఈ కార్యక్రమాన్ని ఒక వీడియోగా జనసేన ప్రసారమాధ్యమాలకు విడుదల చేసింది.

# సీమలో తిరిగే తిరుపతి-కదిరిదేవరపల్లి పాసింజర్ రైళ్లు ఫిబ్రవరి వరకు పాక్షిక రద్దు

**గుంతకల్లు రైల్వే, జనవరి 29 ప్రభాతవార్త :** రాయలసీమ జిల్లాల మీదుగా రైల్వే శాఖ నడుపుతున్న తిరుపతి-కదిరిదేవరపల్లి-తిరుపతి ప్రత్యేక పాసింజర్ రైలు సర్వీసులను, ఫిబ్రవరి ఆఖరు వరకు గుంతకల్లు-కదిరిదేవరపల్లి-గుంతకల్లు మధ్య పాక్షికంగా రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. నైరుతీ రైల్వే హుబ్లీ డివిజన్ పరిధిలోని బళ్లారి-చిత్రదుర్గ సెక్షన్లలోని సిద్దాపూర్, కారరగీ, కదిరిదేవరపల్లి స్టేషన్‌లో జరుగుతున్న రైల్వే యార్డు విస్తరణ, మరో రెండు అదనపు రైల్వే లైన్లనిర్మాణపు పనులు యుద్ధప్రాతిపదికన జరుగుతున్నందున కదిరిదేవరపల్లి-తిరుపతి-కదిరిదేవరపల్లిల మధ్య తిరిగే ప్రత్యేక పాసింజర్ రైలు సర్వీసులను గుంతకల్లు-కదిరిదేవరపల్లి-గుంతకల్లు మధ్య ఫిబ్రవరి నెలంతా పాక్షికంగా రద్దు చేశారు. కాగా ప్రయాణికుల సౌకర్యార్థం ఫిబ్రవరి 01 నుంచి 29 వరకు తిరుపతి నుంచి గుంతకల్లు మధ్య నెంబర్ 07589 ప్రత్యేక పాసింజర్‌ను, గుంతకల్లు నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07590 ప్రత్యేక పాసింజర్‌ను ఫిబ్రవరి 02 నుంచి మార్చి 02 వరకు తిరుపతి-గుంతకల్లు-తిరుపతిల మధ్య మా త్రమే నడుపుతున్నట్లురైల్వే వర్గాలు తెలిపాయి. దీంతో తిరుపతి-కదిరిదేవరపల్లి-తిరుపతి మధ్య తిరిగే ప్రత్యేక పాసింజర్‌రైలు సర్వీసులు, ఫిబ్రవరి ఆఖరు వరకు తిరుపతి-గుంతకల్లు-తిరుపతి మధ్య మాత్రమే నడుపుతున్నామన్నారు.

# దమ్ముంటే చంద్రబాబు నాపై పోటీ చేయాలి

## విజయవాడ ఎంపి కేశినేని నాని



**విజయవాడ జనవరి 29 ప్రభాతవార్తప్రతినిధి:** చంద్రబాబు నాయుడికి దమ్ము, ధైర్యం ఉంటే విజయవాడ ఎంపీ స్థానం నుంచి తనపై నిలబడి గెలవాలని వైఎస్సార్ సీపీ విజయవాడ పార్టీమెంటరీ నియోజకవర్గ ఇన్‌చార్జి కేశినేని నాని సవాల్ విసిరారు. చంద్రబాబు కుప్పంలో కూడా ఓడిపోవడం ఖాయమన్నారు. ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెం మండలం తోటమూల మ్యాంగో మార్కెట్‌లో ఆదివారం నిర్వహించిన వైఎస్సార్ సీపీ మండల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికలు తెలుగుదేశం పార్టీకి చివరివని జోస్యం చెప్పారు. పేదల కోసం పనిచేసే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అయితే, పేదలకు వ్యతిరేకంగా పాలన చేసిన ఘనుడు నారా చంద్రబాబు నాయుడని అన్నారు. తన పుత్రరత్నం లోకేష్‌ను ముఖ్యమంత్రిని చేయాలన్న ఏకైక అజెండాతో చంద్రబాబు ముందుకు పోతున్నారని విమర్శించారు. సుదీర్ఘ రాజకీయం ఉన్న వ్యక్తినని చెప్పుకొనే చంద్రబాబుకు ఆంధ్రప్రదేశ్‌లో కనీసం ఇల్లు కూడా లేదని ఎద్దేవా చేశారు. అమరావతి పేరిట ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాలకు నష్టం తెచ్చారన్నారు. రూ.2.60 లక్షల కోట్ల మేర సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేసిన ఘనత దేశంలో ఒక్క జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే ఉందని పేర్కొన్నారు. అభ్యర్థుల డబ్బు చూసి చంద్రబాబు టికెట్లు కేటాయిస్తున్నారని విమర్శించారు. మండలంలో ప్రధాన సమస్య అయిన కట్టెలేరు వంతెన నిర్మాణానికి వచ్చే నెల 3వ తేదీన శంకుస్థాపన చేస్తామని ప్రకటించారు. తిరువూరు నియోజకవర్గంలో 10వేల మెజారిటీతో పార్టీ అభ్యర్థులను గెలిపించాల్సిన బాధ్యత కార్యకర్తలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రజలకు 57 నెలలుగా మెరుగైన పాలన అందించిన వైఎస్సార్ సీపీకి మాత్రమే రాబోయే సాధారణ ఎన్నికల్లో ఓటు అడిగే హక్కు ఉందని రాజ్యసభ సభ్యుడు ఆళ్ల అయోధ్యరామిరెడ్డి అన్నారు. తనను వైఎస్సార్ సీపీ తిరువూరు నియోజకవర్గ ఇన్‌చార్జిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నియమించిన తర్వాత తెలుగుదేశం పార్టీ అభ్యర్థికోసం వెతుకులాట ప్రారంభించిందని స్వామిదాసు అన్నారు. తనపై జగనన్న ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకొని పనిచేస్తానని చెప్పారు. ముందుగా అయోధ్యరామిరెడ్డి, కేశినేని నాని, స్వామిదాసు తోటమూలలో అంబేద్కర్, జగ్జీ వన్‌రామ్, వైఎస్ రాజశేఖరెడ్డి విగ్రహాలకు పూల మాల వేసి నివాళి అర్పించారు. వినగడప పేరం టాళ్ళగుట్ట వద్ద అచ్చం పేరంటాళ్ళకు పూజలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో జిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్ ఎన్ సుధారాణి, ఎంపీపీ జి. శ్రీలక్ష్మీ, జెడ్పీటీసీ సభ్యులు కోట శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ చట్టాలపై అవగాహన ఉండాలి: సిఐడి ఇన్‌స్పెక్టర్ జి.వి.వి.సత్యనారాయణ





జెడ్డంగిలో జరిగిన సభలో మాట్లాడుతున్న సిఐడి ఇన్‌స్పెక్టర్ జి.వి.వి.సత్యనారాయణ

**రాజవొమ్మంగి, జనవరి 29, ప్రభాతవార్త:** ఎస్సీ, ఎస్టీ చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని రాజమహేంద్రవరం సిఐడి ఇన్‌స్పెక్టర్ జి.వి.వి.సత్యనారాయణ అన్నారు. సోమవారం అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం జెడ్డంగి పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఎస్సీ ఎస్టీ చట్టాలుపై సిఐడి పోలీసులు గిరిజన ప్రజాప్రతినిధులు,గిరిజనులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా సిఐడి ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ గిరిజనులపై నేటికీ అత్యాచారాలు జరుగుతూనే ఉన్నాయన్నారు. ఎస్సీ ఎస్టీ కేసులు విచారణలో దర్యాప్తు కూడా ఆలస్యం అవడానికి గల కారణాలను వివరించారు. సెక్షన్-3లో గిరిజనులు తినరాని పదార్థాలు తినిపించడం, తాగించడం, ఇంటి ముందు చెత్తవేయడం, నగ్నంగా ఊరేగింపు, పొలాలు ఆక్రమణ,గిరిజనుల ఇష్టానికి వ్యతిరేకంగా చేసే పని నేరమన్నారు. సంజ్ఞలు చేయడం, లైంగిక వేధింపులు, బడి, గుడి, వైద్యశాలలో అడ్డుకోవడం కూడా నేరమన్నారు. ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు రుజువైతే 6నెలలు శిక్ష, జరిమానా విధించవచ్చునన్నారు. ఐపిసి కంటే అట్రాసిటీ కేసులో శిక్ష ఎక్కువని, బెయిల్ కూడా కష్టతరమన్నారు. టోల్ ఫ్రీనెంబరు 1930కు ఫోన్ చేసి గిరిజనులు తమ సమస్యను తెలుపవచ్చునన్నారు. సెక్షన్-4పై వివరించారు. మండల తహశీల్దారు వై.వి.సుబ్రమణ్యాచారి, జెడ్డంగి సర్పంచ్ మురళీకృష్ణ జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి గడుఓకుర్తి సర్పంచ్ సవిరాల చంద్రుడు, గిరిజన సంఘ రాష్ట్ర అధ్యక్షుడు లోతా రామారావు, జెడ్డంగి ఎస్ఐ టి.రఘునాథరావులు మాట్లాడారు.

ఈకార్యక్రమంలో ఎస్ఐ కె.వి.వి. శ్రీనివాస్, హెచ్‌సి జి.సత్యనారాయణ, సవిరాల చంద్రుడు, జెడ్డంగి ఎస్ఐ టి.రఘునాథరావు, మహిళా పోలీసులు, జెడ్డంగి హెడ్‌కానిస్టేబుల్ సుబ్బారావు, కానిస్టేబుల్ ప్రసాద్‌రెడ్డి, 150 మంది గిరిజనులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజలు మార్పును ఆశిస్తున్నారు

## బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి

**విజయవాడ,జనవరి29,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రజలు మార్పును ఆశిస్తున్నారని, అభివృద్ధిపథంలో ఏపీని నడిపించగలిగే నాయకత్వాన్ని కోరుకుంటున్నారని భారతీయ జనతాపార్టీ ఆంధ్రప్రదేశ్ విభాగ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. ప్రజా సంక్షేమం పేరుతో అధికార పార్టీ రాష్ట్రంలో అరాచక రాజకీయాలు చేస్తోందని విమర్శించారు. విజయవాడలోని బిజెపి కార్యాలయంలో నిర్వహించిన పార్టీ పదాదికారుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ గత పదేళ్ళ పాలనలో కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి పెద్దపీట వేసిందన్నారు. రాష్ట్రంలోనూ భారతీయ జనతాపార్టీ పాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు.శాసనసభ, లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆసక్తి కలిగిన వారి నుంచి ఇటీవల స్వీకరించిన దరఖాస్తులను గత రెండు రోజులుగా భారతీయ జనతాపార్టీ ముఖ్యనేతలు పరిశీలించారు.అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందు సుమారు రెండువేల మంది దరఖాస్తు చేసారు.ఒక్కో లోక్‌సభ నియోజకవర్గానికి 5 నుంచి 10 మంది వరకు దరఖాస్తు చేసుకున్నారు.పొత్తులపై పార్టీ అధిష్టానం త్వరలో స్పష్టత ఇస్తుందని ఆమె తెలిపారు.రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ గట్టి రాజకీయశక్తిగా రూపొందిందన్నారు. రాష్ట్రంలో ప్రతి సామాన్యుడు నరేంద్ర మోడీని తిరిగి ప్రధాని కావాలని అడుగుతున్నారు. ఏపీలో జగన్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. బిజెపి జాతీయ కార్యదర్శి సోము వీర్రాజు మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో బిజెపి సత్తా చూపుతుందన్నారు.

# ఎమ్మెల్యే కేతిరెడ్డి భూదందాపై సమగ్ర విచారణ చేపట్టాలి

## కలెక్టర్‌కు గోనుగుంట్ల ఫిర్యాదు

**శ్రీసత్యసాయిజిల్లా, జనవరి 29, ప్రభాతవార్త ప్రతినిధి:** ధర్మవరం నియోజకవర్గం అక్రమాలకు, అధర్మానికి అడ్డగా మారిందని, గత 4 సంవత్సరాల 9 నెలల కాలంలో జరిగిన భూ కుంభకోణాలపై పూర్తి స్థాయిలో సమగ్ర దర్యాప్తు చేయించాలని ధర్మవరం మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ జిల్లాకలెక్టర్ పి.అరుణ్‌బాబును కోరారు. సోమవారం పుట్టపర్తి కలెక్టరేట్ నందు జరిగిన స్పందన కార్యక్రమంలో ఆయన జిల్లా కలెక్టర్‌ను కలసి వినతిపత్రం సమర్పించారు. అనంతరం పాత్రికేయులతో మాట్లాడుతూ, ధర్మవరం నియోజకవర్గంలో ఎమ్మెల్యే అరాచక పాలన సాగుతోందని, భూ కుంభకోణాలన్నీ ఆయన కనుసన్నల్లో నడుస్తున్నట్లు ఆరోపించారు. నియోజకవర్గంలోని ముదిగుబ్బ మండలంలో 122.82 ఎకరాలలోని భూమిలో అక్రమ లేఔట్లు వేశారని, బత్తలపల్లి మండలంలో 92.10 ఎకరాలలో ఇదే తరహాలో లేఔట్లు వేశారని, అలాగే చిగిచెర్ల, రేగాటిపల్లి సొసైటీకి చెందిన 398.22 ఎకరాల భూమిని అనర్హులకు కట్టబెట్టారన్నారు. ఈ కుంభకోణాలకు సంబంధించి ఒక తహశీల్దార్, ఇద్దరు విఆర్ఓలు సైతం సస్పెండ్ కావడం జరిగిందని, ఎమ్మెల్యే కేతిరెడ్డి గతంలో ఇక్కడ పని చేసిన డిఎస్‌పి రమాకాంత్, సిఐ కరుణాకర్, చిన్నపెద్దయ్యల ద్వారా రైతులను బలవంతంగా ఎమ్మెల్యే ఇంటి వద్దకు తీసుకువచ్చి అక్కడికే సబ్ రిజిస్ట్రార్‌ను పిలుచుకువచ్చి మరీకోటి రూపాయల విలువ గల భూమికి రెండి నుండి మూడు లక్షలు ఇచ్చి దౌర్జన్యంగా భూములను లాక్కున్నారని, దాదాపు వెయ్యి ఎకరాల భూమి ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి పేదల నుండి లాక్కొని వాటిని ప్లాట్లుగా వేసి అమ్మకాలు చేస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే ధనదాహానికి అధికారులు బలౌతున్నారన్నారు. పోతుల నాగేపల్లి,కునుతూరుతదితర ప్రాంతాలలో 745 ఎకరాలను నాటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సహకారంతో సేకరించామని, ఆ నాడు రైతులకు ఎకరాలకు ఆరు లక్షల రూపాయల నగదు ఐదుసెంట్ల స్థలం ఇస్తామని చెప్పడం జరిగిందని, నేడు ఆ భూములలో స్థలాలను ప్రెస్‌క్లబ్‌లో తమ నాయకులపై దాడి చేసిన వారికి,రౌడీలకు ఇస్తూ వారిని పెంచి పోషిస్తున్నారన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ రౌడీలను తరిమి భూములు ఇచ్చిన రైతులకు న్యాయం చేస్తామన్నారు. ఎమ్మెల్యే మాటలు విని పని చేస్తే అధికారులు జైళ్ళకు వెళ్ళాల్సి వస్తుందని హెచ్చరించారు. ధర్మవరం చెరువు అక్రమాలపై ఎన్‌జిటికి ఫిర్యాదు చేశామని, ఎమ్మెల్యే చేసిన అవినీతి అక్రమాలు బయటపెడతామన్నారు. గత 4 సంవత్సరాల 9 నెలల కాలంలో ఎమ్మెల్యే దాదాపు 3 నుండి 4వేల కోట్లు అక్రమంగా సంపాదించుకున్నారని ఆరోపించారు.



కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించిన అనంతరం మీడియాతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల

# వైఎస్సార్సీ, టీడీపీ మధ్య పోటాపోటీగా వ్యూహా, ప్రతివ్యూహాలు

**విజయవాడ,జనవరి29,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో సార్వత్రిక ఎన్నికల ముందు రాజ్యసభ ఎలక్షన్స్ రసవత్తరంగా మారాయి ఫిబ్రవరిలో ఏపీలో మూడు రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. వైకాంగ్రెస్- టీడీపీ మధ్య పోటాపోటీగా వ్యూహ, ప్రతివ్యూహాలు చేస్తున్నాయి.అసెంబ్లీ ఎంఎల్ఏల సంఖ్యాబలం రీత్యా ఏపీలో మూడు సీట్లుకు జరగనున్న ఎన్నికల్లో గెలిచే అవకాశాలు వైకాంగ్రెస్ పార్టీకి వున్నా,టీడీపీ కుడా అభ్యర్దిని నిలిపేదిశలో ఆలోచన చేస్తోంది.గత ఏడాది ఎంఎల్‌సీ ఎన్నికల్లో మాదిరిగా చివరి క్షణంలో ఛాన్స్ దొరుకుతుందనే ఆశాభావంతో ఆ పార్టీ ఉంది.టీడీపీ నుంచి బిజెపిలోకి మారిన సీఎం రమేష్, కనకమేడల రవీంద్ర కుమార్, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పదవి కాలంలో ఏప్రిల్‌లో ముగియనుంది.ఈ మూడింటికి మూడును దక్కించుకోవాలని వైకాంగ్రెస్‌పార్టీ అత్యంత వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది.నలుగురు వైకాంగ్రెస్ రెబుల్స్, మరో నలుగురు టీడీపీ రెబుల్స్ అనర్హత పిటిషన్లు ఈ రోజు స్పీకరు విచారణ జరిపారు.వీరి విషయంలో స్పీకరు నిర్ణయాన్ని బట్టి సంఖ్యాబలం విషయంలో మార్పులు వస్తాయి.ఒక్క రాజ్యసభ సీటు గెలవాలంటే దాదాపు 44 మంది ఎంఎల్ఏల మద్దతు ఉండాలన్నారు.ఈ లెక్క ప్రకారం మూడు వైకాంగ్రెస్ ఖాతాలోనే పడతాయి. టీడీపీ పోటీ పెడితే ఆ పార్టీ అభ్యర్దికి వైకాంగ్రెస్ అసంతృప్తి ఎంఎల్ఏలు ఎవరైనా మద్దతిస్తే ఫలితాలు తారుమారు అవుతాయి.ఎంఎల్‌సీ ఎన్నికల అనుభవంతో వైకాంగ్రెస్ పకబ్బందిగా ఉందంటున్నారు. పాయకరావుపేట ఎంఎల్ఏ గొల్లబాబు రావు, చిత్తూరు ఎంఎల్ఏ అరణి శ్రీనివాస రావు,వైవీ సుబ్బారెడ్డి పేర్లును రాజ్యసభ అభ్యర్దులుగా ఖరారు చేసిందంటున్నారు. టీడీపీ తమకు వైకాంగ్రెస్‌నుంచి 50మంది టచ్‌లో ఉన్నారంటున్నారు.

సార్వత్రిక ఎన్నికలకు ముందు రాజ్యసభ ఎన్నికల్లో ప్రయోగం చేసి దెబ్బతినడం ఎందకని, ఇది ప్రజల్లో మరోకవిధమైన సందేశాన్ని ఇస్తుందని టీడీపీ సీనియర్స్ వ్యాఖ్యానిస్తున్నట్లు సమాచారం.



అంజంజి వినాయకు ఆలయం వద్ద సంకట హార చతుర్థశి పూజలో పాల్గొన్న చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు

# శివయ్య సన్నిధిలో సంకటహార చతుర్దశి హోమాలు

**శ్రీకాళహస్తి,జనవరి 29 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తీశ్వరాలయానికి సోమవారం భక్తుల తాకిడి ఓ మోస్తరుగా ఉంది. ఈ నేపథ్యంలో సంకటహార చతుర్థశి సందర్భంగా ఆలయంలోని అంజంజి వినాయక ఆలయం వద్ద విశేష పూజలు, అభిషేకాలు, హోమాలు నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలోని అంజంజి వినాయక ఆలయం మహిమాన్విత మైనది. ఈ ఆలయం మోక్షగోపురానికి పక్కనే వెలసి ఉంది. ఇక్కడ పూజలు నిర్వహిస్తే తమ కోరికలు నెరవేరుతాయనే నమ్మకం ఉంది. ఈ నేపథ్యంలో సోమవారం సంకట హార చతుర్థశి సందర్భంగా చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా పాల్గొనగా శాస్త్రోక్తంగా కలశ స్థాపన కార్యక్రమాలను ఆలయానికి చెందిన పూజారి ఎస్ ఎం కె శ్రీనివాసులు గురుకుల్ సారథ్యంలో గావించారు. తరువాత వందలాది లీటర్ల పాలతో వినాయక విగ్రహానికి పూజలు నిర్వహించారు. అలాగే హోమగుండం ఏర్పాటు చేసి వేదపండితులు వేద మంత్రాలను పఠిస్తుండగా హోమాలు నిర్వహించారు.ఈ ఆర్జిత సేవలో పట్టణ వాసులు పాల్గొని తమ మొక్కులను తీర్చుకున్నారు.తరువాత పూర్ణాహుతి జరిపించారు.ఏర్పాట్లను డెప్యూటీ ఇఓ వెంకటసుబ్బయ్య, ఎసి మల్లికార్జున్ ప్రసాద్ పూజలను ప్రధానర్చకులు కరుణాకర్ గురుకుల్, అలయ పొరోహితులు అర్ధగిరిశర్మ, చరణ్‌శర్మ, రాఖీశర్మ, శ్రీనివాసులు గురుకుల్ నిర్వహించగా ఏర్పాట్లును సూపరింటెండెంట్ నాగభూషణం, టెంపుల్ ఇన్స్ పెక్టర్‌హరి యాదవ్,సుదర్శనం,రెడ్డి రాజా, నాగరాజు, సుదర్శనం నాయుడు, వేదపండితులు హేమంత కుమార్, పరిచారకులు గోవిందస్వామి పర్యవేక్షించారు.ఆలయాధికారులు, భక్తులు పాల్గొని స్వామి కృపా కటాక్షాలను అందుకున్నారు.

emptv file:Layout 1 1/1/02 6:41 AM Page 1



# పిల్లల రిపోర్ట్ కార్డ్..మీ విజిటింగ్ కార్డ్ కాదు



## 'పరీక్షా పే చర్చ'లో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, జనవరి 29:** పరీక్షల ముందు విద్యార్థుల్లో ఒత్తిడి పోగొట్టేందుకు ప్రధాని మోడీ సోమవారం 'పరీక్షా పే చర్చ' కార్యక్రమం నిర్వహించారు. ఢిల్లీలోని భారత మండపంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా పిల్లలకు ప్రధాని పలు సలహాలు, సూచనలిచ్చారు.

పరీక్షల సమయంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులపై ఒత్తిడి పెంచకూడదన్నారు. 'మీ పిల్లలను మరొకరితో పోల్చ కూడదు. అది వారి భవిష్యత్తుకు హాని కలిగిస్తుంది. ఇతర పిల్లలను పోలుస్తూ తల్లిదండ్రులు, టీచర్లు, బంధువులు ఇలా ప్రతి ఒక్కరి నుంచి వచ్చే రన్నింగ్ కామెంట్రీతో విద్యార్థులు ప్రతికూల ఆలోచనల్లోకి వెళ్తారు. అది వారి మానసిక ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. కొంతమంది తల్లిదండ్రులు వారి పిల్లల ప్రోగ్రెస్ రిపోర్టును తమ సొంత విజిటింగ్ కార్డుగా భావిస్తారు. ఎవరినైనా కలిసినప్పుడు లేదా ఎక్కడికైనా వెళ్లినప్పుడు వారి పిల్లల గురించి గొప్పగా చెబుతారు. అది కరెక్ట్ కాదు' అని తల్లిదండ్రులకు ప్రధాని సూచించారు. 'ఉపాధ్యాయులు తమ పనిని కేవలం ఉద్యోగంగా భావించకూడదు. విద్యార్థుల జీవితాలను బలోపేతం చేసే సాధనంగా మార్చుకోవాలి' అని ఉపాధ్యాయులకు ప్రధాని సూచించారు. 'పోటీ, సవాళ్లు మన జీవితంలో ఎంతో ప్రేరణ కలిగిస్తాయి. కానీ అవి ఆరోగ్యకరంగా ఉండాలి. ఏ విషయంలోనూ పక్క వాళ్లతో పోటీ పడొద్దు. మీతో మీరే పోటీపడండి' అని విద్యార్థులకు తెలిపారు.

'విద్యార్థులు మన దేశ భవిష్యత్తును నిర్మిస్తారు. ఇప్పటి పిల్లల్లో సృజనాత్మకత ఎక్కువగా ఉంది. అందువల్ల ఈ ప్రోగ్రామ్ నాక్కూడా పరీక్ష లాంటిదే' అని మోడీ వ్యాఖ్యానించారు. గత కొన్నేళ్లుగా ప్రధాని మోడీ ఈ 'పరీక్షా పే చర్చ' కార్యక్రమం నిర్వహిస్తున్నారు. కొవిడ్ కారణంగా నాలుగో ఎడిషన్‌ను ఆన్‌లైన్‌లో నిర్వహించారు. యేటా ఈ ప్రోగ్రామ్‌కు విద్యార్థులు, ఒక టీచర్‌తో పాటు కళా ఉత్సవ్ విజేతలు హాజరయ్యారు.



## ఎవరెస్టు ఎక్కిన రెండేళ్ల చిన్నోడు

**న్యూఢిల్లీ, జనవరి 29:** మాటలు నేర్చుకునే వయసులో బ్రిటీష్‌కు చెందిన రెండేళ్ల బుడ్డోడు టాట్ కార్టర్ అందరినీ ఆశ్చర్యపరిచే పనిచేశాడు. ప్రపంచంలోనే అత్యంత పిన్న వయస్కుడైన పర్వతారోహకునిగా టైటిల్‌ను దక్కించుకుని అందరి దృష్టిని తనవైపు తిప్పుకున్నాడు. ఎవరెస్ట్ బేస్ క్యాంప్‌ను చేరుకున్న అతి పిన్న వయస్కునిగా టాట్ కార్టర్ నిలిచాడు. గతంలో చెక్ రిపబ్లిక్‌కు చెందిన నాలుగేళ్ల చిన్నారి ఎవరెస్ట్ బేస్ క్యాంపుకు చేరుకుని అందరినీ ఆశ్చర్యపరిచింది. తాజాగా టాట్ కార్టర్ సాధించిన విజయంపై అతని తల్లిదండ్రులు సంతోషంలో మునిగితేలుతున్నాడు. ఈ ఘనత సాధించేందుకు టాట్ కార్టర్‌కు శ్వాస సంబంధిత శిక్షణ అందించామన్నారు. దీనికి తోడు టాటన కార్టర్‌కు ఎవరెస్టు అధిరోహణ సమయంలో ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు అందించామన్నారు. టాట్ కార్టర్ తన తల్లిదండ్రులతో పాటు ఎవరెస్ట్ బేస్ కాÿ్యప్‌కు చేరుకున్నాడు. ఈ సందర్భంగా టాట్ కార్టర్ తండ్రి ఒక ప్రకటనలో తమ కుటుంబం యేడాదిగా ఆసియా పర్యటనలో ఉన్నదని, తన కుమారుడు టాట్ కార్టర్ 2023, అక్టోబరు 25న తమతో పాటు ఎవరెస్టును అధిరోహించాడని తెలిపారు. తాను స్కాట్లాండ్‌లోని గ్లాస్గో నగరంలో నివాసముంటున్నానని, ఓ ప్రైవేట్ కంపెనీలో సేల్స్ మేనేజర్‌గా పనిచేస్తున్నానని ఆయన తెలిపాడు. తాము శ్రీలంక, నేపాల్, మాల్దీవులతో సహా అనేక దేశాలను సందర్శించామని, ఎప్పటికప్పుడు వైద్య నిపుణుల సూచనలు, సలహాలు తీసుకుంటూ ముందుకు సాగుతున్నామని తెలిపారు.

## ఇడి ఎదుట హాజరైన లాలూప్రసాద్

**పాట్నా, జనవరి 29:** ల్యాండ్ ఫర్ జాబ్ స్కామ్ కేసులో రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్జేడీ) అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ సోమవారం ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఇడి) ముందు హాజరయ్యారు. సోమవారం ఉదయం 11 గంటలకు ఆయన ఇడి కార్యాలయానికి చేరుకున్నారు. సోమవారం ఉదయం 11:30 గంటలకు విచారణ ప్రారంభమైంది. ఈ కేసులో నిందితులుగా ఉన్న మిసా భారతి, ఆయనకుమార్తెకూడా ఇడి కార్యాలయానికి వచ్చారు. పెద్ద సంఖ్యలో ఆర్జేడీ కార్యకర్తలు కూడా ఇడి కార్యాలయం వెలుపల గుమిగూడారు. కార్యాలయం బయట బైఠాయించి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలుచేశారు. జనవరి 19న లాలూయాదవ్ ఆయన కుమారుడు తేజస్వి యాదవ్‌లకు ఇడి సమన్లు జారీచేసింది. పాట్నాలోని లాలూ యాదవ్ భార్య రబ్రీ దేవి నివాసానికి ఇడి నోటీసును అందచేసింది. జనవరి 29, 30 తేదీల్లో తమ ఎదుట హాజరుకావాలని కోరింది. ఇడి చర్యను ఆర్జేడీ నాయకత్వం విమర్శించింది. ప్రతిపక్షాలకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం ఏజెన్సీలను ఉపయోగిస్తోందని ఆరోపించారు. 'ఇది కొత్త విషయం కాదు, తమతో సహకరించని పార్టీలకు కేంద్రం ఇడి సమన్లను పంపిస్తుంది. ఎక్కడికి వెళ్లైనా ఇడికి సహకరించి, వారి ప్రశ్నలకు సమాధానాలు ఇస్తున్నాం' అని మిసా భారతి తెలిపారు.

## మూడో ప్రపంచయుద్ధం అంచున ఉన్నాం: ట్రంప్

**వాషింగ్టన్, జనవరి 29:** జోర్డాన్‌లోని తమ దేశ సైనిక స్థావరంపై డ్రోన్ దాడుల్లో ముగ్గురు సైనికులు ప్రాణాలు కోల్పోవడాన్ని అమెరికా తీవ్రంగా పరిగణించింది. వీటిని దీటుగా స్పందిస్తామని అధ్యక్షుడు జో బైడెన్ ఇప్పటికే హెచ్చరించారు. ఈ పరిణామాలపై స్పందించిన మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, అగ్రరాజ్యానికి ఇదో భయంకరమైన రోజు అన్నారు. బైడెన్ విదేశీ విధానంపై తీవ్ర విమర్శలు గుప్పించిన ఆయన, అమెరికా బలహీనంగా మారిపోయిందని విమర్శించారు. మనం మూడో ప్రపంచ యుద్ధం అంచున ఉన్నామని హెచ్చరించారు. తాను అధ్యక్షుడిగా ఉంటే ఇటువంటి ఘటనలు చోటుచేసుకునేవి కాదన్నారు. 'బైడెన్ ప్రభుత్వ బలహీనత కారణంగా ఈ విషాదం చోటు చేసుకుంది. నేను అధ్యక్షుడిగా ఉంటే ఇటువంటిది సంభవించే అవకాశమే లేకపోయేది. ఉక్రెయిన్ యుద్ధం కూడా



జరిగేది కాదు. ప్రపంచవ్యాప్తంగా శాంతి నెలకొనేది. దీనికి విరుద్ధంగా ప్రస్తుతం మనం మూడో ప్రపంచ యుద్ధం అంచున ఉన్నాం' అని సొంత సామాజిక మాధ్యమం 'ట్రూత్'లో డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. తాను పదవి నుంచి దిగిపోయే సమయానికి ఇరాన్ చాలా బలహీనంగా ఉండేదన్నారు. కానీ బైడెన్ వచ్చిన తర్వాత ఆ దేశానికి వేలకోట్లడాలర్లు వెళ్తున్నాయని, తద్వారా మధ్యప్రాచ్యంలో రక్తపాతానికి కారణమవుతోందని ఆరోపించారు. ట్రంప్ చేసిన వ్యాఖ్యలను బైడెన్ ప్రభుత్వం తిప్పికొట్టింది. జాతీయ భద్రతను రాజకీయం చేయాలని ప్రయత్నిస్తోన్న వారి మాటలు అశాస్త్రీయంగా ఉన్నాయని పేర్కొంది. అంతేకాకుండా ఇటువంటివి దేశ భద్రతకు హానికరమని పేర్కొంది. ఇదిలా ఉండగా, సిరియా సరిహద్దులోని ఈశాన్య జోర్డాన్‌లో ఉన్న అమెరికా సైనిక స్థావరంపై డ్రోన్ దాడి జరిగింది. ఆ ఘటనల్లో ముగ్గురు సైనికులు ప్రాణాలు కోల్పోగా, 34 మంది గాయపడ్డారు. వీరిలో ఎనిమిది మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. ఇరాన్ మద్దతున్న మిలిటెంట్ గ్రూపులు ఈ దాడికి పాల్పడినట్లు అమెరికా భావిస్తోంది. వీటిని ఖండించిన ఇరాన్, ఇందులో తమ ప్రమేయం లేదని తెలిపింది.

## లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేయడంలేదు

### మాజీ సిఎం ఎం దిగ్విజయ్‌సింగ్

**రాజ్‌ఘర్(ఎంపి), జనవరి 29:** మధ్యప్రదేశ్ కాంగ్రెస్ వృద్ధనేత మాజీముఖ్యమంత్రి దిగ్విజయ్ సింగ్ తాను వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేయడం లేదని ప్రకటించారు. తాను ఇప్పటికే రాజ్యసభ సభ్యుడిని అని అందువల్ల తాను తిరిగి లోక్‌సభకు పోటీచేసే ప్రసక్తిరాద న్నారు. మరో రెండేళ్లపాటు తన పదవీకాలం ఉందని అందువల్ల లోక్‌సభకు పోటీచేయనని రాజ్‌ఘర్ జిల్లాలోని కిల్చిపూర్‌ప్రాంతంలో ఆయన మీడియాకు చెప్పారు. 2019లో భోపాల్‌స్థానం నుంచి ఆయన పోటీచేసారు. అయితే బిజెపికి చెందిన ప్రగ్యాసింగ్ టాకూర్ చేతిలో 3.65 లక్షల ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. రాజ్‌ఘర్ లోక్‌సభ స్థానం దిగ్విజయ్‌సింగ్ స్వస్థలంలోనిదే కావడం గమానర్హం. గుణ జిల్లాలోని రాఘోఘర్ అసెంబ్లీస్థానంనుంచే ఆయన పోటీచేసేవారు. ఈ అసెంబ్లీ సెగ్మెంట్ రాజ్‌ఘర్ పార్లమెంటరీ స్థానంపరిధిలో ఉంది. రాజఘర్‌లోక్‌సభ నియోజక వర్గానికి సంబంధించి పార్టీ హైకమాండ్ నిర్ణయిస్తుందని దిగ్విజయ్ వెల్లడించారు. మధ్యప్రదేశ్‌లోమొత్తం 29 లోక్‌షభ స్థానాలున్నాయి. బిజెపి వీటిలో 28 స్థానాల్లో కొనసాగుతుంటే కాంగ్రెస్ పార్టీ ఒకే ఒక్కస్థానంలో గెలిచింది.

## జార్ఖండ్ సిఎం ఆచూకీ తెలియడంలేదు: ఇడి

**న్యూఢిల్లీ, జనవరి 29:** జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్‌సొరెన్ ఆచూకీ తెలియడంలేదని ఇడి అధికారులుప్రకటించారు. ఇడి అధికారుల బృందం సోమవారంఉదయం జార్ఖండ్ సిఎం హేమంత్‌సొరెన్ నివాసానికి వెళ్లారు. అయితే ఆయన తన నివాసంలో అందుబాటులో లేరు. ఇప్పటివరకూ తొమ్మిది సార్లు సమన్లుజారీచేసిన ఇడి అధికారులు ఇక ఆయన ఆచూకీ తెలియడం లేదని ప్రకటించారు.

అర్థరాత్రి వేళలోనే ఆయన తన నివాసం నుంచి బయటికి వెళ్లిపోయారని, ఆయన ఎక్కడ ఉన్నదీ నిర్దిష్టమైన ప్రాంతం తెలి యడంలేదని, అయితే దర్యాప్తు కొనసాగుతోం దని ఇడి అధికారులు వెల్లడించారు. భూకుంభ కోణానికి సంబందించి దర్యాప్తుచేస్తున్న ఇడి అధి.కారులు సొరెన్ ఢిల్లీ నివాసంలో కూడా తనిఖీలు చేసారు. అక్కడ కూడా ఆయన ఆచూకీ తెలియ డంలేదని తేలింది. సొరెన్ ఈడీ అధికారులు జారీచేసిన సమన్లను తొమ్మిదిసార్లు తప్పించు కున్నారు. ఈసారి జనవరి 29 లేదా 31వ తేదీ అందుబాటులో ఉండేదీ లేనిదీ తెలియజేయాలని ఇడి ప్రకటించింది. ఈసారి ఇక విచారణకు రాకుంటే ఆయన అరెస్టు తప్పదనే దర్యాప్తు వర్గాలు చెపుతున్నాయి. జనవరి 31వ తేదీ తనను ప్రశ్నించవచ్చని సొరెన్ తన సమ్మతిని తెలియజేసారు. ఆరోజు దర్యాప్తు అధికారుల ముందుకు వస్తానని చెప్పారని సిఎంఒ కార్యాలయం చెపుతోంది. ఈలోపు సొరెన్ తనకు ఉన్న అన్ని లీగల్ మార్గాలను అన్వేషిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే ఢిల్లీలో ఒక సీనియర్ న్యాయవాదినికలుసుకున్నట్లు తెలుస్తోంది. ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఆయన కోర్టు నుంచి ఉత్తర్వులు తీసుకోనున్నట్లు తెలుస్తోంది. సొరెన్ హాజరుకానివక్షంలో ఇడి ఆయన వాంగ్మూలం నమోదుచేయలేదు. ఆ తర్వాత ఏడుగురు ఇడి అధికారులు జార్ఖండ్ భవన్‌కువెళ్లి సొరెన్ ఆచూకీకోసం వాకబుచేసారు.

విశ్వసనీయ సమాచారం ప్రకారం సొరెన్ ఒంటి గంటకు బయలుదేరి తిరిగి రాత్రి మళ్లీ 8.30 గంటలకు వచ్చినట్లు తెలుస్తోంది. నలుగురు ఇడి అధికారులు ఇప్పటికేసొరెన్‌నివాసంలో ఉన్నారు. ఆయన డ్రైవర్‌నుకూడా ప్రశ్నించారు. ఈనెల 20వ తేదీనే ఈడీ అధికారులు మొదటిసారి సొరెన్ విచారణ నివేదికను నమోదుచేసారకు. రాంచిలోని అధికారిక నివాసంలోనే ఆయన నుంచి విచారణ నివేదిక తీసుకున్నారు. మనీలాండరింగ్ నిరోధక చట్టంకింద ఆయన్ను ఈడీ విచారణచేస్తోంది. మొదటిసారి ఇడి అధికారులు ఏడు గంటలపాటు ఆయనపై ప్రశ్నల వర్షం కురిపించారు. ఇప్పటికే కోర్టును ఆశ్రయించిన సొరెన్‌కు జార్ఖండ్ హైకోర్టు ఆయన దాఖలుచేసిన పిటిషన్‌ను డిస్మిస్‌చేసింది. సొరెన్ ప్రెస్ సలహాదారు నివాసంపై ఈడీ అధికారులు దాడులుచేసారు. మరో మాజీ ఎమ్మెల్యే ఇంటిని కూడా సోదాచేసారు. 2022 నుంచి ఈడీ అధికారులు వందకోట్ల విలువైన భూకుంభకోణంపై దర్యాప్తుచేస్తున్నారు. అక్రమ మైనింగ్ ద్వారా సొరెన్ వందకోట్లమేర ఆర్జనచేసారన్నది అభియోగం. ఈకేసులో ఇప్పటివరకూ ఇడి 14 మందిని అరెస్టుచేసింది.

## మాల్దీవుల అధ్యక్షుడి పదవీచ్యుతికి కసరత్తులు

**మాలే,జనవరి 29:** చైనాకు అనుకూలంగా వ్యవహరిస్తున్న మాల్దీవుల అధ్యక్షుడు మహమ్మద్ మొయిజ్జును పదవీచ్యుతుణ్ని చేసేందుకు ప్రతిపక్షం బలంగా ప్రయత్నిస్తోంది. మాల్దీవియన్ డెమొక్రటిక్‌పార్టీకి పార్లమెంటులో మెజార్టీ ఉంది. ఈమేరకు సంతకాలసేకరణ ఇప్పటికే ప్రారంభించింది. అభిశంసన తీర్మానంప్రవేశ పెట్టేందుకు ఎండిపి గట్టిపట్టుదలతో ఉంది. మొయిజ్జు తనకు తానుగా ఏకపక్షంగా చైనా సానుకూలపోకడలుఅనుసరిస్తున్నారని, మాలేలో లంగరువేసేందుకు చైనా నిఘా నౌకకు అనుమతించడంపై ప్రతిపక్షం మండిపడుతోంది. ఇప్పటికే పార్లమెంటులో ఎంపిలు బాహాబాహీకి దిగి పిడిగుద్దులు కురిపించుకున్నారు. ఆ తర్వాతనే ప్రతిపక్షం పదవీచ్యుతి కార్యాచరణకు దిగివచ్చింది. పార్లమెంటు ఆమోదంక ఓసం ఇందుకు సంబంధించి ఆదివారం జరగాల్సి ఉండగా ప్రభుత్వ ఎంపిలమధ్యనే హింసాత్మక ఘర్షణ ప్రారంబం అయింది. పిపిఎం, పిఎన్‌సి పార్టీల మధ్యనే భారీఎ త్తున ఘర్షణ చెలరేగిన సంగతి తెలిసిందే. గడచిన కొన్ని వారాలుగా అధ్యక్షుడు మొయిజ్జు భారత్‌వ్యతిరేక వైఖరిని అనుసరిస్తున్నారు. దీనితో అంతర్గతంగానే ఆయనకు బలమైన నిరసన ఎదురయింది. ప్రధాని నరేంద్ర మోడీ లక్షద్వీప్ పర్యటనపై ఆదేశ ఎంపిలు, మంత్రులుచేసిన వ్యాఖ్యలతో దౌత్యబంధాలు కూడా బెడిసికొట్టాయి. ముగ్గురు మంత్రులు అభ్యంతరకర వ్యాఖ్యలుచేసి పదవులుపోగొట్టుకున్నారు.

దీనికితోడు అధ్యక్షుడు మొయిజ్జు కూడా ద్వీపంలో ఉన్న భారత సేనలు వెంటనే ఉపసంహరింప చేయాలని, మార్చి మధ్యస్తం కల్లాదిగిపోకపోతే అందుకు సంబంధించిన చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. 80 దళాలకుపైగా భారత్ సైన్యం మాలేలో మొహరించింది. గతకొన్నేళ్లుగా ఇక్కడే కొనసాగుతున్నప్పటికీ మొయిజ్జు అనుసరిస్తున్న చైనా సానుకూలధోరణులవల్ల భారత దళాలను ఉపసంహరింపచేయాలని నిర్ణయించారు. దీనిపై మాలేలోని ప్రతిపక్షాలు తీవ్ర నిరసన వ్యక్తంచేసాయి.

## అదే జరిగితే.. మూడో ప్రపంచ యుద్ధమే: జెలెన్‌స్కీ

**బెర్లిన్, జనవరి 29:** రష్యాతో జరుగుతున్న ఘర్షణ మూడో ప్రపంచ యుద్ధానికి దారితీసే ప్రమాదం ఉందని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ హెచ్చరించారు. అమెరికాసహా అనేక దేశాలు తమకు మద్దతుగా నిలుస్తున్న నేప థ్యంలో ఏమైనా జరగొచ్చని వ్యాఖ్యానించారు. ఈ విషయం జర్మనీ ఛాన్స్‌లర్ ఒలాఫ్ షోల్జ్‌కు కూడా తెలుసని పేర్కొన్నారు.

ఒకవేళ నాటో కూటమిలోని సభ్య దేశంపై రష్యా దాడి చేస్తే, అది మరో ప్రపంచ యుద్ధానికి నాందిగానే భావించాల్సి ఉంటుందన్నారు. జర్మనీ పర్యట నలో ఉన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. బెర్లిన్ నుంచి టారస్ క్రూజ్ క్షిపణులు అందకపో వడంపై తాను పెద్దగా నిరాశ చెందలేదని జెలెన్‌స్కీ అన్నారు.

## సాహసం మిగిల్చిన విషాదం

**బ్యాంకాంక్, జనవరి 29:** సమయానికి పారాచూట్ తెరుచుకోకపోవడంతో ఓ స్కైడైవర్ ప్రాణాలు కోల్పోయారు. థాయ్‌లాండ్‌లోని పట్టాయా ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగింది. స్థానిక మీడియా కథనాల ప్రకారం, బ్రిటన్‌లోని కేంబ్రిడ్జ్‌షైర్‌కు చెందిన నాథీ ఒడిన్సన్ (33) స్కైడైవింగ్ చేసేందుకు శనివారం పట్టాయాలోని ఓ రిసార్టుకువచ్చాడు. తనస్టంట్‌కోసం ముందస్తు అనుమతి తీసుకోలేదు. కిందనుంచిఅతడి స్నేహితుడు విడియో తీస్తుండగా ఓ భవనం 29వ అంతస్తు నుంచిదూకాడు. కానీసమయానికి పారాచూట్ తెరుచుకోలేదు. దాంతో అతడు వేగంగా ఓ చెట్టును తాకి, నేలపై పడిఅక్కడిక్కడే ప్రాణాలు కోల్పోయాడని వైద్యులు నిర్ధారించారు.

## చిన్నారులపై లైంగిక హింసకేసులు 96% పెరుగుదల

**న్యూఢిల్లీ, జనవరి 29:** దేశంలో చిన్నారులపై లైంగిక హింస కేసులు భారీగా పెరుగుతున్నాయి. 2016 నుంచి 2022 వరకూ ఉన్న గణాంకాలనుచూస్తే 96శాతం కేసులు పెరిగినట్లు జాతీయ క్రైమ్ రికార్డుల బ్యూరో వెల్లడించింది. బాలలహక్కులపై అవగాహనపెరగాల్సి ఉందని, బాలల హక్కులసంస్థ ఎన్జీఓ క్రైం ప్రతినిధి సుబేందు భట్టాచార్జీ మాట్లాడుతూ ఇందుకు సంబంధించి ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని అన్నారు.

ఆన్‌లైన్ పోర్టళ్లు, పటిష్టమైన హెల్ప్‌లైన్లను ఏర్పాటుచేసి వెంటనే ఫిర్యాదులు అందేటట్లు అవగాహన పెంచాలని ఈకేసుల విచారణకు ప్రత్యేక ఏజెన్సీలను నియ మించాల్సిన అవసరం ఎంతో ఉందని భట్టాచార్జీ తెలిపారు. 2016 నుంచి క్రై సంస్థ నిర్వహించిన సర్వేప్రకారం చూస్తే కేసులు భారీగాపెరిగాయి. 2021-2022 సంవత్సరాల్లోకూడా 6.9శాతం



కేసులుపెరిగాయి. ఐపిసి, ఇతర స్థానిక చట్టాల ప్రకారంచూస్తే మొత్తంగా ఐదేళ్ల కాలంలో 96.8 శాతం కేసులు పెరిగినట్లు తేలింది. 2022లో 38,911 కేసులు నమోదయ్యాయి. 2021లో 36,381 కేసులు నమోదు అయినట్లు తేలింది. అదే 2020లో 30,705 కేసులు, 2019లో 31,132 కేసులు, 2018లో 30,917 కేసులు చొప్పున చిన్నారులపై లైంగిక దాడుల కేసులు నమోదయ్యాయి. 2017లో 27,616 కేసులు నమోదుకాగా 2016లో 19,765 కేసులు నమోదయినట్లు ఎన్సీఆర్బీ గణాంకాలు చెపుతున్నాయి. గతంకంటే ఈనేరాలపై అవగాహన పెరిగిందని,ఫిర్యాదుల సంఖ్యపెరిగిందంటే బాధితుల్లో అవగాహన పెరుగుతున్నట్లు భావించాలని భట్టాచార్జీ అన్నారు.

అయితే హైప్రొఫైల్ కేసుల విచారణలో పౌరసంఘాలు, వివిధ మతా లకు చెందిన సంఘాలను కూడా భాగస్వాము లను చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఫిర్యా దులు చేస్తే సమాజంలో పరువు పోతుందన్న భావననుంచి మరింతగా బయటకు రావాల్సి ఉంటుందని, అలాగే కులపంచాయతీలతో పరిష్కారాలను పక్కనపెట్టాలని, అటువంటి వాటిపై కఠిన శిక్షలు వేయాల్సి ఉంటుందన్నారు. ఐపిసితో పాటుప్రత్యేక చట్టాలు పోక్సో వంటి చట్టాలపైనా అవగాహన మరింతపెంచాలన్నారు.

# యేడాదినుంచే నితీష్ ఘర్‌వాపసీకి బిజెపి ఎత్తులు!



**పాట్నా, జనవరి 29:** బీహార్‌ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ మళ్లీఎన్డీయేలోకి తెచ్చేందుకు ఏడాది క్రితంనుంచే మిషన్ బీహార్ 2024 ప్రారంభించినట్లు తెలుస్తోంది. ఎన్డీయే పరిధిలోకి వచ్చేందుకు అనువైన వాతావరణం సృష్టించడానికి బిజెపికి ఏడాదికాలం పట్టింది. సరిగ్గా మరో వారం రోజులకు ప్రధానిమోడీ బీహార్‌లో భారీ ఎన్నికల ర్యాలీలో పాల్గొంటున్న సందర్భంలో ఆకస్మాత్తుగా ప్రభుత్వం మారింది. మళ్లీ నితీష్‌కుమారే పాలనపగ్గాలు చేపట్టడం, బిజెపి చెందిన ఇద్దరికి డిప్యూటి సిఎంలుగా పదవులు లభించడంన చకచకా జరిగిపోయాయి.

బిజెపి వర్గాలకథనం ప్రకారం నితీష్‌కు అత్యంత విధేయుడుగా ఉన్న సంజయ్‌ఝా ఏడాదిగా సంప్రదింపులు జరుపుతున్నట్లు తేలింది. ఈ ప్రణాళిక వర్కౌట్ కావడానికి సుమారు 45రోజులు పట్టింది. బిజెపి కేంద్రనాయకత్వం గ్రీన్‌సిగ్నల్ ఇవ్వగానే ఇక పావులు చకచకా కదిలాయి. మిషన్ బీహార్‌ను ఐదునెలల కాలంలోనే అమలుచేసారు.

వాస్తవానికి నితీష్‌కుమార్ ఎన్డీయేను రాష్ట్రంలో ఎడారిచేసారు. నితీష్‌పైనా, ఆర్జేడి చీఫ్ లాలూ ప్రసాద్‌పైనా ఎన్డీయే సంధించిన ఆరోపణాస్త్రాలతో నితీష్‌కూడా చకచకా పావులు కదిపి ఆర్జేడితో చేతులు కలిపి ప్రభుత్వం ఏర్పాటు చేసారు.బీహార్‌లోముఖ్యంగా ఉన్న ఆర్థికంగా వెనుకబడిన వర్గాల ఓటుబ్యాంకు తూట్లుపడుతున్నదని గ్రహించిన బిజెపి వెనువెంటనే చికిత్సాకార్యాచరణ చేపట్టి ముందుగా నితీష్‌కే గేలం వేసింది. దీనికితోడు ఐడియా కూటమిలో కూడా ఆయనకు ఛీఫ్ పదవి ఇవ్వకపోవడం, ప్రధాని అభ్యర్థిగాప్రకటించకపోవడం వంటివి నితీష్‌కు సుతరాము నచ్చలేదు. ఇదే అదునుగా బిజెపి పావులు కదిపింది. జెడియు నాయకులతో సంప్రదింపుల వేగం పెంచింది. ఇందులో భాగంగానే ఈశాన్యరాష్ట్రాల అభివృద్ధిమండలి సమావేశం పాట్నాలో నిర్వహిస్తే అమిత్‌షా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి నితీష్‌కూడా హాజరయ్యారు. ఇక అప్పటినుంచి కసరత్తులు మరింత వేగవంతం అయ్యాయి. రాష్ట్రంలో 36 శాతం ఉన్న ఇబిసి ఓటుబ్యాంకుపై నితీష్‌కుమార్‌కు మంచి పట్టు ఉంది. లోక్‌సభ ఎన్నికలకు ఈ ఓటుబ్యాంకు ఎంతో అవసరమని గుర్తించిన బిజెపి ముందుగా బీహార్ సిఎంనే టార్గెట్‌చేసింది. అన్ని చర్చలు సమగ్రంగా ముగిసిన తర్వాత వచ్చేనెల 4వ తేదీ పశ్చిమ చంపారన్ జిల్లాలో ప్రధానినిర్వహించే ర్యాలీలో నితీష్ పాల్గొంటారు. ఈ మొత్తం తతంగం ఆర్జేడీ చీఫ్ లాలూప్రసాద్; మాజీ డిప్యూటీ తేజస్వియాదవ్‌లుపసిగట్టలేకపోయారు. జెడియు అధ్యక్షుడుగా రాజీవ్‌రంజన్‌సింగ్‌ను తప్పించి నితీష్‌కుమార్ పదవిని చేపట్టినపుడే గుర్తించాల్సింది పోయి వారు మామూలేనని వదిలేసారు. ఇక మాజీ సీఎం కర్పూరి ఠాకూర్‌కు భారత రత్న ఇవ్వడంతో లాలూ కుటుంబానికి మొత్తం కథ అర్థం అయింది. నితీష్‌కుమార్ బహిరంగంగానే మోడీని ప్రశంసించి అభినందనలు కృతజ్ఞతలు తెలిపారు. ఆర్జేడీ నేతలుకూడావెంటనే స్పందించి నితీష్‌కుమార్ కాంగ్రెస్ చీఫ్ మల్లిఖార్జున్ ఖర్గేతో అంటకాగారు. ఆర్జేడీ పట్ల విముఖతను నితీష్ క్రమేపీ పెంచుతూ వచ్చారు. ఆర్జేడీ కోటాలోని ముగ్గురు మంత్రులను తొలగించారు. వీరిలో రామ చరితమానస్‌పై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన మంత్రి కూడా ఉన్నారు. ఇదే నితీష్‌కుమార్ ఎన్డీయేలోకి వచ్చేందుకు తొలి అంకంగా ఇండియా కూటమి భావిస్తోంది. వాస్తవానికి జనవరి 15వ తేదీనే రావాల్సి ఉన్నప్పటికీ వాయిదా పడుతూ వచ్చింది. తన నిర్ణయాన్ని ప్రత్యేక దూతద్వారా బిజెపికి చేరవేసారు. 2025లో అసెంబ్లీఎన్నికలనాటికి నితీష్‌కుమార్‌కు జాతీయ స్థాయి బాధ్యతలు అప్పగిస్తారని చెపుతున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో మాత్రం నరేంద్రమోడీతోకలిసి నితీష్‌కుమార్ ప్రచారంచేస్తారు. ఇప్పటికే ప్రచార ప్రణాళిక ఖరారుచేసారు.


**FINKURVE FINANCIAL SERVICES LIMITED**

Corporate Office : Trade World, D-Wing, 2nd Floor, 202, Kamala Mill Compound Lower Parel (W), Mumbai, Maharashtra - 400013

**PUBLIC NOTICE**

**Finkurve Financial Services LTD., through his facilitated partner Augmont Gold Tech Pvt. Ltd.,** వారి వద్ద తనఖా పెట్టిన బంగారు ఆభరణాల వేలం తేదీ : **05.02.2024** వ సమయం **10** గంటలకు **Augmont Gold For All, #22-10-18/3 , 1st floor Tatvarthi Vari Street , Opp. IDBI Bank, Bhimavaram- 534201 West Godavari (A.P)** వద్ద జరుగుతుంది అని ఇందుమూలంగా ప్రజలకు తెలియజేయుచున్నము. వివిధ ఖాతాదారులు తమ బకాయిలు చెల్లించడంలో. విఫలమైన కారణముగా వేలం జరుగుచున్నది. వేలం పాట నోటీసులు ఈ రుణగ్రహీతలకు కూడా జారీ చేయబడ్డాయి. గడువు తీరిన మరియు మార్జిన్ తక్కువ ఖాతల వివరాలు బ్రాంచ్ వారిగా క్రింద ఇవ్వబడినది.

**BHIMAVARAM FINCARE : BHIM-97607, BHIM-58651, BHIM-66335, BHIM-14653, BHIM-69352.**

**For More Details, Contact:**
**VEERA BHADRARAO, Mobile : 8106610946**

(Reserves the right to alter the number of accounts to be auctioned & / postpone / cancel the auction without any prior notice)

**FINKURVE FINANCIAL SERVICES LIMITED**

Corporate Office : Trade World, D-Wing, 2nd Floor, 202, Kamala Mill Compound Lower Parel (W), Mumbai, Maharashtra - 400013

**PUBLIC NOTICE**

**Finkurve Financial Services LTD., through his facilitated partner Augmont Gold Tech Pvt. Ltd.,** వారి వద్ద తనఖా పెట్టిన బంగారు ఆభరణాల వేలం తేదీ : **05.02.2024** వ సమయం **10** గంటలకు **Door No. 12-60-6, First Floor, Upstair Manikanta Jewellers, B.C Road, Gajuwaka, Visakhapatnam, Andhra Pradesh - 530026.** వద్ద జరుగుతుంది అని ఇందుమూలంగా ప్రజలకు తెలియజేయుచున్నము. వివిధ ఖాతాదారులు తమ బకాయిలు చెల్లించడంలో. విఫలమైన కారణముగా వేలం జరుగుచున్నది. వేలం పాట నోటీసులు ఈ రుణగ్రహీతలకు కూడా జారీ చేయబడ్డాయి. గడువు తీరిన మరియు మార్జిన్ తక్కువ ఖాతల వివరాలు బ్రాంచ్ వారిగా క్రింద ఇవ్వబడినది.

**DWARAKANAGAR VIZAG : DWAR-30514. MANDATPETA : MAND-30508, MAND-85518, MAND-02031, MAND-02283, MAND-62629, MAND-09301, MAND-73808, MAND-96752, MAND-18584, MAND-13069, MAND-19957, MAND-40272, MAND-76049, MAND-61549, MAND-04008, MAND-51060, MAND-54173, MAND-66083. NARASANNAPETA VIZAG : NARA-25826. RAJAHMUNDRY DOOR STEP : RAJA-16315. SRIKAKULAM VIZAG : SRIK-67314, SRIK-79274, SRIK-87720, SRIK-18762, SRIK-05345, SRIK-64474, SRIK-39250, SRIK-46443, SRIK-07058, SRIK-59982, SRIK-30326. VIZAG : VIZA-26301, VIZA-39571, VIZA-10900, VIZA-64954, VIZA-59878, VIZA-63140, VIZA-81941, VIZA-26456, VIZA-52358, VIZA-26087.**

**For More Details, Please Contact:**
**VEERA BHADRARAO, Mobile : 8106610946**

(Reserves the right to alter the number of accounts to be auctioned & / postpone / cancel the auction without any prior notice)

## జేసిఐ వైజాగ్ అచీవర్స్ ప్రెసిడెంట్‌గా దిలీప్ కుమార్

విశాఖపట్నం, జనవరి 29, ప్రభాతవార్త



జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషన్ (జేసిఐ) వైజాగ్ అచివర్స్ 2024 నూతన అధ్యక్షుడుగా దిలీప్‌కుమార్ నియమితులైయ్యారు నగరంలోని వివాన్ హోటల్లో ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి జేసిఐ జోన్ 4 జోనల్ ప్రెసిడెంట్ సురేష్‌గొంప, గౌరవ అతిధిగా ఎర్ర నాగేశ్వర రావు కీనోట్ స్పీకర్గా కె వి రావు, జోన్ 4 జోనల్ కోఆర్డినేటర్ ప్రేరణ ఆనంతరం ఈ ఏడాది జెసిఐ ఆధ్వర్యంలో చపట్టే పలు విషయాలపై దిలీప్‌కుమార్ మీడియాతో మాట్లాడారు ముఖ్యంగా ఏడాది పాటు జేసిఐ సభ్యుల ద్వారా సేకరించిన వస్త్రాలను పేదదవారికి పొంపిణీ చేయడం కాలేజీ విద్యార్థులకు ఆత్మరక్షణ కార్యక్రమం పేరిట ప్రతి కాలేజీలో 15రోజుల పాటు శిక్షణ అందించి సర్టిఫికేట్ అందిస్తామన్నారు. స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ఫర్‌యూత్ పేరిట కార్యక్రమాలలో పాటు స్మర్శ పేరిట గుడ్ టచ్ బాడ్ టచ్ పేరిట విద్యార్థులకు అవగాహన కల్పించేలా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అంతేకాకుండా షడ్రచులు పేరిట నేషనల్ ట్రైనర్సో విద్యార్థులకు వారు ఎంచుకున్న రంగాలపై ప్రత్యేక అవగాహన కార్య క్రమాలు కల్పిస్తామని బిబిఎ విద్యార్థుల కోసం ప్రత్యేక అవగాహనతో పాటు చిరు వ్యాపారులను ప్రోత్సహించేలా బిజినెస్ డైరక్టరిని ఏర్పాటు చేస్తామని వ్యాపర్ పేరిట నూతన ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు శిక్షణ అందిస్తామన్నారు ఈకార్యక్రమంలో పూర్వ అధ్యక్షులు ఉమా కోశాధికారి వంశీ, డాక్టర్ శీతాల్ మదన్ జోన్ ప్రెసిడెంట్ సాయి సుధీర్, రంజిత్ సాహ నాగభూషన్ భాస్కర్ లోకన్నాధన్ పలువురు సభ్యులు పాల్గొన్నారు.

## ఉత్తమ వైద్య సేవలకు అవార్డులు పొందిన డాక్టర్స్ నర్సులకి ఘన సన్మానం

**అగనంపూడి ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ**

అగనంపూడి, జనవరి 29, ప్రభాతవార్త



అగనంపూడి ఏరియా ఆసుపత్రి ఆవరణలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు దానబా అప్పలనాయుడు గొల్లగాని శ్రీను ఆధ్వర్యంలో రిపబ్లిక్ డేకి జిల్లా కలెక్టర్ చే అవార్డులు పొందిన సూపర్టెండెంట్ డాక్టర్ జె భారతి, హెడ్ నర్స్ జె రాజేశ్వర్‌కి 2023 సంవత్సరంలో అవార్డులు పొందిన ఆర్ ఎం ఓ డాక్టర పి ఉషా డాక్టర్ వైకేయం కృష్ణమూర్తి డాక్టర్‌వి ప్రమీల నర్సింగ్ సూపర్టెంట్ టి హేమలక్ష్మీకి ఘనంగా సన్మానం చేశారు. ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ జె భారతి మాట్లాడుతూ అగనంపూడి ఏరియా ఆసుపత్రిలో డాక్టర్స నర్సింగ్ స్టాఫ్ సిబ్బంది రోగులకు ఉత్తమసేవలు అందిస్తున్నందుకు అదేవిధంగా ఆసుపత్రి అభివృద్ధికి సమాయ సహకారాలు అందజేస్తున్న ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, సభ్యులు స్థానిక పెద్దలు సంపూర్ణ సమాయ సహకారాలు అందజేయడంతో ఆయుష్మాన్, బెస్ మెడికల్ సర్వీసెస్ అందజేస్తున్నందుకు అవార్డులు అందజేయడం జరిగిందని అన్నారు. ఇదే స్పూర్తితో ఆసుపత్రి అన్ని విభాగాల డాక్టర్లు వైద్యసిబ్బంది మరింత వైద్య సేలు రోగులకు అందజేయాలని కోరారు. ఇటువంటి సన్మానాలు మాకు మరింత ఉత్సాహం కలిగిస్తాయని కృతజ్ఞతలు తెలియజేశారు. ఏడిసి చైర్మన్ బలరెడ్డి సత్యనారాయణ సభ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ కొర్రాయి జగదీస్ ఏడిసి డైరెక్టర్స్ కొలపాక అప్పారావు, తోకాడ రాము, విశాఖ జిల్లా లైన్స్‌క్లబ్ చైర్‌పర్సన్‌కడిమి హనుమంతురావు, డాక్టర్స్ లీలావతి,అనంతరం కేక్ కటింగ్ చేసి అందిరికీ పంపిణీ చేశారు.

## జిల్లా ఎస్పీ స్పందన కార్యక్రమానికి 46 ఫిర్యాదులు

**ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం : జిల్లా ఎస్పీ కెవి మురళీకృష్ణ**

అనకాపల్లి, జనవరి 29, ప్రభాతవార్త



నేటి పోలీసు స్పందన కార్యక్రమానికి 46 ఫిర్యాదులలో ఆస్తి తగాదాలు కుటుంబ కలహాలు చీటింగ్ తదితర ఫిర్యాదులు అందాయి. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కారవేదిక స్పందన కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ నేరుగా ఫిర్యాదుదారుల నుంచి అర్జీలను స్వీకరించి ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని వారి సమస్యలను క్షుణంగా పరిశీలించారు. ఫిర్యదుదారులు సమస్యలను ఎస్పీ ముందు స్వేచ్ఛగా విన్నవించుకోగా ఎస్పీ సానుకూలంగా స్పందించి సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలని బాధితులకు చట్ట పరిధిలో తక్షణ న్యాయం అందించేలా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఆదనపు ఎస్పీలు బి విజయభాస్కర్ పి సత్యనారాయణరావు, ఎస్సైలు టి దివ్య కె సావిత్రి పాల్గొన్నారు.

## స్పందన అర్జీల పరిష్కారం వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి**

అనకాపల్లి, జనవరి 29, ప్రభాతవార్త



స్పందన కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులు దరఖాస్తులను మరింత వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రవిపట్టన్‌శెట్టి అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఆయన ప్రజల నుంచి వినతులు ఫిర్యాదులు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ తిరస్కరించిన దరఖాస్తులకు తిరస్కరణకు గల కారణాలను తెలియజేయాలన్నారు. కలెక్టరతో పాటు జాయింట్ కలెక్టర్ ఎం జాహ్నవి, డిఆర్‌ఓ బి దయానిధి, కెఆర్ సిసిఎస్ డి సి ఏ మహేష్ స్పందన అర్జీలను స్వీకరించారు. సోమవారం స్పందన కార్యక్రమానికి 532 అర్జీలను వచ్చాయి. స్పందన కార్యక్రమంలో అందరు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## 19వ వార్డులో 'సూపర్‌సిక్స్' వివరించిన ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు

జగదాంబ, జనవరి 29, ప్రభాతవార్త



జివిఎంసి పరిధిలో గల 19వ వార్డు పెద్దజాలారిపేట కార్పొరేటర్ నొల్లి నూకరత్నం ఆధ్వర్యంలో బాబు షూరిటీభవిష్యత్ గ్యారెంటీ బూత్ నెంబర్‌లు161,164 పెదజాలారిపేట ఆదర్శగ్రామం1, ఆదర్శగ్రామం 2 పరిసర ప్రాంతాలలో తూర్పునియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు వార్డులో పర్యటన చేసారు. ఈ పర్యటనలోతెలుగుదేశంపార్టీ అధికారంలోకి వస్తే టిడిపి ప్రకటించిన సూపర్‌సిక్స్ ప్రజా సంక్షేమ ఫలాలుకోసం ప్రజలకువివరించారు.ఆనాడు టిడిపిలోనే పేద, బడుగు, బలహీనవర్గాల ప్రజలకు సంక్షేమ అభివృద్ధి ఫలాలు ఇచ్చిన ఘనతదక్కుతుందని ఈనాటి ప్రభుత్వాలు సంక్షేమ అభివృద్ధి ఫలాలు మసిపూసి ప్రజలకు మారేఉకాయి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మీడియ కో ఆర్డినేటర్ బైరెడ్డి పోతన్నరెడ్డి, టిడిపి నాయకులు తెద్దురాజు, మారినబాపిరాజు, వార్డుఅధ్యక్షుడు గూడ చిరంజీవి, లక్ష్మణ పోలరావు, మంగపైడిరాజు శంకర్రావు, ఒలిసెట్టి పోలీసు అత్యధిక సంఖ్యలో తెలుగుదేశంపార్టీ కార్యకర్తలు, నాయకులు, వార్డు మహిళా కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బిఎస్‌పి దక్షిణ నియోజకవర్గ అభ్యర్థిగా న్యాయవాది కదిరిరాము

జగదాంబం, జనవరి 29, ప్రభాతవార్త




బిసిల ప్రతినిధిగా, మత్స్యకార ఉద్యమనాయ కునిగా, మానవ హక్కుల కార్యకర్తగా నగరానికి చెందిన న్యాయ వాది, సంఘసేవకుడు కదిరి రామును విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గం బహు జన్‌సమాజ్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో నిలబెడు తున్నామని బహుజన్‌సమాజ్ పార్టీఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు బి.పరంజ్యోతి బహుజన రాజ్యాధికార మహాసభలో ప్రకటించారు. విశాఖ దక్షిణ నియోజకవర్గం కోటవీధలోని మత్స్యకార జాలర్ల భవన్‌లో బిఎస్‌పి విశాఖపట్నం ఆధ్వర్యంలోబహుజన రాజ్యాధికార మహాసభ జరిగింది.ఈ సభకుముఖ్యఅతిధిగా విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షుడు బి.పరంజ్యోతి మాట్లాడతు విశాఖ జిల్లా ఇన్‌చార్జి, విశాఖ దక్షిణ నియోజకవర్గం కన్వీనర్ కదిరి రామును బిఎస్‌పి అభ్యర్థిగా గెలిపించాలని నియోజకవర్గం పిలుపునిచ్చారు.విశాఖ దక్షిణ నియోజక వర్గంలో దశాబ్దాలుగా సమస్యలు తిష్టవేసాయని, బిఎస్‌పికిఒకసారి అవకశంఇసేత స్థానిక సమస్యలకు పరిష్కారం లభిస్తుందనిహామి ఇచ్చారు. మొదటిసారిగాఒక మత్స్యకారుడికి ఎమ్మెల్యే సీటు ఇచ్చిన ఘనత బిఎస్‌పిదేనని, రెండోసారికూడా మత్స్యకార నాయకుడైన కదిరిరాముకు సీటు కేఆయించామని కదిరి రామును ప్రతి ఒక్కరు కృషిచేసి గెలిపించాలని ఆయన విజ్ఞప్తిచేసారు.ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్‌పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కరణం తిఉపతిరావు, రాష్ట్ర కో ఆర్డినేర్, మాజీఎమ్మెలేయ లకేరాజారావు, రాష్ట్ర కార్యదర్శి పెదపెంకి శివప్రసాదరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పీరుబండి ప్రకాష్‌రావు,బహుజన రచయిత డా.ఎస్.జయరాజ్. విద్యావేత్తపి.జె.సుధాకర్, విశాఖ అధ్యక్షుడుబోని కృష్ణ,లక్ష్మీ స్వేరో వేదికను అలంకరించి ప్రసంగించారు.

## దూసరపాములో అరకు పార్లమెంట్ వైసిపి సమన్వయకర్తకు సన్మానం

రాజవొమ్మంగి, జనవరి 29, ప్రభాతవార్త



అరకు పార్లమెంట్ వైసిపి సమన్వయ కర్త, పాడేరు ఎమ్మెల్యే కొత్తగుల్లి బాగ్యలక్ష్మి సోమవారం మండలంలో పర్యటించారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎమ్మెల్సీ అనంత సత్య ఉదయ్‌బాస్కర్, ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మిని కలిసేందుకు వెళ్ళుతూ దూసరపాములో దుర్గాదేవి ఆలయం వద్ద సర్పంచ్ చీడి శివ, వైసిపి శ్రేణులు ఆమెను కలిసారు. దుర్గాదేవి ఆలయంలో బాగ్యలక్ష్మి పూజలను చేసారు. అనంతరం వైసిపి నాయకులు బాగ్యలక్ష్మిని శాలువా కప్పి సత్కరించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ చీడి శివ, వైసిపి జిల్లా బిసిసెల్ అద్యక్షులు అధికారి సత్యనారాయణ, మండల వైసిపి ఉపాద్యక్షులు మంతెన ముసలయ్య, సొసైటీ డైరక్టర్ కనిగిరి రాజబాబు, మండల యూత్ అద్యక్షులు నాగులపల్లి కుశరాజు, కొయ్యూరు యంపిపి బడుగు రమేష్, కొయ్యూరు మండల వైసిపి కన్వీనర్ జల్లి బాబులు, సీనియర్ నాయకులు గాడి సత్యనారాయణ, దూసరపాము వైసిపి శ్రేణులు, స్థానికులు పాల్గొన్నారు.

## రూ.2.70లక్షలు విలువైన అటవీ ఫలసాయం కొనుగోలు : జిసిసి మేనేజర్ విజయలక్ష్మి

రాజవొమ్మంగి, జనవరి 29, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలంలో రూ.2.70 లక్షలు విలువైన అటవీఫలసాయ ముసిడిపిక్కలను కొనుగోలు చేయడం జరిగిందనిరాజవొమ్మంగి జిసిసి బ్రాంచ్ మేనేజర్ విజయలక్ష్మి సోమవారం తెలిపారు. మండలంలో శరభవరం, వయ్యాడ, లోదొడ్డి, బలిజిపాడు గ్రామాల్లో తమ సేల్స్‌మెన్లు, డీలర్లు ద్వారా అటవీ ఫలసాయంపై అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నామన్నారు. ప్రస్తుతం ముసిడిపిక్కలు కిలో రూ.70లు నుండి రూ.90లు ధర పెరిగిందన్నారు. మూడు వేల కిలోలు ముసిడి పిక్కలు కొనుగోలు జరిగిందన్నారు. అక్కొండెంట్ గౌరమ్మ, ప్రమీలారాణి, రమణ, లక్ష్మి, గోము ఒగంగ, అబ్బాయిరెడ్డి పాల్గొన్నారు.

## జాతీయ రహదారి విస్తరణ పనుల్లో నష్టపరిహారాన్ని ఇప్పించండి

రాజవొమ్మంగి, జనవరి 29, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలంలో జరుగుతున్న 516 ఈ జాతీయ రహదారి విస్తరణ పనుల్లో ఇళ్ళు కోల్పోయిన వారికి నేటికీ నష్టపరిహారాన్ని ఇవ్వలేదని మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ, మండల సర్పంచులు సమైఖ్య అద్యక్షులు కొంగర మురళీకృష్ణ, వీరమళ్ళ సత్యనారాయణలు సోమవారం రంపచోడవరం ఐటిడిఏ స్పందనలో సబ్‌కలెక్టర్ ప్రశాంత్‌కుమార్‌కు వినతిపత్రాన్ని ఇచ్చారు. పరిహారం అందేందుకు కృషి చేస్తానని సబ్‌కలెక్టర్ అన్నట్లు మురళీకృష్ణ తెలిపారు. జెడ్డంగి చిన్నయ్యపాలెం సింగంపల్లి గ్రామాల మధ్య రహదారిని ఏర్పాటు చేయించాలని, రెండు పంచాయతీల మద్య ఈరహదారి అత్యవసరమని పిఓ సూరజ్‌గనోరేకి వినతిపత్రం ఇచ్చామని సర్పంచ్ మురళీకృష్ణ వెల్లడించారు.

## సమ్మెకు సిద్ధమౌతున్న రవాణా రంగం

విశాఖసిటీ, జనవరి 29ప్రభాతవార్త




రవాణా రంగం సమ్మెకు సిద్దం అని గత నెల 25 హిట్ అండ్ రన్ 106(2) చట్టం ఆమోదరం జరిగిందని దీనికి వ్యతిరేకంగా ఈ నెల 16వ తారీఖున దేశ వ్యాప్తంగా బందు చేయాలని ఆల్‌ఇండియా మోటార్ ట్రాన్స్‌పోర్డ్ వర్కర్స్ యూనియన్ పిలుపు ఇచ్చింది. దీనిలో భాగంగా సోమవారం విశాఖ మోటర్ ట్రాన్స్‌పోర్డ్ వర్కర్స్ యూనియన్ జిల్లా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. నూతన చట్టం వెనక్కి తీసుకోవాలని సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రధాన డిమాండ్లతో అన్నిరంగాలు ఈ బందులో పాల్గోనాలని ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షులు జగన్ , అధ్యక్షుడు కేజేఏ రావు, (శివ) , అధ్యక్షత వహిస్తూ, సెక్రటరీ అప్పలరాజు,ఆర్టీసీ హైర్‌బస్ అన్ని డీపోల నాయకులు,లారీ ట్రాన్స్‌ఫ్పోర్ట్ నాయకులు, మ్యాక్సీ క్యాబ్ నాయకులు, ఓలా ఉబర్ కమిటీ నాయకులు , ఇతర మోటర్ రంగాల నాయకులు పాల్గోన్నారు.

## బీజేపీ అనుమతిస్తే భీమిలీ నుండి పోటీ చేస్తా

**తాతపూడి ప్రదీప్‌కుమార్**

విశాఖసిటీ, జనవరి 29ప్రభాతవార్త



రానున్న సార్వత్రిక ఎన్నికలల్లో భారతీయ జనతాపార్టీ ఆదేశాలిస్తే భీమిలీ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని తాతపూడి ప్రదీప్ కుమార్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మట్లాడుతూ గత 10 ఏళ్లుగా పార్టీలో సేవలు చేస్తూ ఇప్పటివరకూ అనేక కార్యక్రమాలు చేస్తూ బాధ్యతలు చేపడుతూ వచ్చానని తెలియజేశారు. 5వ వార్డు ప్రధాన కార్యదర్శిగా చేపట్టిన అనేక బాధ్యతలు విశాఖనగరంలో వీధి విక్రయిదారులకో కన్వీనర్‌గా,విశాఖపట్నం మైనార్టీ మోర్చా ప్రధాన కార్యదర్శిగా విశాఖ పార్లమెంట్ మైనార్టీ మోర్చా అధ్యక్షుడిగా,మైనార్టీ మోర్చా స్టేట్ ఎగ్జిక్యూటీవ్ మెంబర్‌గా బాధ్యతలు చేపట్టి ఉన్నానని ఆయన చెప్పారు. పార్టీ ఆదేశాల మేరకు అనేక కార్యక్రమాలు చేపడుతూ పార్టీకి కట్టుబడి సేవలందిస్తున్నానని వివరించారు.

## గిరిజన సంస్కృతి మహోన్నతమైనది...

జగదాంబ, జనవరి 29, ప్రభాతవార్త



డాబాగార్డెన్స్‌లో గల భారత్ వికాష్ పరిషత్ విశాఖపట్నం శాఖను అఖిలభారత వనవాసికళ్యాణ ఆశ్రమం మార్గదర్శక్ పివి సోమయాజులు సందర్శించారు. అనంతరం ఆయన సభ్యులను ఉద్దేశించి ప్రసంగిస్తూ భారతదేశంలో గల గిరిజన ప్రాంతాలకు ఎంతో ప్రాముఖ్యత ఉందని, ముఖ్యంగా గిరిజన సంస్కృతి సాంప్రదాయాలను ఆచార వ్యవహారాలను ప్రకృతి రమణీయతను పరిశీలిస్తే ఎంతో ఆనందం కల్గుతుందన్నారు. భారత్ వికాస్ ఎరిషత్ విశాఖపట్నం శాఖ దేశ భక్తితో చేపడుతున్న కార్యక్రమాలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో భారత్ వికాష్‌పరిషత్ విశాఖపట్నం శాఖ అధ్యక్షులు వెంకటేశ్వర రావు, కోశాధికారి మాణిక్యాలరావు, ప్రతినిధులు రమేష్‌చంద్ జైన్,సత్యనారాయణ, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి.రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిధిగా విచ్చేసిన మార్గదర్శక్ పి.వి.సోమయాజులను ఘనంగా సన్మానించారు.

## ఘనంగా ప్రారంభమైన త్యాగరాజ ఆరాధనోత్సవాలు

జగదాంబ, జనవరి 29, ప్రభాతవార్త



మద్దిలపాలెం కళాభారతి ఆడిటోరియంలో సోమవారం త్యాగరాజ ఆరాధనోత్సవాలు ఘనంగాప్రారంభమయ్యాయి. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా డాక్టర్ నైవేలీ సంతాన గోపాలం చేతుల మీదుగా 'సంగీత కళాభారతి' బిరుదును ముట్నూరి జలజాక్షికి అందచేసారు. అధ్యక్ష, కార్యదర్శులు ప్రశంస పత్రం, అవార్డు మనీ అందచేసారు. ముఖ్యఅతిధి డా.నైవేలీ సంతానగోపాలం మాట్లాడూ వైజాగ్ రెండవ తిరువాయుర్‌గా ఉందని అందాన్ని కొనియాడారు.శిల్ప నూతన వస్త్రాలు అందచేసారు. ట్రస్టిలందరు పుష్పగుచ్ఛాలు అందచేసారు. కార్యదర్శి రాంబాబు రేపటికార్యక్రం ఉదయం 7 గంటలకుపూజ, 7.30కుతిరువీధి, 8.20కి పంచరత్నసేవ తరా వ్వత కచేరీలు ఉంటాయని తెలియచేసారు. అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కళాభారతి అధ్యక్షులు ఎంఎస్ఎన్ రాజు అందరికి విజ్ఞప్తి చేసారు.

## సంగీత సాహిత్యం ఉన్నంతవరకు వేటూరిని మరిచిపోలేము

**-వేటూరి సాహితీ పీఠం, శ్రీ ప్రకాష్ కల్చరల్ అసోసియేషన్**

విశాఖపట్నం, జనవరి 29, ప్రభాతవార్త




వేటూరి సాహితీ పీఠం, శ్రీ ప్రకాష్ కల్చరల్ అసోసియేషన్ చే ప్రముఖ తెలుగు సినీ రచయిత దర్శకుడు పాటల రచయిత జెకె భార్గవికి వేటూరి పురస్కారం చిట్టూరి మెట్రో నందు ఏర్పాటు చేసిన సభకు భారీగా తరలివచ్చిన వేటూరి, సాహితీ అభిమానులు కలలు చెదిరినా పాటే కలత చెందినా పాటే ఎలాంటి భావాల్నైనా పలికించగలిగే శక్తి వేటూరికే సాధ్యమని క్లిష్టమైన సరళమైన పదాలతో గారిడీ చేస్తూ ఆడుకోవడం ఆయన మాత్రమే చేయగలరని ప్రముఖ తెలుగు సినీ రచయిత దర్శకుడు పాటల రచయిత జెకె భార్గవి తెలిపారు. ముఖ్య అతిథిగా అదనపు కమీషనర్, ఎస్‌విఐఎస్ దేవస్థానం అన్నవరం కార్యనిర్వహణ అధికారి కోడూరి రామచంద్రమోహన్ ఆత్మీయ అతిథిగా రసమాధురి వ్యవస్థాపకుడు అధ్యక్షుడు పేరాల సీతారామ ప్రభు హాజరయ్యారు. ఈసందర్భంగా అతిథులు కోడూరి రామచంద్రమోహన్ పేరాల సీతారామ ప్రభు మాట్లాడుతూ తుని, పాయకరావుపేట గ్రామాల నందు వేటూరి వంటి మహానుభావుని జయంతి సందర్భంగా సినీ రంగ సాహిత్య ప్రముఖులకు ఈ రకమైన పురస్కారాలు అందజేసే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న వేటూరి సాహితీ పీఠం వ్యవస్థాపక కార్యదర్శి కెఆర్‌జె శర్మ, ప్రధాన కార్యదర్శి సిహెచ్ విజయ్ ప్రకాష్‌ల కృషి గణనీయమని వేటూరి మన మధ్య లేకపోయినా పాటల రూపంలో బ్రతికే ఉన్నారని కవులు ఉన్నంత కాలం తెలుగు భాష వైభవం తగ్గదని వారు పేర్కొన్నారు. కవులకు ధనం ముఖ్యం కాదని వారి వారి వాక్చాతుర్యం , రచనా శైలి వారికి నిజమైన సంపద అని తెలిపారు. అన్నమయ్య రామదాసు, మంజునాథ సినిమాలకన్నా ఆదిశంకరాచార్య సినిమాకు యు ట్యూబ్ వీక్షకులు ఎక్కువ ఉండటం తనకు వచ్చిన విజయంగా భావిస్తున్నానని తెలిపారు. ఎక్కడో పుట్టిన మహానుభావునికి దేశం అంతటా జయంతి వేడుకలు చేస్తున్నామ ంటే ఆయన గొప్పదానిన్ని నేటి యువత తెలుసుకోవాలని పిలుపునిచ్చారు. వేటూరి వంటి మహానుభావుని జయంతి వేడుకలు ఇంత ఘనంగా నిర్వహించడం తెలుగు సాహిత్యానికి, సంగీతానికి తెలుగు పాటకు వన్నె తెచ్చిన వ్యక్తిగా వేటూరి చిరస్థాయిగా నలిచిపోతారన్నారు. వేటూరి సాహితీ పీఠం వ్యవస్థాపకులు కార్యదర్శి కలగరామ జోగేశ్వరశర్మ మాట్లాడుతూ వేటూరి సముద్రం వంటివారని ఆయన నుంచి సినీ అభిమానులు పాటలను తోడుకొనే వారిని సముద్రంలో బావాలు పాటు ఎప్పుడూ సముద్రపు అలల వలె ఎగిసిపడతాయిని అయన తెలిపారు. శ్రీ ప్రకాష్ విద్యాసంస్థల సంయుక్త కార్యదర్శి వేటూరి సాహితీ పీఠం ప్రదాన కార్యదర్శి సిహెచ్ విజయప్రకాష్ మాట్లాడుతూ వేటూరి సాహితీ పీఠం ద్వారా ప్రతీయేటా కవితా పురస్కారాలు ప్రధానం చేయడం తాము వేటూరికి ఇచ్చే గొప్ప నివాళిగా భావిస్తున్నామని వేటూరి తన పాటల రూపంలో ఇప్పటికీ మన మధ్య బ్రతికే ఉన్నారని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో వేటూరి సాహితీ పీఠం వ్యవస్థాపక అధ్యక్షులు చక్కా సూర్యనారాయణ, సభ్యులతో పాటుగా తుని, పాయకరావుపేటకు చెందిన పలువురు ప్రముఖులు వేటూరి అభిమానులు తదిదతరులు పాల్గొన్నారు.

## ఎల్‌ఐసీలో ఐపీఓను వ్యతిరేక్షించడండి

**మంజునాథ్ ఎఓఐ ఆలిండియా వర్కింగ్ ప్రెసిడెంట్**

విశాఖసిటీ, జనవరి 29ప్రభాతవార్త

లైఫ్ ఇన్యూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసీ) లో ఐపీఓను తక్షణమే ఉపసంహరించుకోవాలని , ఎల్ఐసీ పాలసీలపై జీఎస్‌టిని రద్దు చేయాలని ఎల్ఐసీ. ఎఓఐ ఆలిండియా వర్కింగ్ ప్రెసిడెంట్ మంజునాథ్ డిమాండ్ చేసారు. రామాటాకీస్ గల అంబేద్కర్ భవన్‌లో లైఫ్ ఇన్యూరెన్స్ కార్పొరేషన్ ఎజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా విశాఖపట్నం డివిజన్ 5 వ సర్వసభ్యసమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా హాజరైనా అఖిలభారత వర్కింగ్ ప్రెసిడెంట్ మంజునాథ్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజేపీ ప్రభుత్వం బాగా లాభాలు అర్జిస్తున్నా ఎల్ఐసీని ప్రైవేటు కార్పోరేట్ కంపెనీలకు కట్టబెట్టేందుకు ఎల్ఐసీలో అనుమతించిందన్నారు. ఎల్ఐసీ ప్రజల ఆస్తీయని దీనిని ప్రైవేటుపరం చేసే హక్కు కేంద్ర ప్రభుత్వానికి లేదన్నారు. ఎల్ఐసీ లో 32 కోట్ల మంది ఖాతాదారులు వున్నారన్నారు. వీరి ప్రయోజనాలను కాపాడడం కోసం ఎల్ఐసీ ఎఓఐ పనిచేస్తుందన్నారు. ఈ సభకు గౌరవ అతిధులుగా ఎల్ఐసి ఎఓఐ సౌత్ జోన్ ప్రధాన కార్యదర్శి పిఎల్ నర్సింహారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.రవికిషోర్ , రాజమండ్రి డివిజన్ అధ్యక్షులు విశ్వేశ్వరరావు, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి కుమార్, ఐసియు విశాఖ డివిజన్ ప్రధాన కార్యదర్శి జి.వరప్రసాద్ , విశాఖపట్నం డివిజన్ ఎఓఐ అధ్యక్ష, కార్యదర్శిలు ఎం.నాగరాజు,ఎల్ రవీంద్రనాద్ ఠాగుర్ హాజరయ్యారు. సమావేశానికి ముందుగా డివిజన్ అధ్యక్షులు పతాకావిష్కరణ చేసారు. అనంతరం డివిజన్ ప్రధాన కార్యదర్శి 3 సంత్సరాలు కార్యకలాల నివేదికను ప్రవేశపెట్టారు. వివిధ డివిజన్స నుండి హాజరైనసభ్యులు వాటిపై చర్చించించారు. ఈ సభకు 20 బ్రాంచ్‌లనుండి 400 ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా 146 మందితో నూతన కైన్సిల్ 72 మందితో ఎగ్జిటీవ్ కమిటీని ఎన్నుకున్నారు.


इंडियन बैंक ఇండియన్ బ్యాంక్ | గాజువాక శాఖ, 2-1-16, డి.డి. కృష్ణ ప్లాజా, ఎపిహెచ్-5, బివి నగర్ ఎదురుగా, ఆటోనగర్, మెయిన్ రోడ్, విశాఖపట్నం. ఫోన్ : 0891-2700200

**సవరణ**

తేది.27.11.2023న ఈ దినపత్రిక యందు ప్రచురించబడిన డిమాండ్ నోటీసు ప్రకటనలో (ఋణగ్రహీత : మెస్సర్స్ లక్ష్మీ ఇండస్ట్రీస్) యొక్క ఆస్తి వివరములలో హైపోథికేటెడ్ అస్సెట్స్ వివరాలు పొందుపరచబడలేదు, హైపోథికేటెడ్ అసెట్స్ వివరాలు : విశాఖపట్నం జిల్లా ఇప్పుడు అనకాపల్లి జిల్లా, మాకవరపాలెం మండలం, తూటిపాల గ్రామం, సర్వే నెం.237/2 వద్ద తేది.20.12.2016 నాటి మంజూరు టికెట్ ప్రకారం రూ.60 లక్షలకు ఉన్న ప్లాంట్ & మెషినరీ, స్టాక్స్ మరియు బుక్ డెట్స్ యొక్క హైపోథికేషన్. అని చదువుకోగలరు. ఇతర వివరములలో ఏ మార్పులేదు. సం/- అధీకృత అధికారి



వార్త **సీనియర్ స్టాఫ్ రిపోర్టర్లు కావలెను**

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖపట్నం సిటీలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తివున్న రిపోర్టర్లకు సదవకాశం కల్పిస్తోంది.

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- ఇంటర్ లేదా డిగ్రీ
- స్థానికంగా నివాసం
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

**సీనియర్ స్టాఫ్ రిపోర్టర్లు కావలసిన కేంద్రాలు**

జీవీఎంసీ, విఎంఆర్‌డిఎ, కలెక్టర్ ఆఫీస్

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 05-02-2024 సోమవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

**'వార్త' కార్యాలయము**

డోర్ నెం.50-1-16/10/బి, దుర్గాగణపతి గుడి వెనుక, గవర్నమెంట్ మున్సిపల్ స్కూల్ ఎదురుగా, సీతంపేట, విశాఖపట్నం -530016


## మాట తప్పి విద్యుత్ ఛార్జీలు పెంచిన వైసీపీ ప్రభుత్వం

విశాఖసిటీ, జనవరి 29ప్రభాతవార్త



విద్యుత్ చార్జీల పెంపు జోలికిపోనని ఉన్న చార్జీలు తగ్గించి ప్రజలకు సుపరిపాలన అందిస్తానని నాటి ఎన్నికల ముందు ముసలి కన్నీరు రాల్చి అధికారం చేపట్టిన వైసీపీ ప్రభుత్వం తన పాలనలో వరసగా ఐదోసారి విద్యుత్ చార్జీల మోతకు సిద్దం అవుతోందని ఇది ప్రజలను నమ్మించి వంచించడమేనని వామపక్ష పార్టీల నేతలు ఆరోపించారు. విద్యుత్ చార్జీల పెంపుపై ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టడాన్ని నిరస్తూ సోమవారం గురుద్వారా ఏపీ ఐపీడీసిఎల్ కార్యాలయం ఎదుట వామపక్ష పార్టీలు ఆందోళన చేపట్టాయి. ఈ సందర్భంగా సీపీఐ ,సీపిఎం జిల్లా కార్యదర్శులు ఎం పైడిరాజు, ఎం.జగ్గునాయుడు తదితరులు మాట్లాడుతూ ఇది ప్రజాభిప్రాయ సేకరణ కాదని బూటకపు అభిప్రాయ సేకరణ అని ఆయన మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీ విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై భారాలు మోపిందని తనను నమ్మండి ఆయన తండ్రి పరిపాలనను మించి పరిపాలన చేసే విద్యుత్ చార్జీలు పెండం అని వాగ్దానాలు గుప్పించి అధికారం చేపట్టిన జగన్‌మోహన్‌రడ్డి తిరిగి ఇంకోసారి విద్యుత్ చార్జీలు పెంపు శ్రీకారం చుట్టడం అన్యాయం అని అన్నారు. ఇది ముమ్మాటికి ప్రజలను మోసం చేయడమేనని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టి ఆర్థిక సంస్కరణలు అమలు చేస్తూ వారికి తొత్తుగా వైసీపీ పాలన ఉన్నదని అన్నారు. గతంలో విద్యుత్ చార్జీల పెంచి ప్రజల ఆగ్రహానికి గురై ఇంటికి వెళ్లిన ప్రభుత్వాల గతే మీకు పడుతుందని ప్రజలు అన్ని గమనిస్తూనే ఉన్నారని చెప్పారు. రానున్న ఎన్నికలలో ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్దం అని మీరు దిగిపోవడానికి సిద్దంగా ఉండాలని హెచ్చిరించారు. కేసులను భయపడి రాష్ట్రాన్ని బిజేపీ కి తాకట్టు పెట్టి పరిపాలన సాగించడం సరైంది కాదని పేర్కొన్నారు. వామపక్షపార్టీల నాయకులు సీపీఐ ఎంఎస్ఎన్‌డి నాయుడు పై కొండయ్య , సీపీఎం కార్పొరేటర్ బి.గంగారావు సీపీఎం నాయకులు ఎస్‌కె.రెహమాన్, కృష్ణారావు, ఎం.మన్మధరావు, బి.ఈశ్వరమ్మ, కె.వనజాక్షి, పి.చంద్ర శేఖర్. జీ.రాంబాబు, నాయనిబాబు, పడాల గోవింద్ , జయకుమార్ , పుష్ప తదితరులుపాల్గోన్నారు.



విజయవంతంగా రెడ్‌క్రాస్, బ్రాండిక్స్ సంస్థల ఆధ్వర్యంలో

# 12వ రక్తదాన శిబిరం

## పదిరక్తదాన శిబిరాల ద్వారా 180మంది రక్తదానం

విశాఖపట్నం, జనవరి 29, ప్రభాతవార్త

బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీ (బీఐఏసీ) వారి బ్రాండిక్స్ భారత ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి సహకారంతో ఆదివారం నాడు 12వ రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరంలో 15మంద స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. ఈసందర్భంగా దొరస్వామి మాట్లాడుతూ ఇప్పటి వరకు నిర్వహించిన 12శిబిరాల ద్వారా మొత్తం మిగతా 8లో

మాజీ మంత్రి గంటా రాజీనామా

# పిటిషన్‌పై విచారణ వాయిదా

## నోటీసులు జారీ చేసిన హైకోర్టు



విశాఖపట్నం, జనవరి 29, ప్రభాతవార్త

మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు తాను మూడేళ్ల కింద రాజీనామా చేస్తే రాజ్యసభ ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో స్పీకర్ ఆమోదించడంపై విశాఖకు చెందిన మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై సోమవారం విచారణ చేపట్టిన హైకోర్టు ధర్మాసనం కౌంటర్ దాఖలు చేయాలని స్పీకర్ న్యాయ శాఖ కార్యదర్శి సీఈసీ ఎస ఈసీలకు నోటీసులు జారీ చేసింది విచారణను మూడు వారాలకు వాయిదా వేసింది కాగా విశాఖ ఉక్కు మిగతా 8లో

# వైకాపా చేపట్టిన సామాజిక సాధికార యాత్ర చరిత్రాత్మకం

## రాజసభ సభ్యులు విజయసాయిరెడ్డి



విశాఖసిటీ, జనవరి 29ప్రభాతవార్త

వైకాపా ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక సాధికార యాత్ర చరిత్రాత్మకమైనదని దక్షిణ కోస్తా జిల్లాల వైఎస్ఆర్ సీపీ రీజనల్ కోర్డినేటర్ రాజసభ సభ్యులు విజయసాయిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ సమాజంలో అసమానతలు పోవాటంటే మరోకసారి వైకాపా ప్రభుత్వంరావాలి అని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని ఆయన చెప్పారు. ఎస్సీ,ఎస్టీ బీసీ వర్గాల అభ్యున్నతికి నిరంతరం శ్రమిస్తున్న వ్యక్తి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని పెత్తందారులుకు, పేద, బడుగు బలహీన వర్గాలకు జరుగుతున్న పోరాటమే అని 2024 ఎన్నికల సంగ్రామంలోమిగతా 8లో

# చిననందిపల్లి చేనులపాలెం తారురోడ్డు ప్రారంభం

## శ్రీ బంగారమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకున్న డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు



విశాఖపట్నం, జనవరి 29, ప్రభాతవార్త

గ్రామ గ్రామానికి ఉన్న దూరల మధ్య సౌకర్యవంతమైన దారులు ఏర్పాటు చేసి, ప్రయాణాన్ని సుఖమయం చేసే ప్రయత్నంలో భాగంగా ప్రతి పల్లె పల్లెకు తారురోడుమిగతా 8లో

# నేడు మాంసం దుకాణాలకు సెలవు

## జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ



విశాఖపట్నం, జనవరి 29, ప్రభాతవార్త

మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా విశాఖ పట్నం, నగర పాలక సంస్థ పరిధిలోని మాంసం చేపలు విక్రయించకూడదని జీవీఎంసీ కమీషనర్ సీఎం సాయికాంత్ వర్మ సోమవారం తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా మాంసం చేపలు విక్రయించిన దుకాణాలపై జీవీఎంసీ పశువైద్య విభాగపు సిబ్బంది అపరాద రుసుము విధిస్తారని తెలిపారు. రూ. 500 నుంచి రూ. 5000 వరకు అపరాధ రుసుముతో పాటు వారి వ్యాపార లైసెన్సులు పట్టుబడిన మాంసం ను సీజ్ చేయబడునని పేర్కొన్నారు. కావున అతిక్రమించి మాంసం వ్యాపారాన్ని నేడు జరపరాదని ఆయన తెలిపారు.

# మహిళా న్యాయవాదుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

విశాఖపట్నం, జనవరి 29, ప్రభాతవార్త

ఆం ధ్రప్రదేశ్ భూహక్కు చట్టానికి వ్యతిరేకంగా విశాఖపట్నం, జిల్లా మహిళా న్యాయవాదులు జిల్లా కోర్టు నుంచి గాంధీ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. సీనియర్ న్యాయవాదులు మంజులత, లక్ష్మీరాం బాబు కె ప్రభావతి, నాగశ్రీ, హేమామాలిని జహారా శారదా రెడ్డిల అధ్వర్యంలో ఈ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు చింతపల్లి రాంబాబు సెక్రటరీ పైలా శ్రీనివాసరావు వైస్ ప్రెసిడెంట్ బిఎస్ లత, సీనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ చింతా గంగాధర్, సీనియర్ న్యావాదులు చేవర సత్యనారాయణ రాఘవేంద్రరావు పలక శ్రీరామ్మూర్తి ఎన్ వ ఇసుమన్, మోహన్‌నాయుడు బత్తి రాజశేఖర్ లతో పాటు పలువురు న్యాయవాదుల ఈ ర్యాలీకి మద్దతుగా నిలిచారు. ఈ సందర్భంగా సీనియర్ మహిళా న్యాయవాది మంజులత మాట్లాడుతూ గత నలబై రోజు లనుంచి ధర్నా చేస్తున్నాం అని రాష్ట్ర వ్యాప్తంగా 60వేలు మంది న్యాయవాదులు ఆంధ్రప్రదేశ్ భూ హక్కు చట్టానికి నిరసనల వ్యక్తం చేస్తున్నారని విశాఖ జిల్లాలో 13మంది న్యాయవాదులు పనిచేస్తున్నారని ఈరోజు సుమారు 400మంది మహిళా న్యాయవాదులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. విశాఖజిల్లా వ్యాప్తంగా పలువురు న్యాయవాదులు ఈ మహిళా ర్యాల్కిఇ మద్దతుగా నిలిచారని ఈ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలి అని డిమాండ్ చేశారు. సీనియర్ మహిళా న్యాయవాది లక్ష్మీరాంబాబు మాట్లాడుతూ ఏపీ భూహక్కు చట్టం న్యాయ వ్యవస్థ ఉనికినే ప్రశ్నించేదిగా ఉందని తక్షణమే ఈ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. డిస్టిక్ట్ కోర్టు నుంచి గాంధీ విగ్రహాం వరకు భారీ ఎత్తున నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు.



# 20వ వార్డులో పలు అభివృద్ధి శంకుస్థాపన చేసిన ఎంవివి

విశాఖపట్నం, జనవరి 29, ప్రభాతవార్త

నగర ప్రజలకు అవసరమయ్యే మౌలిక వసతులు కల్పనే జగనన్న ప్రభుత్వం లక్ష్యమని విశాఖ పార్లమెంట్ సభ్యులు తూర్పు నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ పేర్కొన్నారు. సోమవారం 20వ వార్డు 155 సచివాలయం పరిధి కొయ్యవీధి చిన్న వాల్టేర్ వద్ద వార్డు కార్పొరేటర్ మువ్వల లక్ష్మీ సురేష్ తో కలిసి విశాఖ పార్లమెంట్ సభ్యులు తూర్పు నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ హాజరై జీజీఎంపి నిధులతో 17.80 లక్షల రూపాయల వ్యయంతో సిసి రోడ్స సిసి డ్రైన్స్ నిర్మాణం కొరకు శంకుస్థాపన కార్య క్రమం చేశారు. ఈసందర్భంగా ఎంవివి సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంలో విశాఖ నగరం ఎంతో అభివృద్ధి సాధించిందని తెలిపారు. విశాఖ ప్రజలకు కనీస మౌలిక వాసులు కల్పించేందుకు ఎంతో కృషి చేయడం జరుగుతుందని అందులో భాగంగా 20వ వార్డు లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశామన్నారు. అభివృద్ధి సంక్షేమము అమలుచయడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సఫలీకృతులయ్యారని విశాఖ నగరాన్ని సంఉదర నగరంగా తీర్చిదిద్దేందుకు కోట్లాది రూపాయలు వెచ్చించి అభివృద్ధి చేయడ ంజరిగింది అని తెలిపారు. ఈకార్యక్రమంలో డిఈ శ్రీనివాసరావు ఏఈ దేవి, సచివాలయం కార్యదర్శి ఆశ్విని వర్క్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ పేర్ల విజయ్ చంద్ర వైసీపీ నగర ఎస్సీ సెల్ అధ్యక్షులు బోణి శివరామకృష్ణ చొక్కర శేఖర్‌రావు కన్వీనర్స్ చం ద్రన తిలక్ గుంటుబోయిన నరేష్, రాయల పాపారావు, నాయకులు, పంచకర్ల శ్రీనివాస్, పంచదర్ల అశోక్ అక్కరబోయిన శేషు చంద్రన సాయి ఉరుకుటి మురళి, కిలాన రాంప్రసాద్, బంధం నర్సింగ్ జీవీఎంసీ సిబ్బంది పాల్గొన్నారు.



# వైసీపీ భూదందాపై చర్యలు తీసుకోండి

## స్పందనలో జిల్లా కలెక్టర్‌కు మాజీ ఎమ్మెల్యే పీలా వినతి



8లో

నొల్లి నూకరత్నం ఆధ్వర్యంలో

# బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ



8లో

# గడపగడపకు సంక్షేమం మా ప్రభుత్వ లక్ష్యం



విశాఖపట్నం, జనవరి 29, ప్రభాతవార్త

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 53వ వార్డు లక్ష్మీనగర్ సచివాలయం సాయినగర్ , మసీద్ ఏరియాలో విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు, 53వ వార్డు కార్పొరేటర్ బర్కత్ మిగతా 8లో

జగన్ మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని

# ఎన్నో సంవత్సరాలు వెనక్కి తీసుకెళ్ళారు

## షర్మిల అనుకున్నది సాధించగలరు -రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ విజయం సాధిస్తుంది : కొయ్యా ప్రసాద్‌రెడ్డి



8లో

పెద్దల పేరిట సేవా కార్యక్రమాలు చేయడం వారి జ్ఞాపకాలను పదిలపరచుకోవడం

# ఆనందించదగ్గ విషయమని చింతపల్లి ఎంఈఓ

## పిఎస్‌వి ప్రసాద్ అభిప్రాయం




8లో

# మాట తప్పని మడమ తిప్పని నాయకుడు జగనన్న : ముత్తంశెట్టి

విశాఖపట్నం, జనవరి 29, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలతో భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 4వ విడత ఆసరా కార్యక్రమం 3వ వార్డులో ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమంకి విచ్చేసిన ముత్తంశెట్టి శ్రీనివాసరావుకి నాయకులు సాదర స్వాగతం పలికడం జరిగింది. ఈకార్యక్రమంలో భాగంగా 3వ వార్డు పెద్ద బజార్ నందు చేపలు మార్కెట్ కూరగాయాలు మార్కెట్ షాపింగ్ కాంప్లెక్స్ భవనములు పున: నిరా ్మణం అంచనా విలువ రూ. 149.40 లక్షల జీవీఎంసీ నిధులతో ముత్తంశెట్టి శ్రీనివాసరావు చేతుల మీదుగా శంకుస్థాపన చేయడం జరిగింది. అనంతరం ప్రముఖ గాయిని వంగపండు ఉషా గీతాలాపన చేసి సందడి చేశారు. ఈసందర్భంగాఆయన మాట్లాడుతూ పాదయాత్ర లో ఇచ్చిన హామీలకు గానూ మాట తప్పకుండా మడం తిప్పకుండా కరోనా సమయంలో కూడా సంక్షేమం ఆపకుండా పథకాలు అమలు పాలనలో ఒక భాగమైన ఆసరా పథకం ఒకటని ఈ ఆసరా పథకం మహిళా అక్కాచెల్లెళ్ళుకు ఆర్థిక స్వావలంబనకు ఎంతో ఉపయోగకరంగా ఉంటూ పేద మహిళలకు ఆత్మ గౌరవంతో పాటు ఓ ఊతం లా ఉండి 79లక్షలు మంది పొదుపు మహిళల జీవితాల్లో సమూల మార్పులు కు శ్రీకారం చుడుతుంది అని, డ్వాక్రా రుణ మాఫీ చేస్తానని చెప్పి 2014లో అధికారం లోకి వచ్చిన టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు తీరా గద్దెనెక్కాక ఆ హామీ ని తుంగలో తొక్కారు. దీనితో ఆ సంఘాలు అన్నీ అప్పుల్లో కూరుకుపోయాయి వీరి దుస్థితిని మిగతా 8లో



## విజయవంతంగా రెడ్‌క్రాస్, బ్రాండిక్స్ సంస్థల ఆధ్వర్యంలో...

7వ పేజీ తరువాయి..

180మంది దాతలు రక్తదానం చేశారని, వారందరికీ హృదయపూర్వక అభినందనలు తెలియజేసారు. ప్రతీ నాలుగు నెలలకు ఒకసారి తాను రక్తదానం చేస్తానని అన్నారు. శిబిరంలో మహిళలు కూడా ముందుకొచ్చి రక్తదానం చేయడం విశేషమని చెప్పారు. నేడు రక్త నిల్వల కొరత ఉన్న దృష్ట్యా ఆరోగ్యంగా ఉన్న 18నుంచి 60 సంవత్సరాల లోపు ప్రతి ఒక్కరు రక్తదానం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఒకసారి రక్తం ఇచ్చిన తర్వాత మూడు నెలల తర్వాత రక్తాన్ని దానం రెండవసారి ఇవ్వోచ్చని చెప్పారు. రక్తదానం ప్రాణ దానంతో సమానమని అన్ని దానాల్లో కంటే మిన్న అయిన రక్తదానం స్వచ్ఛందంగా చేయడం అందరి బాధ్యత అని దొరస్వామి అన్నారు ఈ శిబిరాలును క్రమం తప్పకుండా నిర్వహించి తాతలనుంచి రక్తం సేకరించడంతో పాటు రక్తదాన ఆవశ్యకతపై విస్తృత అవగాహన కలిగించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ , బ్రాండిక్స్ ఇండియా సంస్థల సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ మంత్రి గంటా రాజీనామా ...

7వ పేజీ తరువాయి..

పరిశ్రమ ప్రేవేటీకరణకు వ్యతిరేకిస్తూ మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు 2021 ఫిబ్రవరి 12న తన పదవికి రాజీనామా చేస్తూ స్పీకర్ కు లేఖ రాశారు. అప్పటి నుంచి ఆయన రాజీనామా పెండింగ లో ఉండగా గత మంగళవారం స్పీకర్ ఆమోదించారు.

## వైకాపా చేపట్టిన సామాజిక సాధికార యాత్ర చరిత్రాత్మకం

7వ పేజీ తరువాయి..

ప్రతీ ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోని వైసీపీకి (ఫ్యాన్ గుర్తు) కి ఓటు వెయ్యాలని ఆయన కోరారు. పేదలను ధనిక వర్గాలతో సమానం చేసేందుకు కృషి చేస్తున్న జగన్‌కు ప్రజలు అండగా ఉండాలని ఆయన సూచించారు. ఈ ఐదేళ్లలో చేసిన దానికి మించి వచ్చే ఐదేళ్లలో ఎన్నో మంచి పథకాలు రానున్నాయని తెలిపారు. చిలకలూరిపేటలో జరిగిన కార్యక్రమంలో ఎంపీ విజయసాయిరెడ్డి రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. 2024 సార్వత్రిక ఎన్నికలల్లో చిలకలూరిపేట అభ్యర్థిగా మల్లెల రాజేశ్‌నాయుడు అని మరోసారి ఆయన తెలిపారు. విడదల రజనీకి 2019లో ఏ విధంగా సహకారం అందించారో ఇప్పుడు కూడా అందించాలని సూచించారు. చంద్రబాబు పై చట్ట ప్రకారం కేసులు నమోదుయ్యా యని కోర్టులో విచారణ కొనసాగుతుందని ఆయన చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్‌కు చేసిన ద్రోహం క్షమించరాదని చరిత్ర పుటల్లోకి వెళ్లిపోయిందని ఆయన తెలియజేశారు. దానికి ఏపీలో భవిష్యత్తులేదని ఎద్దేవాచేసారు. కాంగ్రెస్ పార్టీని ఇప్పటి తరమేకాకుండా రాబోయే తరం కూడా క్షమించదని ఆయన వివరించారు.

## చిననందిపల్లి చేనులపాలెం తారురోడ్డు ప్రారంభం

7వ పేజీ తరువాయి..

నిర్మిస్తున్నామని పంచాయితీ రాజ్ శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు తెలిపారు. మండలంలోని చిననందిపల్లి గ్రామం నుంచి చేనులపాలెం గ్రామం వరకు 1,12 కోట్ల రూపాయలతో మిగ్‌నెజెర్స్ నిధులతో నిర్మించిన తారురోడ్లును ప్రారంభించారు. గ్రామంలో శ్రీ బంగారమ్మ తల్లి మహోత్సవం సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కర్రి సత్యం ఎంపిపి కీలపర్తి రాజేశ్వరీ, జిల్లా వైసీపీ ఉపాధ్యక్షులు భాస్కరరావు గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైసీపీ భూదందాపై చర్యలు తీసుకోండి

అనకాపల్లి, జనవరి 29, ప్రభాతవార్త

మండలంలోని పిసినికాడ గ్రామంలో మంత్రి గుడివాడ అమర్నాధ్ గ్యాంగ్ 80ఎకరాల భూమికి నకిలీ పట్టాలను తయారుచేసి కబ్జా చేశారని మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి పీలా గోవింద సత్యనారాయణ ఆరోపించారు. భూ కబ్జా దారులతో రెవెన్యూ అధికారులు కుమ్మక్కయ్యాంన్నారు. సోమవారం స్పందనలో అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి వినతిపత్రం అందజేశారు. పిసినికాడలో వైసీపీ నాయకుల భూకబ్జాలపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. అనకాపల్లి నియోజకవర్గం ఓటరు జాబితాలో అనేక అక్రమాలు జరిగాయని 1200ఓట్లను తొలగించారని ఆరోపించారు. ఓటరు జాబితాలో రెండు వేలుకు పైగా దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నప్పటికీ తుది జాబితాలో అవకతవలకు జరిగాయాని ఆరోపించారు. త్వరలోనే పిసినికాడ పంచాయితీలో జరిగిన భూ కబ్జాలపై నకిలీ పట్టాలపై ఉన్నత స్థాయి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. పార్టీ నాయకులు మళ్ళ సురేంద్ర పిసినికాడ వైస్ ప్రెసిడెంట్ బెజవాడ బాబ్జీ కరణం రమణ, ఆకుల నానాజీ, మధుపాడ నర్సింగరావు పొలిమేర ఆనంద్ మళ్ల రాంబాబు మంది రాము, భాను పాల్గొన్నారు.

## నొల్లి నూకరత్నం ఆధ్వర్యంలో ...

విశాఖపట్నం, జనవరి 29, ప్రభాతవార్త

పెద్ద జాలరీ పేట కార్పొరేటర్ నొల్లి నూకరత్నం ఆధ్వర్యంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ బూత్ నెంబర్ 161, 164 పెద్దజాలారిపేట ఆదర్శగ్రామం 1 ఆదర్శ గ్రామం 2 పరిసరల ప్రాంతాలలో తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు వార్డులో పర్యటన చేయడం జరిగింది. పర్యటనలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే టిడిపి ప్రకటించిన సూపర్ సిక్స్ ప్రజా సంక్షేమ ఫలాలు కొరకు ప్రజలకు వివరించడం జరిగినది ఆనాడు తెలుగుదేశం ప్రభుత్వం లోనే పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు సంక్షేమ అభివృద్ధి ఫలాలు ఇచ్చిన ఘనత దక్కిందని ఈనాటి ప్రభుత్వాలు సంక్షేమ అభివృద్ధి ఫలాలు మసిపూసి ప్రజలకు మారేడు కాయి చేస్తుందని తెలియజేశారు. ఈకార్యక్రమంలో మీడియా కోఆర్డినేటర్ బైరెడ్డి పోతన రెడ్డి టీడీపీ నాయకులు తెర్లు రాజుమారిన బాపిరాజు వార్డు అధ్యక్షుడు గూడ చిరంజీవి లక్ష్మణ, పోలా రావు మంగ పైడిరాజు శంకర్రావు ఒలిసెట్టి పోలీసు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు వార్డు మహిళ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గడపగడపకు సంక్షేమం మా ప్రభుత్వ లక్ష్యం

7వ పేజీ తరువాయి..

ఆలీతో కలిసి పర్యటించారు. ఈ కార్య క్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పర్యటించారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు నిష్పక్షపాతంగా అందాలనే ఉద్దేశంతో పని చేస్తున్నారని అన్నారు. ఈసంక్షేమ ఫలాలు గడపగడపకు అందుతున్నాయా లేదా అని లబ్దిదారుల వద్ద నుంచి తెలుసుకొనుటకు వారి సమస్యలను వినుటకు రూపంలో తీసుకొనుటకు ఈ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆయన గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు కృష్ణారావు మన్సూర్ డైరెక్టర్లు బాకీ శ్యాం కుమార్‌రెడ్డి రాయుడు శ్రీను, జెసిఎస్ ఇంఛార్జి అమర్‌రెడ్డి వసంతల అప్పారావు 53వ వార్డు నాయకులు హనుమంతు మేత్ బాబ్జి, రామారావు, నదరం జానకిరామ్, పాత్రుడు, జాన్సీ సంపత్, బార్గవ్, క్రిష్ణ కిరణ్, జోష్న అనిల్, శ్రీదేవి, అలీ, అలిలక్ష్మి, ప్రసన్న లక్ష్మీ, రవనమ్మ, గిరీష్ కనకరాజు, పైడి రాజు. వంశీ, ప్రియ రుబీన నజీర్, అన్వర్ వల్లీ సీనియర్ నాయకులు బోగపల్లి గోవింద్ హరిపట్నాయక్ చిరంజీవి, ఎం సునీల్ నమ్మెట్ల వెంకటేశ్ భద్రి కనకరాజు, సచివాలయం సిబ్బంది ఆర్పిలు వాలంటీర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జగన్ మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని ...

విశాఖసిటీ, జనవరి 29ప్రభాతవార్త

జగన్‌మోహన్‌రెడ్డి గత 5 సంవత్సరాల పరిపాలనలో రాష్ట్రాన్ని నాశనం చేసారని వాటిని తమ నాయకురాలు ఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రశ్నిస్తే ఆమె పై కొంత మంది వైసీపీ నాయకులు నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు కొయ్యప్రసాద్‌రెడ్డి అన్నారు. సోమవారం ఒక హోటల్ ఆయన కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు గొంపగోవింద్‌తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేర్నినాని, అంబటిరాంబాబు, షర్మిల పై ఆకాశ్యలు చవాక్యలు మాట్లాడుతున్నారని వీరిపోరాటం తెలంగాణా రాష్ట్రంలో కూడా వారితో మాట్లాడిస్తున్నా నీచనాయకులు వైసీపీ వాళ్ళు అని ఆయన దుయ్యబట్టారు. వైఎస్ సుబ్బారెడ్డి కి షర్మిల కుమార్తె వరసోతుందని సొక్కపెట్టార్ ఆమె పై దేశిచే వచ్చిన వ్రాతలు వ్రాయిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. భీమిలిలో ముఖ్యమంత్రి జబిగిరంగ సభపెట్టారని అందులో ఉత్తరాంధ్రకోసం గాని భీమిలి నియోజకవర్గం గురించి గాని ఒక్క మాటైనా మాట్లాడారాలని ఆయన ప్రశ్నించారు. 2019 ఎన్నికల ముందు 175 సీట్లు పులివెందుల రాజశేఖరరెడ్డి సమాధి వద్ద నుండి విడుదల చేసారని ఇప్పుడు ఆ ప్రచారం ఎందుకు మరచారని ఆయన ప్రశ్నించారు. వైఎస్ఆర్ మహానేత ఆటువంటి నేతను వైసీపీ దూరంపెట్టిందని ఆయన ఆరోపించారు. సజ్జలరామకృష్ణారెడ్డి ఒక విలేకరి జీవితం ప్రారంభించి ఆయన అడ్డుగోడు మాటలు చూస్తూంటే నవ్వస్తూందని ఎవర్రైనా మేధావులు వింటారని ఆయనకు కనీసం అనిపించదా అని ప్రశ్నించారు. అవంతిని భీమిలి నియోజకవర్గంలో అందరూ వద్దు అని అనుకుంటు న్నారని కార్యకర్తలు అభిరుచి వెళ్లలకు పట్టుదల ఆయన తెలిపారు. సీఎం నిర్వహించిన సభ లో కనీసం 50 వేల మంది కూడా లేరని త్రీడీ గ్రాఫిక్లు చూపించి ప్రజలను మోసం చేస్తున్నారని ఆయన తెలిపారు. ఆయన కడప పులిలాడని పులి అని ఆయన ఎద్దేవాచేసారు. ఎన్నికల సంగ్రామమని భీమిలిసందే మొదలు అని చెప్పుకుంటున్నా వారు సీట్లు ఎందుకు ప్రకటించుకుండా పారిపోారని ఆయన అడిగారు. పోలవరం, ఉత్తరాంధ్ర, సుజల స్రవంతి పూర్తి అయిఉంటే ఎన్నో వేల ఎకరాలు పంటలు పండేవని ఆయన తెలిపారు. ఈ ఉత్తరాంధ్ర పేకేజీ ఇప్పటి వరకు రాలేదని ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందలేదని ఆయన తెలియజేశారు. టీడీపీ, వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ ప్రజలను మోసం చేసుకుంటూ ఎన్నికలకు వెళ్ళుతున్నారని తెలిపారు. స్టీల్ ప్లాంట్ ఎన్‌డీఏ అమ్మాలని చూసిందని స్టీల్‌ప్లాంట్‌ను నిలబెట్టింది కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో స్టీల్‌ప్లాంట్ పురుడుపోసుకుందని తెలిపారు. రైల్వేజోన్ , విజయనగరంలో ఉన్న హామీలు , గంగవరం పోర్టు ఆదానికి దోచిపెట్టారని ఆయన దుయ్యబట్టారు. చంద్రబాబు తెలంగాణాలో కేసిఆర్‌తో తగాదాలు పెట్టుకొని 10సంవత్సరాలు హక్కులు ఉన్నా తెగతెంపులు చేసుకొని ఆంధ్రకు వచ్చేశారని ఆయన తెలియజేశారు. జగన్ కడప ఎంపీగా పనిచేసినప్పుడు బెంగుళూరులో ఉండేవాడని ఆయన గుర్తు చేసారు. జగన్ జైలులో ఉన్నప్పుడు షర్మిల తన భుజాలపై వేసు కొని రాష్ట్రం అంతా తిరిగి వైసీపీ అధికారంలోకి రావడానికి కృషిచేసారని ఆయన గుర్తుచేసారు. వైఎస్ఆర్ చివర కోరిక రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేయడమే అని రాజశేఖర్‌రెడ్డి ఆశయాలను నెరవేర్చగలిగిన వ్యక్తి షర్మిల అని ఆయన తెలియజేశారు. తొరలోనే షర్మిల బస్సుయాత్ర చేస్తారని ఆమె వరదగోలలు యాత్రతోనే కాంగ్రెస్ పార్టీ విజయంసాధిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేసారు.

## మాట తప్పని మడమ తిప్పని నాయకుడు జగనన్న : ముత్తంశెట్టి

7వ పేజీ తరువాయి..

నాడు పాదయాత్ర లో గమనించిన జగనన్న ,వైఎస్సా ్సర్ చేయూత ఆసరా సున్నా వడ్డీ పధకాలు ద్వారా వారి ఆర్థిక కష్టాలు తీర్చి మహిళా అక్కాచెల్లెళ్ళు మనుసుల్లో సుస్థిరమైన స్థానాన్ని సంపాదించిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని ఈరోజు 4వ విడత ఆసరా పథకం కింద 3వ వార్డు లో 8కోట్ల 61లోల 93వేల 395రూ. నేరుగా వారి ఖాతాల్లో జమ చేయడం జరిగింది. అని ఆయన మహిళా పక్షపాతి కనుక వైసీపీ ప్రభుత్వం లో అన్నింటా మహిళలకు పెద్దపీట వేసారని రాబోయే ఎన్నికల్లో మీరంతా ఆయన పక్షాన నిలబడ ఇ ఫ్యాన్ గుర్తుపై ఓటేసి అయన్ని గెలిపించాలని జగనన్న ముఖ్యమంత్రి అవ్వాలి అంటే భీమిలిలో నన్ను ఎమ్మెల్యేగా గెలిపించాలని పిలుపునిచ్చారు. అనంతరం ముత్తంశెట్టి చేతుల మీదుగా 3వ వార్డు పరిధిలో గత మహిళా అక్కాచెల్లెళ్ళు కు 4వ విడత ఆసరా 9,61,93,395 కోట్లు రూపాయలు చెక్కును అందివ్వడం జరిగింది. ఇచ్చిన మాట ప్రకారం 4వ విడత ఆసరా అందివ్వడం తో సంతోషంగా వుందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పటానికి పాలాభిషేకం చేసి జైజగన్ జై ముత్తంశెట్టి అంటూ నినాదాలతో మహిళలు హోరెత్తించారు ఈకార్యక్రమం లో ప్రభుత్వ అధికారులు 3వ వార్డు వైసీపీశ్రేణులు, సచివాలయం కన్వీనర్లు గృహసారధులు కార్యకర్తలు అభిమానులు వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దల పేరిట సేవా కార్యక్రమాలు చేయడం వారి జ్ఞాపకాలను పదిలపరచుకోవడం..

విశాఖపట్నం, జనవరి 29, ప్రభాతవార్త

పెద్దల పేరిట సేవా కార్యక్రమాలు చేయడం వారి జ్ఞాపకాలను పదిల పరచుకోవడం ఆనందించదగ్గ విషయమని చింతపల్లి ఎంఈఒ 1 అని పిఎస్‌వి ప్రసాద్ అభిప్రాయపడ్డారు. సోమవారం చింతపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉన్న సమావేశమందిరంలో నిర్వహించిన ప్రధానోపాధ్యాయులు సమావేశం లో మాకెన మెమోరియల్ సర్వీస్ వ్యవస్థాపకులు చౌదురాయి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాద్యాయులు ఎంఎస్ ఎం పాత్రుడు వారి తండ్రి స్వర్గీయ ఎంటి పాత్రుడు మాస్తారు జ్ఞాపకార్థం ఇన్వర్టర్‌ను ఎంఈఓకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత్రుడు వారి తండ్రి ని మరలా ఉపాధ్యా లోకంలో ఈ విధంగా బ్రతికింపచేయడం ఆనందించదగ్గ విషయమన్నారుఎస్ సమావేశంలో ఎం ఈ ఒ బొండం నాయుడు పలువురు ప్రధానోపాధ్యాయులు, ఎంఆర్‌సి సిబ్బంది పాల్గొన్నారు. అంతకు ముందు ప్రధానోపాధ్యాయులకు నాడు నేడుకి సంబంధించి ప్రభుత్వం సమకూర్చిన విద్యుత్ సామాగ్రిని అందజేసి యాప్‌లో అప్లోడ్ చేయించారు.

## ఎక్స్‌యువిని విడుదల చేసిన మహీంద్రా అండ్ మహీంద్రా

జగదాంబ, జనవరి 29, ప్రభాతవార్త

భారతదేశపు ప్రముఖ ఎస్‌యువి తయారీదారు మహీంద్రా అండ్ మహీంద్రా లిమిటెడ్, ఈరోజు2024 ఎక్స్ యువి 700ని విడుదల చేస్తున్నట్ల ప్రకటించింది.2024 ఎక్స్ యువి 700కస్టమర్ అనుభవాన్ని మెరుగు పరచడంలో బ్రాండ్ యొక్కనిరంతర ప్రయత్నాలను ప్రతిబింబిస్తుంది. ఇప్పటికే విజయవంతమైన ఎక్స్ యువి 700 బ్రాండ్‌కు గణనీయ విలువనుజోడించే మెరుఐన ఫీచర్‌లను అందిస్తూ, కస్టమర్‌ల నడుమ ప్రతిధ్వనించేలా అధునాతన ఫీచరు జోడించబడ్డాయి.ఆగస్టు 2021లో విడుదల చేసినప్పటి నుండి, ఎక్స్ యువి 700 అమ్మకాలలో 1,40,000 లక్షల యూనిట్లను అధిగమించిందని, మహీం ద్రా పోర్ట్‌ఫోలియోలో ఈ మైలురాయిని సాధించిన అత్యంత వేగవంతమైన ఉత్పత్తిగా ఇది నిలిచిందని మహీంద్రా ప్రతినిధి చెప్పారు.

## ఫిబ్రవరి 14న జడ్పీ సర్వసభ సమావేశం

విశాఖసిటీ, జనవరి 29ప్రభాతవార్త

జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఫిబ్రవరి 14న నిర్వహించనున్నట్లు పరిషత్ సీఈవో ఎం.పోలి నాయుడు సోమవారం తెలిపారు. ఆరోజు ఉదయం 10.30గంటలకు విశాఖపట్నం జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం సమావేశం మందిరంలో జరుగుతుందని పేర్కొన్నారు. సర్వసభ్య సమావేశానికి సభ్యులు, ఆహ్వానితులు హాజరు కావాల్సిందగా విజ్ఞప్తి చేశారు. సమావేశానికి అన్నిశాఖల జిల్లా అధికారులు అభివృద్ధి కార్యక్రమాలు, ప్రగతి నివేదికలను సంబంధించిన పూర్తి సమాచారంతో హాజరు కావాలనీ జడ్పీ సీఈవో సూచించారు.

## జీకేవీధి పలు గ్రామాలలో బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం

### తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబుతో మాత్రమే గిరిజన ప్రాంత అభివృద్ధి సాధ్యం : విశాఖ ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి కొట్టగుల్లి సుబ్బారావు



జీకె వీధి, జనవరి 29, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుతోనే గిరిజన ప్రాంత అభివృద్ధి సాధ్యమని విశాఖ ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి కొట్టగుల్లి సుబ్బారావు అన్నారు. సోమవారం జీకేవీధి మండలంలో పాతవీధి, కొత్తూరు, దేరాల,నూతులు గ్రామాలలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ అనే కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కొట్టగుల్లి సుబ్బారావు మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికలలో ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడుని గెలిపించుకొని ముఖ్యమంత్రి స్థానాన్ని బహుమానంగా ఇవ్వాలని అందుకు తెలుగుదేశం పార్టీ శ్రేణులంతా సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలైన స్త్రీలకు ఉచిత బస్సు ప్రయాణం, జీవో నెంబర్ త్రీ అమలు చేయటం 50 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి పెన్షన్ అందించడం 18సం.ల నిండిన అన్ని కులాల వర్గాల వారికి నెలకు 1500 అందిస్తూ గిరిజనులకు సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందించే విధంగా నూటికి నూరు శాతం అమలు చేసే కార్యచరణ రూపొందించడానికి సిద్ధంగా ఉన్నారని ప్రజలకు వివరించారు. ప్రస్తుత ప్రభుత్వ హయాంలో అరాచకాలకు, హత్యలకు, మానభంగాలకు పూర్తి ప్రాధాన్యత కల్పిస్తున్నారని వ్యవస్థను భ్రష్టు పట్టించే కార్యక్రమాలు జరుగుతున్నాయని వైకాపా ప్రభుత్వాన్ని గద్దె దించే దిశగా ప్రజలు ఆలోచన చేస్తున్నారని అన్నారు. గిరిజన ప్రాంత యువతి యువకులకు ప్రాధాన్యత కల్పించేది దిశగా తెలుగుదేశం పార్టీ అధినేత ఆలోచన చేస్తున్నారని వాస్తవాలను పరిగణంలోకి తీసుకొని గిరిజన ప్రాంత అభివృద్దే ధ్యేయంగా ఆలోచన చేసి యువతి యువకులు తమ ఓటు రూపంలో తగిన శాస్తి చెప్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ కార్యదర్శి కొర్ర బలరాం, మాజీ జిల్లా కార్యదర్శి ముక్కలి మహేష్, టిఎన్ఎస్ఎఫ్ మండల అధ్యక్షులు గుంటా బుజ్జిబాబు, టిడిపి మాజీ సర్పంచ్ రైతు సంఘం అధ్యక్షులు వండలం బాలయ్య,టిఎన్ఎస్ఎఫ్ నాయకులు వినోద్, టీఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి ముక్కలి కళ్యాణి, మాజీ సర్పంచ్ నారాయణమ్మ,మొట్టడం బుజ్జిబాబు, కొర్ర రాంబాబు, గ్రామస్తులు యువతి యువకులు తెలుగింటి ఆడపడుచులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.

## సాగులో ఉన్న గిరిజన రైతులకు ఆర్వోఎఫ్ ఆర్ పట్టాలు ఇవ్వాలి

నర్సీపట్నం, జనవరి 29,ప్రభాతవార్త



సాగులో ఉన్న గిరిజన రైతులకు ఆర్వోఎస్ఆర్ పట్టాలు ఇవ్వాలని సోమవారం సిపిఎం ఆధ్వర్యంలో నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయం వద్ద నాతవరం, గొలుగొండ మండలాలకు చెందిన గిరిజన రైతులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అడిగర్ల రాజు మాట్లాడుతూ గొలుగొండ, నాతవరం మండలాలో అనేక ఏళ్లుగా గిరిజన రైతులు అటవీ పోడు వ్యవసాయం చేస్తున్నారన్నారు. కానీ ఫారెస్టు, రెవెన్యూ అధికారులు సర్వేలు జరిపి పట్టాలు ఇవ్వడం లేదన్నారు. అలాగే గొలుగొండ మండలం బుడ్డడపాడు, సుద్దలపాలెం. అడ్డరలోన గ్రామ గిరిజన రైతులు అనేక తరాలుగా ప్రభుత్వ భూమలను సాగు చేసుకొని జీవిస్తున్నారని, వీరు సాగు చేస్తున్న భూములకు సర్వే జరిపి గిరిజన రైతుల పేరున పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే సదరు భూములు గిరిజనేతరుల పేరున ఉన్నా ఆ రికార్డులను రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు సోపిరెడ్డి నారాయణమూర్తి, ఈరెల్లి చిరంజీవి, కన్నబాబు, ఎం.నాగమణి, శివ, రాము తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి ముందుకొచ్చిన దాత..




నక్కపల్లి, జనవరి 29, ప్రభాతవార్త

నక్కపల్లి జాతీయ రహదారి ఆనుకొని ఉన్న విగ్నేశ్వర ఆలయ నిర్మాణానికి ముందుకొచ్చిన ఎల్ఐసి అవ్వారి నూకరాజు దంపతులను అభినందించారు. నక్కపల్లి పట్టణంలో జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న చేనేత కాలనీలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించబడుతున్న శ్రీ విఘ్నేశ్వర ఆలయ నిర్మాణం తెలిసినదే! తన వంతు సహాయంగా రూ.10116 ఆలయ ధ్వజస్తంభ నిర్మాణానికి ఆలయ కమిటీ వారికి అందజేశారు. ఆలయ కమిటీ చైర్మన్ బద్రి, మామిడి వరహాలు, బాబు, మహేష్, త్రిమూర్తులు, వెంకటరమణ, రాజబాబు, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి అరేబియన్ సముద్రంలో రెచ్చిపోయిన సముద్రపు దొంగలు

విశాఖసిటీ, జనవరి 29ప్రభాతవార్త



ఇరాన్‌కి చెందిన మత్స్యకార ఓడ ఇమాన్‌ను సముద్రపు దొంగలు హైజాక్ చేసారు. కొచ్చికి 700 నాటికల్ మైళ్ల దూరంలో ఓడను హైజాక్ చేసారు. 17 మంది సిబ్బందిని బందీలు గా చేసారు. ఐఎన్ఎస్ సుమిత్రా, అడ్వాన్సడ్డ్ లైట్ హెలిక్వార్ ధ్రువ్‌ను రంగంలోకి భారత నౌకదళం దించారు. సమాచారం అందుకున్న వెంటనే నౌకను చుట్టుముట్టిన ఐఎన్ఎస్ సుమిత్ర, అడ్వాన్సడ్డ్ లైట్ హెలిక్వార్ ధ్రువ్ తన వీరత్వం చూపింది. సోమాలియా వైపు ఈ సముద్రపు దొంగలు ను వెళ్లగొట్టిన భారత నౌకదళం హిందూ మహాసముద్ర ప్రాంతంలో యాంటి పైరసీ అండ్ మారిటైమ్ సెక్యూరిటీ కార్యకలాపాపై మిషన్ ఇండియా నేవల్ షిప్‌లను మోహరించడం సముద్రంలో అన్ని ఓడలు తోపాటు నావికులు భద్రత పట్ల భారత నావికాదళం యొక్క సంకల్పానికి ప్రతీక

## ఎస్సీ ఎస్టీ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

### సిఐడి ఇన్‌స్పెక్టర్ జి.వి.వి.సత్యనారాయణ




రాజవొమ్మంగి, జనవరి 29, ప్రభాతవార్త

ఎస్సీ, ఎస్టీ చట్టాలపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని రాజమహేంద్రవరం సిఐడి ఇన్‌స్పెక్టర్ జి.వి.వి.సత్యనారాయణ అన్నారు. సోమవారం అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం జెడ్డంగి పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఎస్సీ ఎస్టీ చట్టాలుపై సిఐడి పోలీసులు గిరిజన ప్రజాప్రతినిధులు, గిరిజనులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా సిఐడి ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ గిరిజనులపై నేటికీ అత్యాచారాలు జరుగుతూనే ఉన్నాయన్నారు. ఎస్సీ ఎస్టీ కేసులు విచారణలో దర్యాప్తు కూడా ఆలస్యం అవడానికి గల కారణాలను వివరించారు. సెక్షన్ 3లో గిరిజనులు తినరాని పదార్థాలు తినిపించడం. త్రాగించడం, ఇంటి ముందు చెత్తవేయడం, నగ్నంగా ఊరేగింపు, పొలాలు ఆక్రమణ,గిరిజనుల ఇష్టానికి వ్యతిరేకంగా చేసే పని నేరమన్నారు. సంజ్ఞలు చేయడం, లైంగిక వేదింపులు, బడి, గుడి, వైద్యశాలలో అడ్డుకోవడం కూడా నేరమన్నారు. ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు రుజువైతే 6నెలలు శిక్ష, జరిమానా విదించవచ్చునన్నారు. ఐపిసి కంటే అట్రాసిటీ కేసులో శిక్ష ఎక్కువని, బెయిల్ కూడా కష్టతరమన్నారు.టోల్ ఫ్రీనెంబరు 1930కు ఫోన్ చేసి గిరిజనులు తమ సమస్యను తెలుపవచ్చునన్నారు. సెక్షన్.4పై వివరించారు. ఈశిక్షణ ముఖ్యఉద్ధేశ్యం గిరిజనులు పట్ల ఇతరులు సామాజిక న్యాయం సహోదర బావం కలిగి ఉండాలన్నారు. ఆన్‌లైన్ అప్పులుపై మోసపోకూడదన్నారు. ఇతరులకు మన ఫోన్‌నెంబరు ఇవ్వరాదన్నారు. మండల తహశీల్దారు వై.వి.సుబ్రమణ్యాచారి మాట్లాడుతూ చట్టాలు అవసరమైతేనే వినియోగించుకోవాలన్నారు. దుర్వినియోగం చేయరాదన్నారు. జెడ్డంగి సర్పంచ్ మురళీకృష్ణ మాట్లాడుతూ మనల్ని మనం రక్షించుకోవడానికి చట్టాలను రూపొందించారన్నారు. జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి మాట్లాడుతూ మన గిరిజన చట్టాలు మనకు తెలియాలన్నారు. గిరిజన సంఘ నేతతెడ్ల రాంబాబు మాట్లాడుతూ చట్టాలు తెలియాలని, తప్పుడు కేసులు తగదన్నారు. గడుఒకుర్తి సర్పంచ్ సవిరాల చంద్రుడు మాట్లాడుతూ మహిళలు రక్షణకు రూపొందించిన చట్టాలు వాటి అమలుని వివరించారు. గిరిజన సంఘ రాష్ట్ర అద్యక్షులు లోతా రామారావుమాట్లాడుతూ గ్రామస్థాయిలో చట్టాలుపై పోలీసులు అవగాహనను కల్పిస్తున్నారన్నారు. 1/70 చట్టం నిర్వీర్యం అవుతుందని, నేటికీ పీసా కమిటీలు లేవన్నారు. పీసాకమిటీల ఉపయోగాన్ని వివరించారు. జెడ్డంగి ఎస్ఐ టి.రఘునాధరావు మాట్లాడుతూ బ్రిటిషు చట్టాలను మనం వాడకుండా డా.బి.ఆర్ అంబేద్కర్ ద్వారా రూపొందిన బారత రాజ్యాంగంలో చట్టాలు నేడు అమలు అవుతున్నాయన్నారు. ఈకార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ జి.వి.వి.సత్యనారాయణ, ఎస్ఐ కె.వి.వి.శ్రీనివాస్, హెచ్‌సి జి.సత్యనారాయణ, తహశీల్దారు వై.వి.సుబ్రమణ్యాచారి,జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి, సర్పంచులు కొంగర మురళీకృష్ణ, కోండ్ల సూరిబాబు, లోతా రామారావు, సవిరాల చంద్రుడు, జెడ్డంగి ఎస్ఐ టి.రఘునాధరావు, మహిళా పోలీసులు, జెడ్డంగి హెడ్‌కానిస్టేబుల్ సుబ్బారావు, కానిస్టేబుల్ ప్రసాద్‌రెడ్డి, 150 మంది గిరిజనులు పాల్గొన్నారు.



## ఐఐటి కాన్పూపర్‌తో సాంసంగ్ ఎం ఓ యు

విశాఖపట్నం, జవవరి 29, ప్రభాతవార్త

శాంసంగ ఆర్ అండ డి ఇన్సిట్యూట్ నోయిడా (ఎస్ఆర్ఐ నోయిడా) ఐఐటి కాన్పుర్ ద్వారా ఉమ్మడి పరిశోధన ప్రాజెక్టులను కలిగి ఉన్న కీలక వృద్ధి రంగాలపై దృష్టి పెట్టడానికి ఐదు సంవత్సరాల కాలానికి ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కాన్పూర్ తో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. విద్యార్థులు అధ్యాపకులు శాంసంగ్ ఇంజనీర్లు, విద్యార్థులు పరిశ్రమలకు సిద్ధంగా ఉండటానికి సహాయం చేస్తున్నారు. ఈ పరిశోధన ప్రాజెక్టులు ఆరోగ్యం, విజువల్ ఫ్రేమ్ వర్క్, బీ టూ బి భద్రత, జనరేటివ్ ఏఐ క్లౌడ్ వంటి అత్యాధునిక సాంకేతిక రంగాల వంటి ప్రాంతాలను విస్తరించి ఉంటాయి పరిశోధనా కార్యక్రమలతో పాటు, క్లౌడ్ ఏఐ ఇతర అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలో సహా కీలకమైన టెక్నాలజీ డొమైన్‌లలో శామ్‌సంగ్ ఇంజనీర్‌ల నైపుణ్యాన్ని పెంపోందించడానికి మార్గాలను సృష్టించడం సాంసంగ్ ఐఐటి కాన్పూర్ ఈ అవగాహన ఒప్పందం లక్ష్యం అని ఆయా సంస్థల ప్రతినిధులు వెల్లడించారు.

## తమ ఇనీషియల్ పబ్లిక్ ఇష్యూ ను జనవరి 30,2024న తెరవనున్న బిఎల్‌ఎస్‌ఈ

విశాఖపట్నం, జనవరి 29, ప్రభాతవార్త

బిఎల్ఎస్ఈ సర్వీసెస్ లిమిటెడ్ జనవరి 30 2024 మంగళవారం నాడు తమ ఈక్విటీ షేర్ల ఇనీషియల్ పబ్లిక్ ఇష్యూకి సంబంధించి బిడ్, ఆఫర్ ను తెరవనుంది. ముఖ విలువ రూ. 10ఉన్న ఈక్టిఈ షేర్‌ల మొత్తం ఇష్యూ పరిమాణం 2,30,30,000 ఈక్విటీ షేర్‌ల వరకూ ఉంటుంది యాంకర్ ఇన్వెస్టర్ బిడ్డింగ్ తేదీ సోమవారం జనవరి 29, 2024 బిడ్, ఆఫర్ సబ్స్క్రిప్షన్ కోసం మంగళవారం జనవరి 30, 2024న తెరవబడుతుంది. ఫిబ్రవరి 1, 2024 గురువారం ముగుస్తుంది బిఎల్ఎస ఈ ఇష్యూ యొక్క ప్రైస్ బ్యాండ్ ఒక్కో ఈక్విటి షేరుకు రూ. 129 నుంచి రూ. 135 వరకు నిర్ణయించబడింది కనిష్టంగా 108 ఈక్విటీ షేర్లు , ఆ తర్వాత 108 ఈక్విటీ షేర్ల గుణిజాలలో బిడ్లు వేయవచ్చు యునిస్టోన్ క్యాపిటల్ ప్రైవేట్ లిమిటెడ్ ఈ ఇష్యూకు ఏకైక బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్‌గా వ్యవహరిస్తోంది.

## రాజ్యాంగం కల్పించిన హక్కులు చట్టాలు

### గిరిజనుల్లో అవగాహన అవసరం సిఐడి డిఎస్‌పి ఎం.నాగేంద్రభూపాల్




పాడేరు,జనవరి29,ప్రభాతవార్త

షెడ్యూల్ ప్రాంతంలో నివసిస్తున్న గిరిజనులకు రాజ్యాంగం ప్రత్యేక హక్కులు,చట్టాలను రూపొందించి ఉన్నాయని అయితే వాటిపై గిరిజనులకు అవగాహన లేకపోవడంతో సమస్యలకు గురౌతున్నారని చట్టాలు,హక్కులపై గిరిజనుల్లో అవగాహన అవసరమని నేరపరిశోధన విభాగం విశాఖ సిఐడి డిఎస్‌పి ఎం.నాగేంద్రభూపాల్ పేర్కొన్నారు.సోమవారం పాడేరు ఎంపిడిఒ కార్యాలయం సమావేశ మందిరంలో సిఐడి ఆధ్వర్యంలో గిరిజనుల హక్కులు,చట్టాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డిఎస్‌పి ఎం.నాగేంద్రభూపాల్ మాట్లాడుతూ గిరిజనులకు ఎస్సీ,ఎస్టీ ఎట్రాసిటీ నమోదు చట్టం,గిరిజనుల భూములురక్షణ భూబదలాయింపు 1/70 చట్టం,పీసా చట్టం,షెడ్యూల్ కులాల అత్యాచార నిరోధిక చట్టం,అటవీ హక్కుల చట్టంవిద్యా హక్కుల చట్టం,గ్రామాల అభివృద్ధికి సంబంధించిపంచాయితీ రాజ్ చట్టం తదితర అనేక చట్టాలు రాజ్యాంగంలో పొందు పరిచి ఉన్నాయని ఈ చట్టాలపై అవగాహన లేక హక్కులను గిరిజనులు కోల్పోతున్నారని డిఎస్‌పి నాగేంద్ర భూపాల్ అవేధన వ్యక్తం చేసారు.దేశంలో 710 గిరిజన తెగలు ఉంటే ఆంధ్రాలోనే 35 గిరిజన కులాలు ఉన్నాయన్నారు.వీటిలో మన రాష్ట్రంలో కొండరెడ్డి,నవర,పోర్జ,గదబ,చెంచు,కోందు, ఆదిమ గిరిజనులు వెనుక బడి అనాగరికులుగా తక్కువ అక్షరాస్యత,ఆర్ధికంగా వెనుక బడి ఉండటంపూర్వ వ్యవసాయ పద్దతులు అవలంభించడం భౌగోళికంగా ఒంటరితనంగా జీవించడంలాంటి జీవన శైలీ నేటికీ సాగుతుందని డిఎస్పీ నాగేంద్ర భూపాల్ అన్నారు.దీనికి కారణం చట్లాపై గిరిజనుల్లో అవగాహన లేకపోవడమే కారణమన్నారు.ఈ సదస్సులో పాడేరు మండల తహశీల్దార్ వంజంగి త్రినాధనాయుడు,గిరిజన సంఘం నాయకులు ఎస్,సుందరరావు,గిరిజన సమాఖ్యానాయకులు కూడా రాధాకృష్ణ మాట్లాడుతూ సిఐడి అధికారులు గిరిజనులకు చట్టాలు,హక్కులపై అవగాహన కల్పించడం ఎంతో సుభపరిణామం అని వారు అన్నారు.ఈ సదస్సు ఏర్పాటు చేయడం పై హర్షం వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ.కొండలరావు,పాడేరు ఎంపిడిఒ సాయినవీన్,పాడేరు పోలీస్‌సబ్ ఇన్‌స్పెక్టర్ జి.లక్ష్మణరావు,సిఐడి ఎస్ఐ పివి అప్పారావు,హెచ్‌సి ఆర్.మధుసూధనరావు,కానిస్టేబుల్ హేమలత గిరిజన విద్యార్థులు,ఉద్యోగులు పాల్గొన్నారు.




## ఐటిడిఎ వద్ద ఆటో స్టాండ్‌ను తొలగించవద్దు

### ఆదివాసీ ఆటో కార్మికుల సంక్షేమ సంఘం



పాడేరు,జనవరి29,ప్రభాతవార్త

పాడేరు ఐటిడిఎ కార్యాలయం సమీపంలో ఆదివాసీ ఆటో కార్మికులు ఖాళీగా ఉన్న స్థలంలో గత దశాబ్దాలుగా ఆటో స్టాండ్ ఏర్పాటు చేసుకుని జీవనోపాధి సాగిస్తున్న ఆటో స్టాండ్‌ను అధికారులు తొలగించడానికి చేస్తున్న ప్రయత్నాలను ఉపసంహరించుకోవాలని ఆదివాసీ ఆటో కార్మికుల సంక్షేమ సంఘం నాయకులు డిమాండ్ చేసారు.ఉన్నత చదువులు చదువుకుని ఉద్యోగాలు రాక నిరుద్యోగంతో ఉన్నామని కుటుంబాలను పోషించుకోవడానికి ఆటోలను నడు పుకుంటూ జీవనం సాగిస్తున్నామన్నారు.అయితే గత ధశాబ్దాలుగా ఐటిడిఎ కార్యాలయం సమీపంలో ఆటో స్టాండ్‌ను ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తున్నామన్నారు.ఈ ఆటో స్టాండ్ లో కొంత స్థలం సులాబ్ కాంప్లెక్సు పేరుతో దారాదత్తం చేసారని తాజాగా మిగిలిన ఆఓ స్టాండ్ కాఫీ స్టాల్ నిర్మాణానికి స్థలాన్ని ఏవిధంగా కేటాయించారని ఆదివాసీ ఆటో కార్మికులు ప్రశ్నిస్తున్నారు.ఇప్పటికైనా ఉన్నతధికారులు స్పందించితమ నర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని లేకుంటే ఆటోలు ద్వారా జీవనోపాధి పొందుతున్న గిరిజన నిరుద్యోగ యువత కుటుంబాలు వీధిన పడతాయని ఆదివాసీ ఆటో కార్మికులు విజ్ఞాప్తి చేసారు.

## నిరుద్యోగ యువతకు టెక్నికల్ ట్రైనింగ్ : ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేక్



పాడేరు,జనవరి29,ప్రభాతవార్త

ఆంధ్ర ప్రదేశ్ నైపుణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో వివిధ రంగాలలో సాంకేతిక శిక్షణకు నిరుద్యోగ యువతి నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని ఐటిడిఏ పిఓ వి.అభిషేక్ సోమవారం తెలిపారు. ఇంటర్మీడియట్ పాసైన అభ్యర్థులకు ఫ్రంట్ లైన్ ఆఫీస్ అసోసియేట్స్ చింతపల్లిలోను, 8వ తరగతి ఉత్తీర్ణులైన వారికి ఎలక్ట్రిషియన్ శిక్షణ అరకువ్యాలీలోను, 10వ తరగతి ఉత్తీర్ణులైన అభ్యర్థులకు డేటా ఎంట్రీ ఆపరేటర్ శిక్షణ పాడేరులోను, 8వ తరగతి అర్హతి కలిగిన అభ్యర్థులకు పాడేరులోను లైట్ మోటార్ వెహికల్ డ్రైవింగ్ శిక్షణను అందిస్తామని పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు సంబంధిత మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఫిబ్రవరి 7వ తేదీలోగా దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. శిక్షణ పర్య వేక్షణకు ఎం.సతీష్ కుమార్ను ప్లేస్మెంట్ అధికారిగా నియమించామని ఇతర వివరాలకు 93983 38105 మొబైల్ నంబరులో సంప్రదించాలని అన్నారు. నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం అందిస్తున్న శిక్షణను పొంది ఉపాధి అవకాశాలు పొందాలని స్పష్టం చేశారు.

## ప్లాంట్ డాక్టర్స్ డైరీని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



పాడేరు,జనవరి29, ప్రభాతవార్త

వ్యవసాయ శాఖ ప్లాంట్ డాక్టర్స్ డైరీ 2024ను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సోమవారం ఆయన చాంబరులో ఆవిష్కరించారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన చిరుధాన్యాలతో వంద రకాల రుచికరమైన వంటల పుస్తకాన్ని వ్యవసాధికారుల 2024 క్యాలెండరును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిరుధాన్యాలతో తయారు చేసే వివిధ రకాల పంటలపై ముద్రించిన పుస్తకం ప్రజలకు ఉపయుక్తంగా ఉంటుందని అన్నారు. కొర్రలు, సామలు, అరికలు, రాగులు, సజ్జలు, జొన్నలు వంటి చిరుధాన్యాలతో రుచికరమైన, ఆరోగ్యకరమైన వంటలపై రూపొందించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి ఎస్.బి.ఎస్.నంద్, సహాయ సంచాలకులు కె.జాహ్నవి, పి.మోహనరావు, వ్యవసాయాధికారుల అసోసియేషన్ సెక్రటరీ ఎల్.ఆర్.బి. పాత్రుడు, వైస్ ప్రెసిడెంట్ మధు, 11 మండలాల వ్యవసాయాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

పాడేరు,జనవరి29,ప్రభాతవార్త

పెదబయలు మండలంలో రెండు అంగన్వాడీ పోస్టులు భర్తీలకు నోటిఫికేషన్ విడుదలయిందని ఇంచార్జి సీడీపీఓ కె.సింహాచలం సోమవారం ప్రకటన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ పోస్టులకు గాను స్థానికులై ఉండాలని, పదవితరగతి ఉత్తీర్ణత కలిగి నిర్దేశించిన గ్రామంలో వివాహహితురాలై ఉండాలన్నారు. దరఖాస్తులు ఆన్ లైన్ లేదా తపాలా లేదా నేరుగా తమ కార్యాలయానికి ఫిబ్రవరి పదవ తేదీ సాయంత్రం 5గంటల లోగా దరఖాస్తు అందజేయాలని దరఖాస్తు సకాలంలో పెట్టని వారి దరఖాస్తులు పరిశీలించడం ఉండదని ఇంచార్జి సీడీపీఓ కె.సింహాచలం స్పష్టం చేశారు. మండలంలో సీతాగుంట పంచాయితీ ముసిడిపుట్టులో మెయిన్ అంగన్వాడీ లక్ష్మీపేట పంచాయితీ కీలుములు గ్రామానికి ఖాళీగా ఉన్న పోస్టులకు భర్తీకి చర్యలు తీసుకోవాలని ఉన్నత అధికారుల నుండి ఆదేశాలు వెలువడినట్లు తెలిపారు. ఈ పోస్టులకు గిరిజన అభ్యర్థులై ఉండాలన్నారు.

## బిఎస్ఎన్ఎల్ నిర్వాకం దారుణం.. వినియోగదారుల కష్టాలు వర్ణనాతీతం

### నష్టపోతున్న వినియోగదారులు



పాడేరు,జనవరి29,ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు మండలంలో బిఎస్ఎన్ఎల్ సేవలు అందించడంలో తీవ్ర జాప్యం జరుగుతూ ఉండడం వల్ల దాని పర్యావసనం వినియోగదారులు అనుభవించవలసిన దుస్థితి ఏర్పడిందని ఆదివాసి యువజన నాయకులు కె.పృథ్వీరాజు పేర్కొన్నారు. అయన మాట్లాడుతూ నెల రోజులు రీఛార్జ్ చేసుకుంటే కేవలం ఏడు రోజులు మాత్రమే సిగ్నల్ పనిచేస్తుందని, మిగిలిన రెండు వారాలు సిగ్నల్ లేక అనేక ప్రభుత్వ ప్రయివేటు సేవలు స్తంభించిపోతున్నాయని అత్యవసర సేవలకు విఘాతం కలుగుతుందని అయన ఆవేదన వ్యక్తం చేశారు.నెల వారీగా రీచార్జ్ చేస్తూ సెల్ వాడుదామన్నా అవకాశం లేకపోవడంతో డబ్బులు వృధాగా పోతున్నాయని వినియోగదారులు లబోదిబోమంటున్నారనీ పృథ్వీరాజ్ అన్నారు. ఎన్నిసార్లు బిఎస్ఎన్ఎల్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ సేవలు మెరుగు పడక పోగా ఇంక దిగజారిపోతున్న పరిస్థితి నెలకొంటుందన్నారు. ఏకంగా వారం పది రోజులు ఏకధాటిగా సిగ్నల్ లేకపోవడం వల్ల బ్యాంకుల్లోనూ ఇతర ఆదార్, రేషన్, తదితర గుర్తింపు కార్డులకు ఫోన్ నెంబర్ లింకు కావడం వల్ల సిగ్నల్ లేని కారణంగా ఓటీపీలు రాక అనేక పనులు సేవలు అందుబాటులో లేదని వినియోగదారులు లబోదిబోమంటున్నారన్నారు 28 రోజులకు గాను రూ.150 రీఛార్జ్ చేస్తే కనీసం 10 రోజులు కూడా బిఎస్ఎన్ఎల్ సేవలు ఇవ్వకపోవడం మిగిలిన 18రోజుల డబ్బు ఎటు పోతుందని అయన ప్రశ్నించారు. బిఎస్ఎన్ఎల్ రూపంలో డబ్బు నిలువు దోపిడీ జరుగుతుందన్నారు వినియోగ దారులు మోసపోతున్న బిఎస్ఎన్ఎల్ వ్యవహారంపై ప్రభుత్వం ఎటువంటి విచారణ, దర్యాప్తు జరపకపోవడం దేనికి సంకేతమని వినియోగదారులు ప్రశ్నిస్తున్నారు. గత ఆరేళ్ల నుండి గోమంగి గ్రామ బిఎస్ఎన్ఎల్ సేవలు దారుణంగా ఉందని దీనికి తోడు పెదబయలు మండల కేంద్రంలో ఉన్న బిఎస్ఎన్ఎల్ సిగ్నల్ కూడా పనిచేయకపోవడం చాలా విచారకరమని అన్నారు. ఇప్పటికైనా యజమాన్యం స్పందించి బిఎస్ఎన్ఎల్ సేవలు సమర్థవంతంగా నడిపించేందుకు యధాస్థితిలో తీసుకురావడానికి చర్యలు తీసుకోవాలని లేదా సిగ్నల్ లేని రోజుల్లో వినియోగదారుల రీఛార్జ్ నగదు కట్ చెయ్యకుండా కొనసాగించాలని అయన డిమాండ్ చేశారు.

## ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించాలి : జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి

### మార్చి1 నుండి 20తేదీ వరకు ఇంటర్ పరీక్షలు - ఫిబ్రవరి 11 నుండి 20వ తేదీ వరకు సాధారణ కోర్సులకు సంబంధించి ప్రాక్టికల్స్ పరీక్షలు 5వ తేదీ నుండి 20వ తేదీ వరకు ఒకేషనల్ కోర్సుల ప్రాక్టికల్ పరీక్షలు

అనకాపల్లి, జనవరి 29, ప్రభాతవార్త

మార్చి నెలలో నిర్వహించే ఇంటర్మీడియట్ పరీక్షలు, ఫిబ్రవరి నెలలో నిర్వహించే ప్రాక్టికల్ పరీక్షలు సజావుగా ప్రశాంతంగా జరిగేలా తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. సోమవారం జరిగిన స్పందన కార్యక్రమం తర్వాత ఆయన మాట్లాడుతూ విద్యాశాఖ పోలీసు విద్యుత్ శాఖల సమన్వయంతో పగడ్బందీ ఏర్పాట్లు చేయాలన్నారు. పరీక్షల సమయంలో విద్యార్థులకు అనుకూలంగా ఆర్టీసీ బస్సులు నడపాలని ఏపీ ప్రజా రవాణా శాఖ రీజనల్ మేనేజర్ను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో తగిన తాగునీటి సరఫరా చేయాల్సిందిగా జీవీఎంసీ అర్బన్ అధికారులను ఆదేశించారు. పరీక్షలు నిర్వహించే రోజులలో కళాశాలల్లో విద్యుత్ సరఫరాకు ఎటువంటి అంతరాయం లేకుండా చూడాలని ఏపీ ఈపీడీసీఎల్ అధికారులను ఆదేశించారు. అవసరమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, పరీక్షల సమయంలో జిరాక్స్ షాప్లకు పాటు రెవెన్యూ అధికారి, ఎస్పీ, విద్యాశాఖ అధికారులు పాల్గొనాలని ఆదేశించారు. ఆర్ఐఓ బి.సుజాత మాట్లాడుతూ ఫిబ్రవరి 2వ తేదీన ఎథిక్స్ హ్యూమన్ వాల్యూస్ పరీక్ష 3న ఎన్విరాన్మెంటల్ ఎడ్యుకేషన్ పరీక్ష, 22న సమగ్ర శిక్ష ఒకేషనల్ (ట్రేడ్ ఎన్ స్కిల్ లెవెల్ 4 థియరీ పరీక్షలు జరుగుతాయని తెలిపారు.

## ఫిబ్రవరి 9న డీవార్మింగ్ డే పాటించాలి : జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి



అనకాపల్లి, జనవరి 29, ప్రభాతవార్త

ఫిబ్రవరి 9న నిర్వహించే డీ-వార్మింగ్ డే రోజున పిల్లలందరికి నులిపురుగుల నుండి రక్షణకు ఆల్బెండజోల్ మాత్రలు తప్పక వేయాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి పిలుపునిచ్చారు. సోమవారం స్పందన కార్యక్రమంలో ఆయన జెసి ఎం.జాహ్నవి, డిఆర్ఓ బి.దయానిధితో కలిసి ఆరోగ్యవంతమైన పిల్లల కోసం నులిపురుగుల నుంచి పోస్టర్ ఆవిష్కరించారు. 1సం. నుండి 19 సం.ల లోపు వయసు పిల్లలు, కిశోర బాలలకు ఆల్బెండజోల్ 400మి.గ్రా. మాత్ర అంగన్వాడీలు, పాఠశాలలు, కళాశాలలో ఉచితంగా ఇస్తారని చెప్పారు. ఈ రోజులలో డీవార్మింగ్ చేయబడని పిల్లలు కిశోర బాలలకు ఫిబ్రవరి 16 తేదీలో జరిగే మాప్-అప్ రోజు ఫిబ్రవరి 16న మాత్రను వేయాలన్నారు. ఆల్బెండజోల్ పిల్లలకు, పెద్దలకు సురక్షితమైన మాత్ర. ఈ మాత్రలు పిల్లలకు అంగన్వాడీలు, పాఠశాలలు, కళాశాలలో ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏ హేమంత్ మాట్లాడుతూ నులిపురుగుల సంక్రమణ ఎక్కువగా ఉన్న పిల్లలు కిశోర బాలలకు మాత్ర వేసుకున్న తరువాత వికారం, కొద్దిగా కడుపునొప్పి, వాంతులు, విరేచనాలు, నీరసం లాంటివి కలిగే అవకాశం ఉంది. ఇవి కొద్దిసేపటిలో తగ్గిపోతాయని చెప్పారు. మరింత సమాచారానికి ఏ.ఎన్.ఎం., ఆశా, అంగన్వాడీ కార్యకర్తలను సంప్రదించాలన్నారు.

## నాటుసారా 15 మద్యం బాటిళ్లు స్వాధీనం

హుకుంపేట, జనవరి 29, ప్రభాతవార్త



నాటుసారా 15 బాటిళ్ల మద్యం విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఎస్సై సతీష్ పేర్కొన్నారు. సోమవారం వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని బి.బొడ్డాపుట్టు పంచాయతీ దబ్బగరువు గ్రామానికి చెందిన కొర్రా ఈశ్వరరావు వద్ద 15 లీటర్ల సారా, 15 మద్యం బాటిళ్లు, అదే గ్రామానికి చెందిన చిన్న దొన్నన్న వద్ద 35లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈగ్రామంలో నాటుసారా, బెల్టు షాపు నిర్వహిస్తున్నారని సమాచారంతో తనిఖీలు చేపట్టగా వీరు విక్రయిస్తున్నట్లు సమాచారం మేరకు పట్టుకున్నామని మనిపెమన్నారు. ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసి సోమవారం రిమాండ్కు తరలించామని తెలిపారు. గ్రామాల్లో బెల్టు షాపులు, నాటుసారా విక్రయాలు నిర్వహించినా వారిపై చర్యలు తీసుకొని కేసులు పెడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్పందన అర్జీల పరిష్కారం వేగవంతం : జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి

### స్పందనకు 532 అర్జీలు



అనకాపల్లి, జనవరి 29, ప్రభాతవార్త

స్పందన కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులు, దరఖాస్తులను మరింత వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ తిరస్కరించిన దరఖాస్తులకు తిరస్కరణకు గల కారణాలను తెలియజేయాలన్నారు. కలెక్టర్తో పాటు జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి, డిఆర్ఓ బి.దయానిధి కెఆర్సిసి ఎస్.డి.సి ఏ.మహేష్ స్పందన అర్జీలను స్వీకరించారు. ఈరోజు స్పందన కార్యక్రమానికి 532 అర్జీలు వచ్చాయి. స్పందన కార్యక్రమంలో అందరు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## సీతంలో ఉత్తమ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

మాధవధార, జనవరి 29, ప్రభాతవార్త



సీతం ఇంజనీరింగ్ కళాశాలలో గత సంవత్సరం విద్యలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 28 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి 5వేలు రూపాయలు చెప్పున మజ్జి రామారావు, బొత్స గురునాయుడు మెమోరియల్ స్కాలర్షిప్-2024 ప్రతిభా పురస్కారాలు ప్రధానం చేశారు. కళాశాలలో సోమవారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సత్య విద్యా సంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ డా.బొత్స ఝాన్సీ లక్ష్మి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. తరువాత ఆమె చేతుల మీదుగా విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందించారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థులు అంతా క్రమశిక్షణతో మెలిగి, చదువుపట్ల శ్రద్ధ కనపరుస్తూ మెరుగైన జీవితాన్ని సోపానం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ప్రతిభ కనపరిచిన విద్యార్థులు మాట్లాడుతూ విద్యని, ఉపాధిని అందిస్తున్నటువంటి సత్య విద్యా సంస్థ లకు ఎంతగానో ఋణపడి ఉంటామని అది మా అదృష్టమని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరక్టర్ డా.మజ్జి శశిభూషణరావు, మజ్జి అనురాధ, బొత్స పూజిత, సీతం కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.వి.రామమూర్తి, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పేదల ఉజ్వల భవిష్యత్తుకు భాజపా ప్రోత్సాహం : ఎంపీ జీవీఎల్



గాజువాక, జనవరి 29,ప్రభాతవార్త

విశాఖ స్టీల్ప్లాంట్ను లాభాల బాటలో నడిపింది బీజేపీనేనని ఎంపీ జీవీఎల్ నరసింహారావు అన్నారు. స్టీల్ప్లాంట్ నిర్వీర్యం కావటానికి కాంగ్రెస్, వామపక్షాల నిరంకుశ వైఖరే కారణమని మండిపడ్డారు. జీవీఎంసీ పరిధి పాత కర్నవాని పాలెం బీజేపీ కార్యాలయంలో ఉజ్వల యోజన పథకం కింద లబ్ధిదారులకు గ్యాస్ కనెక్షన్ల పంపిణీ కార్యక్రమం నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా జీవీఎల్ మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు అప్పటి మంత్రులు కమిషన్లకు అలవాటు వ్యవస్థలను నాశనం చేస్తున్నప్పుడు వామపక్షాలు ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ను కాపాడిందీ, కాపాడేది బీజేపీనేనని చెప్పారు. బ్లాస్ ఫర్నేస్- ఏర్పాటుతో ప్లాంట్ మరింత పురోభివృద్ధి చెందుతుందన్నారు. ప్లాంట్పై అనవసర వ్యాఖ్యలు చేస్తున్న కాంగ్రెస్, వామపక్షాలపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. ఆటో డ్రైవర్లకు ఆయుస్మాన్ భారత్ పథకం ద్వారా ఐదు లక్షల రూపాయల ఉచిత వైద్య సదుపాయం కార్డులను అందజేసారు. కార్యక్రమంలో సోంబాబు, జీలకర్ర రమణ, భువనేశ్వరి, బొండా ఎల్లాజీ, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆయుష్మాన్ భారత్ కార్డులను ఆటో డ్రైవర్లకు అందజేశారు.

## దళిత కాలనీలోని సమస్యలు పరిష్కరించాలని జడ్సికి వినతి

గాజువాక, జనవరి 29,ప్రభాతవార్త



జీవీఎంసీ 69వ వార్డు దళిత సంఘాల ఆధ్వర్యంలో దళిత కాలనీలో ఉన్న సామాజిక భవనాలు, రోడ్లు కాలువలు, ఓపెన్ జిమ్ సమస్యలపై జీవీఎంసీ జోన్-6 కమిషనర్ సింహాచలంకు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మారిటిపూడి పరదేశి, పెట్ల అర్జున్రావు, ములకలపల్లి వెంకటేష్, రామారావు పాల్గొన్నారు.

## చింతలగున్నలు గ్రామంలో వైద్య శిబిరానికి విశేష స్పందన



పాడేరు,జనవరి29,ప్రభాతవార్త

మినుములూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని చింతగున్నలు గ్రామంలో మినుములు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి గోపాలకృష్ణ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఇటీవల కాలంలో గ్రామంలో సాదరణ వ్యాధుల సంఖ్య పెరగడంతో సిబ్బంది వైద్యాధికారికి సమాచారం ఇవ్వడంతో వైద్యాధికారి తన సిబ్బందితో ఈరోజు గ్రామానికి చేరుకొని 69 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగింది. ఇందులో 46 మందికి రాపిడి టెస్టులను చేయగా సాదరణ జ్వరంగా గుర్తించడం జరిగింది. ఇతర వ్యాధులతో బాధపడుతున్న ఇద్దరినీ పాడేరు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాల్సిందిగా సూచించారు. గ్రామంలో ప్రతి ఇంటికి లోపల గదుల్లో ఏసీఎం 5% దోమల మందులు పిచికారి చేయించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి గ్రామస్తులతో సమావేశమై తరచుగా వివిధ రకాల వ్యాధుల బారిన గ్రామస్తులు పడుతున్నారని, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మందు పిచికారి చేయించుకున్నప్పుడు ప్రతి ఒక్కరు ఇంటి లోపల దోమల మందు పిచికారి చేయించుకోవాలని, నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలని, గ్రామస్తులు అందరు కూడా పరిశుభ్రంగా ఉండాలని, మరగపెట్టిన నీటిని మాత్రమే తాగాలని, ఏదైనా వ్యాధి సంక్రమిస్తే వెంటనే స్థానిక ఆరోగ్య సిబ్బందికి తెలియపరిచి ప్రభుత్వం ద్వారా ఉచితంగా వైద్యం పొందాలని, మూఢనమ్మకాలను నమ్మవద్దని ఆయన గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ వరలక్ష్మి హెల్త్ అసిస్టెంట్ శెట్టి నాగరాజు, ఎస్పీ పడాల్, నాగరాజు, వై.వి రమణ, జేవి చలం, లాలి పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

హుకుంపేట, జనవరి 29, ప్రభాతవార్త



గ్రామల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి పెట్టిందని, మండలంలోని ముమ్మరంగా అభివృద్ధి పనులు జరుగుతుందని ఎంపిపి కూడా రాజుబాబు, జడ్పిటీసీ సభ్యుడు రేగం మత్స్యలింగం అన్నారు. సోమవారం మండలంలోని తాడిపుట్టు పంచాయితీ గడుగుపల్లి గ్రామంలో మండల పరిషత్ నిధులతో మంజురైన రూ.2లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను వారు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని జిల్లా పరిషత్, మండల పరిషత్ నిధులతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, మంచినీరు పథకాలు మంజురు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిటీసీ కిలగడ సింహాచ లం,సర్పంచ్ సోమేలి సత్యవతి, నాయకులు లక్ష్మయ్య, నీలకంఠం తదితరులు పాల్గొన్నారు.

## శంకర్ ఫౌండేషన్లో వర్క్ షాప్

పీఎం పాలెం, జనవరి 29, ప్రభాతవార్త



నాయుడు తోట శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఒకరోజు వర్క్ షాప్ నిర్వహించారు. సోమవారం నిర్వహించిన ఈ వర్క్షాప్లో ఆప్తామాలజీలో క్లినికల్ అప్డేట్స్పై వర్క్షాప్ నిర్వహించారు. ఈ వర్క్ షాప్లో శంకర్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ ట్రస్ట్ ఆత్మకూరి కృష్ణకుమార్, ఆత్మకూరు విజయ్కుమార్, జిఎం ఏ రాధాకృష్ణన్, పాల్గొని మాట్లాడుతూ శంకర్ ఫౌండేషన్లో క్లినికల్ సేవలను అభివృద్ధి చేసి, సమాజంలో అందత్వాన్ని నిర్మూలనకు పాటుపడుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి జిల్లా ప్రోగ్రామ్స్ ఆఫీసర్, పారామెడికల్ ఆప్తాల్మిక్ ఆఫీసర్లు, కంటి వెలుగు పారామెడికల్, మెడికల్ ఆప్తాల్ మిక్ అసిస్టెంట్లు, ఈ వర్క్ షాప్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి డిపిఎం, నేత్ర వైద్య అధికారులు చేస్తున్న సేవలను ప్రశంసించారు. డాక్టర్ కృష్ణ ప్రసాద్, డాక్టర్ రవీంద్ర, డాక్టర్ శిరీష, డాక్టర్ కృష్ణ, డాక్టర్ సువర్ణ, డాక్టర్ సౌమ్య వర్క్షాప్లో శంకర్ ఫౌండేషన్లో క్లినికల్ అభివృద్ధి, ఆప్తామాలజీలో విప్లవాత్మక మార్పులను వివరించారు. ఈ కార్యక్రమంలో శంకర్ ఫౌండేషన్ సూపరింటెండెంట్ డాక్టర్ వి మీనాక్షిని, అనకాపల్లి జిల్లా డిపిఎం డాక్టర్ జివి రమణ కుమార్, పార్వతీపురం డిపిఎం డాక్టర్ కే సుకుమార్, డిపిఎం డాక్టర్ విశ్వేశ్వర నాయుడులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమాన్ని కేవీ. వేణుగోపాల్ సమన్వయ పరచగా, సీనియర్ మేనేజర్ అప్పలరాజు స్వాగతం పలికారు. శంకర్ ఫౌండేషన్ ఆస్పత్రిలో కల్పిస్తున్న సౌకర్యాలను డీజీఎం రమేష్ కుమార్ వివరించారు. ఈ కార్యక్రమంలో డిజిఎం పిఆర్ బంగార్రాజు, కంటి వైద్యులు వైద్యాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## వంద మెట్రిక్ టన్నుల మిరియాలు కొనుగోలు

### కిలో మిరియాలకు రూ.500లు మద్దతు ధర -మండలానికి పది మెట్రిక్ టన్నులు టార్గెట్ -ఐటిడిఏ ఆధ్వర్యంలో మిరియాలు కొనుగోలు : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



పాడేరు,జనవరి29,ప్రభాతవార్త

గిరిజన రైతుల నుండి వంద మెట్రిక్ టన్నుల మిరియాలు కొనుగోలు చేయడానికి లక్ష్యంగా నిర్దేశించామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ స్పష్టం చేశారు. రైతులకు గిట్టుబాటు ధర అందించాలని అధికారులను ఆదేశించారు. 11 మండలాల వ్యవసాయాధికారులు, ఉద్యాన వన అధికారులు, కాఫీ లైజన్ వర్కర్లతో కలెక్టరేట్ సమావేశ మందిరంలో మిరియాలు కొనుగోలుపై సోమవారం సమావేశం నిర్వహంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిరియాలను దళారులకు తక్కువ ధరకు విక్రయించ కుండా రైతులకు అవగాహన కల్పించాలని స్పష్టం చేసారు. కొయ్యూరు మినహా ప్రతీ మండలంలో పది మెట్రిక్ టన్నుల మిరియాల కొనుగోలు చేస్తామన్నారు. కిలో మిరియాలకు రూ.500లు రైతులకు చెల్లిస్తామన్నారు. నాణ్యమైన మిరియాలను మాత్రమే కొనుగోలు చేస్తామన్నారు. మిరియాల ఉత్పత్తిలో తగిన నాణ్యతలను పాటించాలని అన్నారు. మిరియాలలో తేమ తక్కువగా ఉండాలని అన్నారు. మిరియాలు సరఫరా చేసిన రైతులకు చెల్లింపులలో ఎటువంటి జాప్యం జరగదని చెప్పారు. ఉద్యాన వన అధికారులు, లైజాన్ వర్కర్లు వచ్చే నెల 1వ తేదీ నుండి 15వ తేదీ గ్రామాల్లో పర్యటించి మిరియాల రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. రైతులకు ఆదాయం పెరగాలని అన్నారు. మిరియాలు నిల్వ చేయడానికి గిరిజన రైతులకు గోని సంచులను ఉచితంగా సరఫరా చేస్తామన్నార. 10 వేల ఎకరాల్లో కాఫీ కన్సాలిడేషన్కు ప్రతి పాదనలు సమర్పించాలని అన్నారు.

### మిరియాల నూర్పిడిలో ఆధునిక విధానం....

స్పైసెస్ బోర్డు సీనియర్ క్షేత్ర అధికారి బి.కళ్యాణి మాట్లాడుతు గిరిజన రైతులు తోటల నుండి సేకరించిన మిరియాల నూర్పిడిలో యంత్ర పరికరాలను వినియోగించాలని సూచించారు. కంకుల నుండి మిరియాలను వేరు చేయడానికి కాళ్లతో తొక్కడం వలన బాక్టీరియా సోకి నాణ్యత తగ్గిపోతుందన్నారు. మిరియాలు నల్లగా ఉంటే మంచి ధర పలుకుతుందన్నారు. తేమ పదిశాతం ఉండేలా చూడాలని చెప్పారు. లీటరు వెయిట్ 550 గ్రాములు ఉండాలని అన్నారు. పచ్చి మిరియాలను ఒక నిమిషం వేడి నీటిలో ముంచి తీసి ఎండ బెడితే నల్లగా ఉండి మంచి ధర వస్తుందన్నారు. ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం.వేంకటేశ్వరరావు, కాఫీ సహాయ సంచాలకులు ఎన్.అశోక్, కాఫీ బోర్డు డి.డి.రమేష్, జిల్లా వ్యవసాయాధికారి ఎస్.బి.ఎస్.నంద్, జిల్లా ఉద్యానవన అధికారి రమేష్ కుమార్రావు 11 మండలాల వ్యవసాయాధికారులు, ఉద్యానవన అధికారులు, లైజన్ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదం జరిగినపుడు క్షతగాత్రులను గోల్డెసే అవరులో ఆసుపత్రికి తరలించండి

మాధవధార, జనవరి 29, ప్రభాతవార్త



రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా నేడు 29న ఉప రవాణా కమిషనర్ వారి కార్యాలయంలో విద్యార్థులకు అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన డా.ఏ.రాజ్కమల్, ఆర్థ సర్జన్, కేజీహెచ్ విశాఖపట్నం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నిబంధనలను పాటించాలని, 10 మరణాలలో 7 మరణాలు అధిక వేగంతో వాహనాలని నడపడం వలన జరుగుతున్నాయని, ప్రమాదం జరిగినపుడు క్షతగాత్రులను సకాలంలో వైద్య చికిత్సకై గుడ్ సమరిటన్ గైడ్లన్స్ పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన తెలిపారు. తప్పని సరిగా ద్విచక్ర వాహన చోదకులు శిరస్త్రాణం ధరించాలని, తలకు తీవ్ర గాయాల వల్ల, అతి వేగం వల్ల రోడ్డు ప్రమాదాలలో మరణిస్తున్నారు. నాలుగు రోడ్ల కూడలిలో స్టాప్ లైనుని గమనించాలని ఆయన తెలిపారు. ఆడియో, వీడియా ద్వారా ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఆర్థిఓ ఆర్సి హెచ్ శ్రీనివాస్, ఐ.వేణుగోపాలరావు, సహాయక మోటార్ వాహన తనిఖీదారులు శ్రీనిపాసి యాదవ్, ఏఓ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## జీవీఎంసీ 69వ వార్డులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



గాజువాక,జనవరి 29,ప్రభాతవార్త

జీవీఎంసీ 69వ వార్డులో పలు అభివృద్ధి పనులకు గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగిరెడ్డి మాట్లాడుతూ సుమారు రూ.4కోట్ల ప్రభుత్వ నిధులతో హరిజన జగ్గరాజు పేట, నాతయ్యపాలెం తదితర ప్రాంతాలలో కల్వర్ట్ల నిర్మాణం, సామాజిక భవనం, రహదారుల నిర్మాణంనకు శంకుస్థాపన చేశామని తెలిపారు. అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేసి స్థానికులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించినట్లు ఎమ్మెల్యే నాగిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ 69వ వార్డు కార్పొరేటర్ కాకి గోవింద రెడ్డి గాజువాక వైసిపి ఇన్చార్జి వూరుకుటి చందు, నాయకులు, గ్రామ పెద్దలు, గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.

## కన్నా టిడిపి ర్యాలీపై దాడిని ఖండించిన వైస్ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు

ఎటపాక, జనవరి 29, ప్రభాతవార్త



గుంటూరు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గంలో మాజీ మంత్రివర్యులు రాష్ట్ర తెలుగుదేశం నాయకులు సత్తెనపల్లి నియోజకవర్గ ఇంచార్జి కన్నా లక్ష్మీనారాయణ ర్యాలీపై వైసీపీ దాడిని టీడీపీ వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. కన్నా ఆధ్వర్యంలో వేలాదిగా ప్రజలు తెలుగుదేశం పార్టీలో చేరుతున్న కారణంగా తట్టుకోలేని వైఎస్సార్సీపీ ఈ విధంగా దాడి చేయడం హేయమైన చర్యగా అభివర్ణించారు. ఎవరెన్ని దాడులు చేసిన కన్నా జిల్లాను రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన విషయం ప్రజలకు తెలుసు అని అన్నారు. ఎన్ని ఆటంకాలు సృష్టించిన సత్తెనపల్లిలో కన్నాగెలుపు ఖాయం అని అన్నారు. మంత్రి అంబటి రాంబాబుకు డిపాజిట్ కూడా దక్కదని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## మెగాస్టార్ చిరంజీవి కలిసిన బైరా దిలీప్ చక్రవర్తి...



నక్కపల్లి, జనవరి 29, ప్రభాతవార్త

దేశ అత్యున్నత పురస్కారం అందుకున్న మెగాస్టార్ చిరంజీవికి పద్మ విభూషణ్ రావడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ హైదరాబాదులో తన నివాసంలో బైరా ఫౌండేషన్ చైర్మన్ దిలీప్ చక్రవర్తి సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆ సందర్భంగా తిరుప చక్రవర్తి చిరంజీవిని ఘనంగా సత్కరించారు. సందర్భంగా ఆత్మీయ కుటుంబ సభ్యుడైన బైరా దిలీప్ చక్రవర్తిని చిరంజీవి అభినందించి అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో ప్రజలకు సేవలు అందించే విధంగా నీ పయనం కొనసాగాలని ఆశీర్వదించారు.

## మోడల్ టెస్ట్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేత



నర్సీపట్నం, జనవరి 29,ప్రభాతవార్త

ఈ నెల 8న ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు మోడల్ టెస్ట్ నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సోమవారం నర్సీపట్నం పాఠశాలలో ఈ టెస్ట్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు బహుమతులు అందించే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏరియా ఆసుపత్రి సూపరిండెంటెంట్ డాక్టర్ నీలవేణి మాట్లాడుతూ ఇటువంటి పరీక్షలు ఏర్పాటు వల్ల విద్యార్థులకు కాంపిటేటివ్ విధానం అలవాటు అవుతుందన్నారు. భవిష్యత్లో అనేక కోర్సులు ఉంటాయని, దానికి అలవాటుగా ఈ పరీక్షలు దోహదపడతాయన్నారు. ఏపిఆర్ జెసి పాలిటెక్నిక్ ఇతర కోర్సులు మీకు అలవాటు అవుతుందన్నారు. అనంతరం విజేతలైన 15 మంది విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉప ప్రధానోపాధ్యాయులు, ప్రగతి కళాశాల కరస్పాండెంట్ సత్తిబాబు, ఎంఎల్ఎఎస్ డిగ్రీ కళాశాల నుంచి తాతబాబు, డివైఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు శివాజీ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.రమణ, ఎస్ఎఫ్ఎ జిల్లా అధ్యక్షులు జి.గీతాకృష్ణ, జిల్లా జాయింట్ సెక్రటరీ ప్రసాద్, ఎస్ఎఫ్ఎఐ డివిజన్ ప్రెసిడెంట్ గౌతమ్, ఎస్ఎస్ఐ మాజీ నాయకులు రాజు, మండల సెక్రటరీ పి.రాజు, డివిజన్ సభ్యులు జ్ఞానేషన్, గంగ, ఉపేంద్ర, వెంకటేష్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## హైజంప్లో బంగారు పతకం సాధించిన పాడేరు పాలిటెక్నిక్ విద్యార్థి పాంగి రామారావు

పాడేరు,జనవరి29, ప్రభాతవార్త



సాంకేతిక విద్యాశాఖ ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన 26వ రాష్ట్ర స్థాయి పాలిటెక్నిక్ కళాశాలల క్రీడా పోటీల్లో పాడేరు జి.ఎం.ఆర్.పాలిటెక్నిక్ కళాశాల లో మెకానికల్ ఇంజినీరింగ్ విభాగంలో ప్రథమ సంవత్సరం చదువుచున్న విద్యార్థి పాంగి రామా రావు హైజంప్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి బం గారు పతకం సాధించారు. రాష్ట్ర స్థాయిలో బంగా రు పతకం సాధించిన విద్యార్థికి కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.సుజాత, కళాశాల సిబ్బంది అభినందించారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

# అక్కడి నుంచి...ఆమె...అందుకేనట...!!



విజయనగరం, జనవరి 29 ప్రభాతవార్త ప్రతినిధి

బొత్స ఝాన్సీలక్ష్మిని విజయనగరం జిల్లాలోని ఏ శాసనసభా నియోజకవర్గం నుంచో లేదా విజయనగరం పార్లమెంటు నియోజకవర్గం నుంచో ఎన్నికల బరిలో దింపకుండా విశాఖ ఎంపీ స్థానానికి వైసీపీ హై కమాండ్ ఎందుకు డెప్యూట్ చేసిందనే దానిపై సర్వత్రా చర్చ జరుగుతోంది...దశల వారీగా వైసీపీ తొలుత విడుదల చేసిన ఏ జాబితాలోనూ ఆమె పేరు ఎక్కడా లేదు..కానీ అంతకు ముందు నుంచే ఆమెను విశాఖ ఎంపీ అభ్యర్థిగా ఖరారు చేస్తారనే సంకేతాలూ వచ్చాయి...జోరుగా ప్రచారం కూడా జరిగింది...దీనిని ఝాన్సీ గానీ, ఆమె భర్త,మంత్రి బొత్స సత్యనారాయణ గానీ ఖండించలేదు...పైగా సిద్ధమంటూ ఝాన్సీ స్పష్టమైన సంకేతాలు కూడా ఇచ్చారు...అయితే, ఇదంతా అంత ఈజీగా జరిగింది కాదనీ, చాలా స్ట్రేటజిక్‌గానే జరిగిందని అవగతమవుతోంది...తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రిలో జన్మించిన ఝాన్సీ విశాఖలో చదువుకుని విద్యావంతురాలయ్యారు...అనంతరం బొత్సను వివాహమాడి విజయనగరం కోడలయ్యారు... అయినా, అప్పటి నుంచి ఇప్పటి వరకూ విశాఖలోని అన్ని వర్గాల వారితోనూ ఆమె సత్సంబంధాలు కొనసాగిస్తూనే ఉన్నారు... 2001లో విజయనగరం జిల్లాలోని మెరకముడిదాం జెడ్పీటీసీగా రాజకీయ అరంగేట్రం చేసిన ఆమె అప్పటి రాజకీయ సమీకరణాలను సోపానంగా చేసుకుని ఏకంగా జిల్లా పరిషత్ పీఠాన్ని కైవసం చేసుకున్నారు...అనంతరం 2006లో అప్పటి బొబ్బిలి ఎంపీ కొండపల్లి పైడితల్లినాయుడి మరణానంతరం జరిగిన ఉప ఎన్నికలో గెలిచి పార్లమెంటులో అడుగు పెట్టారు...ఆ తర్వాత మళ్ళీ ఆమె రెండోసారి విజయనగరం ఎంపీగా కూడా గెలిచారు. బొబ్బిలి పార్లమెంటు నియోజకవర్గ చివరి ఎంపీగా, విజయనగరం పార్లమెంటు నియోజకవర్గ తొలి ఎంపీగా గెలిచిన ఘనత కూడా ఝాన్సీదే...అంతేకాదు...15వ లోక్‌సభ కాలం పూర్తయ్యేనాటికి జాతీయ స్థాయిలో ఎంపీల హాజరు సగటున 76 శాతంగా ఉంటే ఏపీ ఎంపీల హాజరు 68 శాతంగా ఉంది. ఝాన్సీ మాత్రం 88 శాతం హాజరుతో రికార్డు సృష్టించారు... అంతేకాదు...146 డిబేట్లలో పాల్గొని ఉత్తమ పార్లమెంటేరియన్‌గా



కూడా ఎంపికయ్యారు...ఝాన్సీ ఈ పొలిటికల్ ట్రాక్‌ను అవలోకించిన వైసీపీ హై కమాండ్ వ్యూహాత్మకంగానే ఆమెను విశాఖ ఎంపీ బరిలో దింపింది... కేవలం పొలిటికల్ బ్యాక్ గ్రౌండ్‌ను మాత్రమే కాకుండా అనేకానేక అంశాలను పరిగణనలోకి తీసుకుని మరీ ఆమె అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసింది...సామాజిక న్యాయం పేరిట సాధికార యాత్ర చేసిన వైసీపీ అదే క్రమంలో బీసీ అయిన ఝాన్సీని ఎంపిక చేసి రాజకీయ ప్రత్యర్థులను ఇరుకున పడేసింది...ఎలాగూ అంటే, గత కొన్ని దశాబ్దాలుగా విశాఖ ఎంపీ స్థానం నుంచి తెన్నేటి విశ్వనాథం, భాట్టం శ్రీరామమూర్తి, కొమ్మూరి అప్పలస్వామి, నేదురుమిల్లి జనార్ధన రెడ్డి, వైఎస్ విజయమ్మ, ఎంవీవీఎస్ మూర్తి, కంభంపాటి హరిబాబు, దగ్గుబాటి పురందేశ్వరి, ఎంవీవీ సత్యనారాయణ తదితరులు పోటీ చేశారు..వీరిలో కొంతమంది మైగ్రేటెడ్ కాగా మరి కొంతమంది అగ్ర వర్ణాలకు చెందినవారు...సరిగ్గా ఈ కోణం నుంచే వైసీపీ వ్యూహాత్మకంగా పావులు కదిపింది...తమ పార్టీ మొదటి నుంచి చెబుతున్నట్టు ఝాన్సీని ఎంపీ అభ్యర్థిగా ప్రకటించడం ద్వారా అగ్ర వర్ణాలకు కాకుండా బీసీలకు ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పుకోవచ్చు...అంతేకాకుండా మైగ్రేటెడ్ పీపుల్‌కి కాకుండా విశాఖలోనే చదువుకుని పక్కా లోకల్ క్యాండెట్‌కి ఇచ్చామని కూడా చెప్పుకోవచ్చు...వీటన్నింటికీ మించి ఝాన్సీకి గతంలో పీసీసీ అధ్యక్షుడిగా, ప్రస్తుతం మంత్రిగా ఉన్న ఆమె భర్త బొత్స సత్యనారాయణ అండా, దండా, హంగూ, ఆర్భాటం ఎలాగూ ఉండనే ఉన్నాయి...దీనికి తోడు గతంలో పీసీసీ అధ్యక్షుడిగా, ప్రస్తుతం మంత్రిగా బొత్స అప్పటి నుంచి ఇప్పటి వరకూ తనకున్న పరిచయాలు కొనసాగిస్తూనే విశాఖ కేంద్రంగా రాజకీయాలు నెరపుతున్నారు...పైగా ఉత్తరాంధ్రాలో కాపు సామాజిక వర్గానికి పెద్దన్నగా ఉంటున్న బొత్స పోల్ మేనేజ్మెంట్‌లో కూడా దిట్ట...వెరసి, ఇవన్నీ కలగలిపి విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలో 45 శాతానికి పైగా ఉన్న బీసీ ఓట్లన్నీ గంపగుత్తగా ఝాన్సీకే పడతాయని, తద్వారా విశాఖ ఎంపీ స్థానాన్ని తమ ఖాతాలో వేసుకోవాలనేది వైసీపీ ప్లాన్‌లో భాగమని, అక్కడికి ఆమె అందుకేనని ఇక్కడి వారంటున్నారు..మరి విశాఖ వారేమంటారో వేచి చూడాలి...!!.



## బాడంగిలో పరీక్షలపై అవగాహన



బాడంగి, జనవరి 29 ప్రభాతవార్త

స్థానిక బాడంగి జడ్పీ పాఠశాలలో సోమవారం దేశవ్యాప్తంగా ప్రధాని మోదీ నేతృత్వంలో పెద్ద ఉద్యమంగా జరుగుతున్న ఎగ్జామ్ వారియర్స్‌లో భాగం పరీక్షాపే చర్చ 2024 కార్యక్రమంలో విద్యార్థులతో పాటు బొబ్బిలి ఉప విద్యాశాఖాధికారి పి.బ్రహ్మాజీరావు స్థానిక ఎంపీటీసీ శ్రీనివాసరావు టీవీ ప్రత్యక్ష కార్యక్రమంలో తిలకించారు. పరీక్ష పే చర్చ కార్యక్రమం అనంతరం ఉప విద్యాశాఖాధికారి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మన ప్రధాని మోదీ చెప్పినట్లు వత్తిడిని భయాన్ని విడిచిపెట్టి విద్యార్థులు పరీక్షలు శ్రద్ధగా రాసి మంచి ఫలితాలను సాధించాలని తెలిపారు. అనంతరం మధ్యాహ్న భోజన కార్యక్రమం పరిశీలించి వంట గది పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని నాణ్యమైన భోజనం కార్యక్రమం పరిశీలించి వంటగది పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం దత్తి సత్యనారాయణ ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పంచాయతీరాజ్ ఏఈపై ప్రతిపక్షం ధ్వజం

రామభద్రపురం, జనవరి 29 ప్రభాతవార్త



మండల పరిధిలోని భూసాయివలస గ్రామంలో ఆర్బీకే నిర్మాణం పూర్తి చేసి ప్రారంభోత్సవం కూడా చేసి నెలలు కావస్తున్నా పంచాయతీరాజ్ ఏఈ నిర్లక్ష్య వైఖరితో ఎంబుక్ రికార్డు చేయకపోవడం వల్ల బిల్లులు అవ్వక కాంట్రాక్టర్లు ఇబ్బందులకు గురవుతున్నారని, ఉద్యోగుల జీతాలు రెండు రోజులు ఆలస్యం అయితే ప్రభుత్వం మీద వత్తిడి తెచ్చే మీరు నిధులు ఉన్నా మా పనులు పూర్తి చేసి నెలలు కావస్తున్నా బిల్లులు చెల్లించడం లేదని దానికి మీ నిర్లక్ష్యమే కారణమని మామిడివలస ఎంపీటీసీ మడక తిరుపతినాయుడు స్థానిక మండల పరిషత్ పంచాయతీరాజ్ ఏఈ రమేష్‌పై నిప్పులు చెరిగారు. ఈ విషయంపై మండల పరిషత్ అధ్యక్షుడు చొక్కాపు లక్ష్మణరావు కూడా స్పందిస్తూ ఏఈ పనితీరు బాగా లేదనిమా నాయకులు కూడా ఫిర్యాదులు చేస్తున్నారని వెంటనే పనితీరు మార్చుకుని మండలంలో ఎక్కడా ఫిర్యాదులు రాకుండా పని చేయాలని సూచించారు. సోమవారం ఉదయం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అధ్యక్షుడు చొక్కాపు లక్ష్మణరావు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ప్రతిపక్ష తరఫున మామిడివలస ఎంపీటీసీ మడక తిరుపతినాయుడు, రొంపల్లి ఎంపీటీసీ భవిరెడ్డి శంకరరావు, రామభద్రపురం ఎంపీటీసీ భవిరెడ్డి చంద్రరావు, నర్సాపురం సర్పంచ్ వెంకటనాయుడు సమస్యలపై అధికారులను నిలదీశారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి కె.రమామణి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో జడ్పీటీసీ సభ్యురాలు అప్పికొండ సరస్వతమ్మ, మండల ప్రసాద్, వెంటయ్య, వైద్య అధికారులు డాక్టర్ దిలీప్, డాక్టర్ రత్నకుమార్, పశువైద్య అధికారులు డాక్టర్ సురేష్, డాక్టర్ శాంతికుమారి, ఐసిడీఎస్ పర్యవేక్షకుడు సూర్యకుమారి, హౌసింగ్ ఇరిగేషన్ ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలు, ఉపాధిహామీ పథకం ఏపీఓ శ్రీనివాసరావు, వెలుగు ఏపీఎం ఆసక్తి తదితరులు పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికల్లో సంక్షేమపాలనకు ఓటేయ్యాలి

గరుగుబిల్లి, జనవరి 29 ప్రభాతవార్త



మహిళలను మరింత ఆర్థికంగా బలోపేతం చేయడానికి ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం పకడ్డందీగా అమలు చేస్తున్న పలు పథకాల్లో వైఎస్సార్ ఆసరా పథకం ఒకటని మాజీ ఉప ముఖ్యమంత్రి, కురుపాం ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో సోమవారం మండల పరిషత్ అధ్యక్షుడు ఉరిటి రామారావు అధ్యక్షతన వైఎస్సార్ ఆసరా చెక్కులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిఆ పాల్గొన్న ఎమ్మెల్యే పాల్గొన్నారు. మహిళా సంఘాలకు మంజూరైన వైఎస్సార్ ఆసరా చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజలకు మేలు చేయడం ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి త్వమని అదే విధంగా ప్రజలను మోసం చేయడం చంద్రబాబు నైజమన్నారు. జగన్మోహన్‌రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రిగా రావాలని ప్రజలు కోరుకుంటున్నారని ఆమె పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లాల జిల్లాపరిషత్ వైస్ చైర్మన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి 2019 ఎన్నికల్లో గెలిచాకా మహిళల జీవితాల్లో వెలుగులు నిండేలా సుస్థిరమైన ఆదాయం సంపాదించుకునేలా వైఎస్సార్ చేయూత అమ్మఒడి విద్యాదీవెను, వైఎస్సార్ ఆసరా వంటి పథకాలు మహిళలు కోం అమలు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రామారావు, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ పెద్దింటి కిరణ్‌కుమార, వైస్ ఎంపిపిలు బత్తులలక్ష్మి, నేరేడుబిల్లి లక్ష్మి, సర్పంచ్‌లు కలిశెట్టి ఇందుమతి, మచ్చ నారాయణమ్మ, బొంతాడ మహేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకే ఈ పోటీలు

కురుపాం, జనవరి 29 ప్రభాతవార్త



మట్టిలో ఉన్న మాణిక్యాలను వెలికి తీసేందుకే ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టారని కురుపాం ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి అన్నారు. సోమవారం నియోజకవర్గ స్థాయి ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలు ముగింపు సందర్భంగా ఆమె బహుమతులను గెలుపొందిన వారికి కురుపాంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మారుమూల గిరిజన ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులు మొదటి రెండు మూడు బహుమతులను పొందటం విశేషమని క్రీడా నైపుణ్యాన్ని చాటి చెప్పాలని ఆమె కోరారు. ఇదే ఉత్సాహంతో జిల్లాలోని రాష్ట్రంలోనూ కురుపాం నియోజకవర్గ పేరును క్రీడల్లో చూపించాలని ఆమె కోరారు. జిల్లాలో గెలుపొందిన వారికి తనవంతుగా ప్రథమ బహుమతి ప్రదానం చేశారు.

## ఎస్.కోటలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

శృంగవరపుకోట, జనవరి 29 ప్రభాతవార్త



ఎస్.కోట పట్టణంలో పుణ్యగిరి పీడరు పరిధిలోని 11 కెవి విద్యుత్ లైన్ల దిగువన చెట్లకొమ్మలు తొలగింపు, లైన్ మెయింటెన్స్ పనులు కారణంగా మంగళవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఎస్.కోటలోని పందిరప్పన్న జంక్షన్, రైల్వేస్టేషన్ రోడ్డు, శ్రీనివాస కాలనీ, బర్మాకాలనీ, ఎంపిడిఒ కార్యాలయం, ఆఫీషియల్ కాలనీ, టీచర్స్ కాలనీ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఎస్.కోట ఏపీఈపీడీసీఎల్ ఏఈ రవికుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా ప్రాంతాల్లోని విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సరఫారలో జరిగే అంతరాయానికి సహకరించాలని ఆయన పేర్కొన్నారు.

## మారు జాతరకు ముమ్మర ఏర్పాట్లు



మక్కువ,జనవరి 29 ప్రభాతవార్త

ఉత్తరా ంరధ ఆరాధ్యదైవం శంబర పోలమాంబ అమ్మవారి మారు జాతరకు దేవాదాయశాఖ కార్యనిర్వాహక అధికారి వి.వి.ఎస్ నారాయణ ఆధ్వర్యంలో ముమ్మరంగా ఏర్పాట్లు చేశారు. మంగళవారం వనంగుడి వద్ద అమ్మవారిని భక్తులు దర్శించుకోకున్నారు. ఈ సందర్భంగా క్యూలైన్లను పటిష్టంగా ఏర్పాటు చేసి అమ్మవారి వేప చెట్టు దగ్గర మొక్కులు తీర్చుకునే భక్తుల కోసం పసుపు కుంకుమ దీపాలు సంబందించిన పూజా సామాగ్రిని అందుబాటులో ఉంచాని కార్యనిర్వాహక అధికారి తెలిపారు. గత వారం కంటే భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున సిఐ ధనుంజయరావు ఆధ్వర్యంలో మక్కువ సబ్ ఇన్‌స్పెక్టర్ నరసింహమూర్తి పర్యవేక్షణలో 150 మంది పోలీసులతో పటిష బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. అలాగే సాలూరు పార్వతీపురం, విజయనగరం డిపోల నుంచి బస్సులను భక్తుల సౌకర్యార్థం తిప్పనున్నామన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతమే ధ్యేయం

గరివిడి, జనవరి 29 ప్రభాతవార్త




చీపురుపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతమే ధ్యేయంగా పురోగమిస్తామని కాంగ్రెస్ నాయకులు, గెడ్డపువలస సర్పంచ్ తుమ్మగుంట సూరి నాయుడు అన్నారు. సోమవారం నియోజకవర్గ నాయకులతో కలిసి గరివిడి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వై.ఎస్ షర్మిలరెడ్డి నాయకత్వంలో పార్టీ పటిష్టానిఇక పాటు పడతామన్నారు. నియోజకవర్గంలో నాయకులు అందరితో సమన్వ పరుచుకుని పురగమిస్తామన్నారు. కాంగ్రెస్‌తోనే తన ప్రయాణమన్నారు. తుమ్మగుంట ఇటీవల పీసీసీ చీఫ్ షర్మిలతో కలిసి చీపురుపల్లి అసెంబ్లీ టిక్కెట్ హామీ పొందారు. ఈ మేరకు ఆయన సోమవారం సమావేశం ఏర్పాటు చేసి అభిప్రాయాలను వెల్లడించారు. కాగా జనసేన ఉత్తరాంధ్ర కో కన్వీనర్ పదవికి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరారు. సమావేశంలో కాంగ్రెస్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి జమ్ము ఆదినారాయణ, తాడేల సూర్యనారాయణ, గోవింద్, అద్దాల రామచంద్రరాజు, తిరుపతినాయుడు, చంద్రశేఖర్, అప్పారావు, జమ్ము రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట ప్రకారం వైఎస్సాఆర్ ఆసరా అమలు

గరివిడి, జనవరి 29 ప్రభాతవార్త



రాష్ట్రంలో మహిళల జీవన స్థితిగతులు మార్చేందుకు, వారి ఆరోగ్య సంరక్షణ, వారి పిల్లల విద్యకోసమే ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నారని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. మహిళలకు తమ కుటుంబాల్లో గౌరవం పెంచేందుకే ప్రతి పథకాన్ని మహిళల పేరుతో అందించేలా ముఖ్యమంత్రి చర్యలు చేపట్టారని పేర్నొన్నారు. ఎన్నికల ముందు మహిళలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ వైఎస్సార్ ఆసరా కార్యక్రమం ద్వారా స్వయంశక్తి మహిళలకు రుణమాఫీ కోసం నిధులు నాలుగు విడతల్లో విడుదల చేయడం జరిగిందన్నారు. చీపురుపల్లి మండలస్థాయిలో వైఎస్సార్ ఆసరా నాలుగో విడత సంబరాలు కార్యక్రమం స్థానిక కనకమహలక్ష్మి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో సోమవారం అట్టహాసంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మంత్రి బొత్స సత్యనారాయణ తొలుత వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ పథకాలను అర్హులైన వారందరికీ ఎటువంటి అవినీతికి, రాజకీయ పక్షపాతానికి తావులేకుండా అందిస్తున్నామని పేర్కొన్నారు. చీపురుపల్లిలో త్వరలోనే వంద పడకల ఆసుపత్రికి శంకుస్థాపన చేయనున్నామని ఈ ఆసుపత్రి ఏర్పాటుతో ఈ ప్రాంత ప్రజలు ప్రతి వైద్య అవసరం కోసం విజయనగరం వెళ్ళాల్సిన అవసరం ఉండదన్నారు. 14,727 మంది స్వయంశక్తి సంఘాల మహిళలకు రూ.11.54 కోట్ల వైఎస్సార్ ఆసరా మొత్తాలకు సందబందించి చెక్కును మంత్రి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎం.పి బెల్లాన చంద్రశేఖర్, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ రఘురాజు, డిఆర్డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ కళ్యాణ చక్రవర్తి, జడ్పీటీసీ వలిరెడ్డి శిరిష, ఎంపిపి ఇప్పిలి వెంకటనరసమ్మ, ఆర్డీవో బొడ్డేపల్లి శాంతి, తహశీల్దార్ సురేష్, వైకాపా నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాసులునాయుడు తదితరులు పాల్గొన్నారు.

## జగనే మనకు అండదండ డిప్యూటీ సీఎం


సాలూరు, జనవరి 29 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మీద మహిళా అక్క చెల్లమ్మలకు ఎంత ప్రేమ అభిమానాలు ఉన్నాయో వైఎస్సార్ ఆసరా కార్యక్రమానికి వచ్చిన వేలాది మంది మహిళలకు చూస్తే అర్థమవుతుందని డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర అన్నారు. సోమవారం ఉదయం పట్టణ డిగ్రీ కళాశాల మైదానంలో మెప్మా సీఎం పుష్ప, వెలుగు ఎపిఎం సింహాచలం ఆధ్వర్యంలో అర్బన్ రూరల్ 4వ విడత వైఎస్సార్ ఆసరా కార్యక్రమం నిర్వహించగా రాజన్నదొర ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రాజన్నదొర బహిరంగ సభలో మాట్లాడుతూ పట్టణ 975 మహిళా సంఘాలు ఉండగ అందులో సభ్యులకు నాలుగు కోట్ల 58 లక్షలు అలాగే రూరల్ మహిళా సంఘాలకు వైఎస్సార్ ఆసరా అందించడం జరుగుతుందన్నారు. మోసగాడు చంద్రబాబు వేషగాడు జనసేన పార్టీ పవన్ కళ్యాణ్ రాబోయే ఎన్నికల్లో ఓట్లు దండుకోవడానికి ప్రజలకు ఏవో మాయ మాటలు చెబుతున్నారని వారి మాటలు నమ్మవద్దన్నారు. మళ్ళీ అక్కచెల్లమ్మలు జగనన్ననే ముఖ్యమంత్రి చేస్తే మహిళలకు అండదండగా ఉంటూ ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తారని భరోసా కల్పించారు. అనంతరం అర్బన్ రూరల్ వైఎస్సార్ నాలుగో విడత చెక్కులను డిప్యూటీ సీఎం చేతులమీదుగా మహిళలకు అందించారు. అనంతరం వైఎస్సార్ ఆసరా చెక్కులు అందుకున్న మహిళలు ముఖ్యమంత్రి జగనన్న, డిప్యూటీ సీఎం రాజన్న నాయకత్వంలో వర్థిల్లాలి అంటూ జగనన్న పాటలకు హుషారుగా ఎంతో ఉత్సాహంతో డ్యాన్స్‌లు వేసిన వారి ఆనందాన్ని వ్యక్తం చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ఈశ్వరమ్మ, కమిషనర్ జయరాం, వైస్ చైర్మన్లు అప్పలనాయుడు, దీప్తి, జరజాపు ఈశ్వరరావు, సూరిబాబు, రాపాక మాధవరావు, గిరి రఘు, రెడ్డి సురేష్, పద్మావతి, దండి శ్రీను, అనంతకుమార్, నియెజకవర్గ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆసరా చేయూత సభను విజయవంతం చేయాలి

దత్తిరాజేరు, జనవరి 29 ప్రభాతవార్త



వచ్చే నెల ఏడో తేదీన కోమటిపల్లి రైల్వేగేట్ పక్కన ఖాళీ స్థలంలో నిర్వహించనున్న ఆసరాచేయూత పథకం నాలుగో విడత పంపిణీ కార్యక్రమం సభను విజయవంతం చేయాలని ఎంపిపి సింహాద్రప్పల నాయుడు అన్నారు. సోమవారం మంల పరిషత్ కార్యాలయం ఆయన చాంబర్‌లో వెలుగు అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలు చేశారు. సభకు వచ్చిన ప్రజాప్రతినిధులకు డ్వాక్రా మహిళలకు ఎటుంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేయాలన్నారు. బీమిలి సంగివలసలో జరిగే సమావేశం కన్నా ఇంకా బాగా జరపాలన్నారు. ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్యకు గుర్తింపు ఉండేలా సభ జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి బమ్మిడి అప్పలనాయుడు, ఏపీఎం అచ్యుతరావు, వైసిపి నాయకులు జగదీష్ పాల్గొన్నారు.

## క్రికెట్ ఆటల్లో విన్నర్‌గా మోడల్ స్కూల్ మహిళలు



దత్తిరాజేరు, జనవరి 29 ప్రభాతవార్త

దత్తిరాజేరు ఆడుదాం ఆంధ్రా నియోజకవర్గ స్థాయిలో జరిగే క్రీడా పోటీల్లో మహిళా విభాగంలో షికారుగంజి మోడల్ స్కూల్ క్రికెట్ ఆటల్లో విన్నర్స్‌గా విజయం సాధించారు. గెలుపొందిన మహిళలకు స్కూల్ ప్రిన్సిపాల్ ప్రసన్నలక్ష్మి ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## ప్రమాదవశాత్తూ ఉపాధి కూలీకి తీవ్రగాయాలు

మెంటాడ, జనవరి 29 ప్రభాతవార్త

మండలంలో అనంతసాగరం చెరువులను కత్తులతో తొలగిస్తుండగా వెరొకరి చేతిలో ఉన్న కత్తి జారీ పోయి విసినిగిరి అప్పారావు తలకు తగిలి తీవ్ర గాయమైంది. దీంతో ఫీల్డ్ అసిస్టెంట్ సువ్వాడ గిరినాయుడు, తోటి కూలీలు మేట్‌ల వద్ద ప్రాథమిక చికిత్స చేసి హుటాహుటీన మెంటాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించగా పరిస్థితి విషమంగా ఉందని గజపతినగరం కమ్యూనిటీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ అప్పారావు చికిత్స పొందుతున్నాడు.

## గిరిజనుల సాగు భూములకు పట్టాలు ఇవ్వాలి

మెంటాడ, జనవరి 29 ప్రభాతవార్త



మండలంలోని గిరిజనులు సాగు చేస్తున్న భూములకు పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వాలని గిరిజన సంఘం మండల కార్యదర్శి తామారాపల్లి సోములు, సీపీఎం పార్టీ మండల కార్యదర్శి రాకోటి రాములు డిమాండ్ చేశారు. సోమవారం మండల తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో గిరిజనులు దర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సీపిఎం పార్టీ మండల కార్యదర్శి రాకోటి రాములు మాట్లాడుతూ మండలంలో సాగు భూములను సర్వే నిర్వహించి అర్హత ఉన్న గిరిజన, హిరిజన, వెనుకబడిన తరగతులకు చెందిన నిరుపేదలకు సాగు పట్టాలు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని మండల తహశీల్దార్ టి.రామకృష్ణకు అందజేశారు. అర్హత ఉన్న ప్రతి నిరుపేదకు భూములను సర్వే చేసే అందజేస్తానని తహశీల్దార్ హామీ ఇచ్చారు.

## కంప్యూటరీ ఎంబ్రాయిడరీని ప్రారంభించిన డిప్యూటీ సీఎం

సాలూరు, జనవరి 29 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మహిళలు తన కాళ్లపై తాము ఆర్థికంగా నిలబడటానికి ఎన్నో సంక్షేమ పథఖాలు అందిస్తుండగా అందులో భాగంగా మెప్మా సీఎం ఎం.పుష్ప ఆధ్వర్యంలో పట్టణ ప్రగతి కంప్యూటర్ ఎంబ్రాయిడరీ యూనిట్‌ను వేణుగోపాల స్వామి వీధిలో ఉన్న వైకుంతపురం శిరీష షాపులో సోమవారం ఉదయం డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర చేతుల మీదుగా ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ మహిళలకు ఎప్పుడు సీఎం జగన్ అండగా ఉంటూ ఆర్థికంగా వారిని తల ఎత్తుకునే విధంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నారని తెలిపారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ఈశ్వరమ్మ, వైస్ చైర్మన్లు దీప్తి, అప్పలనాయుడు, రాంబాబు, సీవో గణపతి, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ అభివృద్ధే తన లక్ష్యం విరేశ్‌దేవ్

కురుపాం, జనవరి 29 ప్రభాతవార్త



కురుపాం నియోజకవర్గంలో తెలుగుదేశంపార్టీ అభివృద్ధి చేయడమే తన ధ్యేయమని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వీరేష్‌దేవ్ అన్నారు. సోమవారం కురుపాం మండలం ఊకొండ నీలకంఠాపురం సీమ పంచాయతీలను పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటగా మారుమూల గిరిజన ప్రాంతాల్లో బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నానని అన్నారు. పార్టీ నిర్ణయాలను తుచా తప్పకుండా అమలు చేసి నడుచుకోవడమే తన లక్ష్యమని అన్నారు. తనపై నమ్మకంతో పార్టీ కార్యదర్శిగా నియమించిందని మరింత బారం తనపై ఉందన్నారు. కురుపాం నియోజవర్గంలో ఎవరికి టిక్కెట్ ఇచ్చిన గెలుపునకు తనవంతు కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ సందర్భంగా నీలకంఠాపురంలో మాజీ సర్పంచ్ మాజీ ఎంపిపి హిమరిక నీలకంఠేశ్వరుని కలిసి పార్టీ అభివృద్ధికి తనవంతు కృషి చేయాలని ఈ మండలంలో తెలుగుదేశం పార్టీ పూర్వ వైకాపాన్ని తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ పార్లమెంటు సభ్యుడు వైరుచర్ల ప్రదీప్‌దేవ్, కురుపాం మండల అధ్యక్షుడు కొండయ్య, పార్టీ నాయకులు కర్రి శ్రీను, బలద రామకృష్ణ, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులకు సాగునీరు విడుదల చేయాలి

గరుగుబిల్లి, జనవరి 29 ప్రభాతవార్త



పార్వతీపురం మన్యం జిల్లా గ్రీవెన్స్‌లో కోట భరత్ ఎంపిటిసి రావివలస కలెక్టర్ సమక్షంలో ఎడమ కాలువ ఆయకట్టుకు సాగునీరు ఎప్పుడు విడిచి పెడతారో తెలియజేస్తే దానికి అనుగుణంగా రైతులు ఆరుతడి పంటలు వేసుకోవాలా లేక వరి పంట వేసుకోవాలా అని నిర్ణయించుకుంటారని తెలియజేయగా అందుకు కలెక్టర్ స్పందిస్తూ నీరు ఎప్పుడు లోగా విడిచిపెడతారో తెలియజేయాలని ప్రశ్నించగా మొదటి వారంలో నిర్ణయించి నీరు విడుదల చేస్తామని ఇరిగేషన అధికారులు తెలిపారు.

# గ్రామ జలసంఘాల ద్వారా జలజీవన్ మిషన్



**ఏపీఎం పైడి కూర్మారావు**

ఆమదాలవలస, జనవరి 29 ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంతంలో ప్రతి ఇంటింటికి రక్షిత మంచినీరు అందించే ఉద్దేశ్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడి కార్యాచరణతో చేపడుతున్న జలజీవన్ మిషన్ ప్రాజెక్టు పనులు గ్రామ జల సంఘం కమిటీల ద్వారా చేపడుతున్నట్లు వైఎస్సార్ క్రాంతి పదం అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ పైడి కూర్మారావు తెలిపారు. సోమవారం స్థానిక మండల ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో ఎంపీడీఓ వాసుదేవరావు అధ్యక్షతన జరిగిన అవాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మండలంలో ఇప్పటి వరకు పెండింగ్ ఉన్న గ్రామాల్లో, జగనన్న కాలనీ లేఅవుట్‌లలో ఇక మీదట కమ్యూనిటీ కాంట్రాక్టింగ్ విధానంలో పంచాయతీ కార్యదర్శి ఇంజనీరింగ్ అసిస్టెంట్‌తో పాటు తొమ్మిది మంది స్వయంశక్తి సంఘ సభ్యులతో ఏర్పాటైన గ్రామ జల సంఘాలకు జాతీయ బ్యాంకులలో ఖాతా ఓపెన్ చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ చంద్రమౌళి బాట్లాడుతూ టెక్నికల్ సపోర్టును ఇచ్చి ఎం.బుక్ రికార్డు చేసే బాధ్యత ఇంజనీరింగ్ అసిస్టెంట్లుకే ఉంటుందని తెలిపారు. మండల ఇంజనీరింగ్ అధికారి జ్యోతి మండలంలో గల పనుల పురోగతిపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో అందరూ పంచాయతీ కార్యదర్శులతో పాటు సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ



కంచిలి, జనవరి 29 ప్రభాతవార్త

మండలంలోని నువాగడ జిటిడబ్ల్యుఎహెచ్ పాఠశాలలోని 8వ తరగతి విద్యార్థులకు సోమవారం కంచిలి ఎంపీపీ దేవదాసురెడ్డి ఆధ్వర్యంలో ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో నువాగడ సర్పంచ్ సబిత గొమాంగో, వైస్ ఎంపీపీ ప్రకాష్ చంద్ర పండా, నువాగడ ప్రధానోపాధ్యాయులు దుర్గాప్రసాద్ పాడి తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# జాతర్లలో పిక్కాటలు, పేకాటలు, అశ్లీల నృత్యాలు జరిపినట్లయితే సహించేది లేదు : సీఐ



కొత్తూరు, జనవరి 29 ప్రభాతవార్త

రానున్న జాతర్ల సమయాల్లో మండలంలో ఎక్కడైనా పిక్కాటలు, పేకాటలు, అశ్లీల నృత్యాలు జరిపినట్లయితే సహించేది లేదని అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని కొత్తూరు సీఐ, ఎస్సైలు ఆర్.వేణుగోపాల్, ఎం.ఎ అహమ్మద్‌లు సంయుక్తంగా అన్నారు. సోమవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సిఐ ఆర్.వేణుగోపాల్ నేతృత్వంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గ్రామాల్లో జరుగు జాతర్ల కాలంలో ఎవరైనా పేకాటలు, పిక్కాటలు, అసభ్య నృత్యాలకు కారకులైతే ఎంతటి వారైనా విడిచిపెట్టేది లేదని చట్టపరమైన చర్యలకు గురి కాక తప్పదని సిఐ వేణుగోపాల్ హెచ్చరించారు. అలాగే వాహన చోదకులు మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. ముఖ్యంగా మైనర్లు వాహనాలు నడిపితే చర్యలు తప్పవన్నారు. మైనర్లకు వాహనాలు ఇచ్చి రోడ్లపైకి పంపితే తల్లిదండ్రులపై చర్యలు తీసుకోవల్సి వస్తుందన్నారు. వీటితో పాటు హెల్మెట్ విధిగా ధరించాలని, హెల్మెట్‌తో పాటు పత్రాలు తప్పనిసరన్నారు. ఇటీవల కాలంలో పగటిపూట రాత్రిపూట దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్న నేపథ్యంలో ఇంట్లో ఉన్న విలువైన వస్తువులను జాగ్రత్త పర్చుకోవాలన్నారు. విలువైన వస్తువులను ఇంటిలో కాకుండా లాకర్లలో భద్రపర్చుకోవాలని సూచించారు. ఒకవేళ బయట ప్రాంతాలకు క్యాంపులు వెళ్లాల్సి వస్తే తప్పకుండా సంబంధిత పోలీస్‌స్టేషన్‌లో ముందస్తు సమాచారం ఇవ్వాలని కోరారు. అంతేకాకుండా సైబర్ నేరగాళ్ల బారిన పడి మోసపోవద్దని సూచించారు. మీ యొక్క ఆధార్ వివరాలు బ్యాంకు వివరాలు, ఓటిపిలు చెప్పకూడదన్నారు. మొబైల్ యాప్ ఆటలు ఆడి అనవసరంగా డబ్బును పోగొట్టుకోకూడదని ప్రజలను కోరారు. సరిహద్దు రాష్ట్రమైన ఒడిశా నుంచి నిషేదిత మద్యం అక్రమ రవాణా చేసి కేసుల్లో ఇరుక్కోవద్దని ఈ సందర్భంగా కొత్తూరు సిఐ ఆర్.వేణుగోపాల్ స్పష్టం చేశారు.


# సిట్రోయెన్ సరికొత్త సీ3 ఎయిర్‌క్రాస్ ఆటోమేటిక్ ప్రారంభం

గార, జనవరి 29 ప్రభాతవార్త

ప్రఖ్యాత ఫ్రెంచ్ వాహన తయారీ సంస్థ అయిన సిట్రోయెన్, సి3 ఎయిర్‌క్రాస్ ఆటోమేటిక్ (ఏటి)ని రూ.12,84,800 (ఎక్స్ షోరూం) యొక్క ఉత్తేజకరమైన ప్రారంభ ధర వద్ద ఆవిష్కరించింది. ఇది అత్యంత బడ్జెట్ స్నేహపూర్వక ఆటోమేటిక్ మిడ్‌సైజ్‌గా నిలిచింది. భారతదేశంలో ఎస్‌యువి స్థానిక వినియోగదారులు మరియు ప్రాంతీయ బృందాలతో సన్నిహితంగా సహకరిస్తూ సి3 ఎయిర్‌క్రాస్ ఎస్‌యువి ఆటోమేటిక్ భారతదేశంలో అభివృద్ధి చేయబడింది మరియు తయారు చేయబడింది. మాన్యువల్ గేర్ సెలక్షర్ మోడ్‌తో అధిక పనితీరు గల టార్క్ కన్వర్టర్ 6-స్పీడ్ ఏటిని కలిగి ఉంది. సి3 ఎయిర్‌క్రాస్ ఎస్‌యువి ఏటి భారతదేశం యొక్క అత్యంత ప్రాప్యత మరియు 4 మీటర్ల కంటే తక్కువ ధర కలిగిన ఆటోమేటిక్ ఎస్‌యువిగా ఉద్భవించింది. దాని పనితీరును మెరుగుపరుస్తూ ఆటోమేటిక్ వేరియంట్ ఆకట్టుకునే 205 ఎన్ఎం టార్క్‌ను అందిస్తుంది. మాన్యువల్ వేరియంట్‌ను అదనంగా 15 ఎన్ఎం అధిగమించింది. సి3 ఎయిర్‌క్రాస్ ఏటి ఎస్‌యువి 17.6 కెఎంపిఎల్ యొక్క ఎఆర్ఎఐ ధృవీకరించబడిన ఇంధన సామర్థ్యాన్ని కలిగి ఉంది. ఆటోమేటిక్ వెర్షన్ రిమోట్ ఇంజన్ స్టార్ట్ మరియు రిమోట్ ఏసి ప్రికండిషనింగ్ వంటి అనుకూలమైన ఫీచర్లతో వస్తుంది.

# గర్జించిన బెంతు ఒరియాలు

**వేలాది మందితో మహార్యాలీ-అధికార పార్టీ నాయకులపై వ్యతిరేక నినాదాలు-న్యాయం చేసిన వారికే ఎన్నికల్లో మా మద్దతు**



కంచిలి, జనవరి 29 ప్రభాతవార్త

ఇచ్ఛాపురం నియోజకవర్గంలో గల బెంతు ఒరియా కులస్తులు గర్జించారు. సోమవారం ఇచ్ఛాపురం నియోజకవర్గంలో గల కవిటి, సోంపేట, కంచిలితో పాటు మేర్వేరు గ్రామాల్లో ఉంటున్న బెంతు ఒరియా కులస్తులు వేలాది మంది మహిళలతో కలిసి కంచిలి జెడ్పీ స్కూల్ నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు మెయిన్‌రోడ్డు మీదుగా అధికార పార్టీ నాయకులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ మహా ర్యాలీ చేపట్టారు. అనంతరం తహశీల్దార్ హైమావతికి వినతిపత్రం అందజేశారు. భారత రాజ్యాంగం రచించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ రాజ్యాంగంలో బెంతు ఒరియాలు ఎస్టీ కులస్తులుగా నమోదు చేసి ఉన్నారని అన్నారు. ఎన్నో ఏళ్లుగా పరిపాలకులు తమ కులస్తులను అన్యాయం చేస్తున్నారని వివిధ నాయకులు ధ్వజమెత్తారు. అధికారం కోసం ఎన్నికల ముందు తమ కులస్తులను కలిసి మాయమాటలు చెప్పి న్యాయం చేస్తామని హామీలు ఇచ్చి లిఖితపూర్వకంగా బాండ్ పేపర్‌పై రాయించుకుని అన్యాయం చేశారని మరికొందరు పేర్కొన్నారు. తామంతా ఎంతో వెనుకబడి ఉన్నామని గతంలో ఎన్నో కమిటీలు సర్వేలు జరిపి తమ కుల స్థితిగతులను తెలుసుకుని న్యాయం చేస్తామని చెప్పారని ప్రభుత్వ రెవెన్యూ అధికారులు తమ కులస్తులతో నాటకాలు ఆడుతున్నారని అన్నారు. ఇప్పటికీ తమకు ఏమిటో అధికారులు పూర్తిగా తెలియజేయడం లేదని తమ పిల్లల భవిష్యత్తు కులం లేకపోవడంతో కిందిస్థాయి తరగతుల వరకే పరిమితమవుతున్నారని పై తరగతులు చదవడానికి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అన్నారు. తమ కులానికి గుర్తింపు కోసం అడ్డు పడుతున్న స్థానిక నాయకులే కారణమని అన్నారు. ఏది ఏమైనా ఈసారి మాత్రం తమ కులానికి న్యాయం జరగపోతే పూర్తిగా ఆథియంలో మహార్యాలు చేపడతామని ముక్తకంఠంగా తీర్మానించుకున్నారు. ఈ కార్యక్రమంలో బెంతు ఒరియా కుల సంఘం నాయకులు తంతంపర సర్పంచ్ జగబందు దొళాయి, దేవరాజ్ సాహు, సుమన్, మాజీ మండల ఉపాధ్యక్షులు భూదేవ్ దొళ్ల, ఎంపీటీసీ బృందావనం సాహు, భరత్ దొళ్ల, భైరవ సాహు, భగవాన్ దొళాయి, గొంగ సాహు, రజని దొళాయి, జెడ్పీటీసీ ఇప్పిలి లోలాక్షి కృష్ణారావు, తెలుగుదేశం పార్టీ నాయకులు మాదిన రామారావు, మర్రిపాటి పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల విక్రయం



కంచిలి, జనవరి 29 ప్రభాతవార్త

కంచిలి మండలం ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో పండించిన ఉత్పత్తులను ఎంపీడీఓ కార్యాలయం వద్ద సోమవారం స్టాల్ ఏర్పాటు చేసి విక్రయించడం జరిగింది. ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన పంటలు సంపూర్ణ ఆరోగ్యకరంగా ఉంటాయని మండల యాంకర్ శివానందం చెప్పారు. అక్కడికి హాజరైన వారు ఎంపీపీ పైల దేవదాసురెడ్డి, డాక్టర్ శిరీష, కంచిలి మండలం ఎల్ఐు, అంపురం యూనిట్ ఏసిఆర్‌పిలు తదితరులు ఉన్నారు.

# దీనరావు సేవలతో మా పాఠశాలకు మేలు ప్రధానోపాధ్యాయులు మల్లేశ్వరరావు



కవిటి,జనవరి29ప్రభాతవార్త

పిఇటిగా సేవలు అందిస్తున్న దీనరావు వల్ల మా ప్రభుత్వ ఉన్నతపాఠశాలకు ఎంతో మేలు జరుగుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బెందాళం మల్లేశ్వరరావు అన్నారు.కవిటి ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో హెల్త్ అండ్ వ్యాయామ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న దీనరావుకు సోమవారంనాడు ఉపాధ్యాయులంతా ఘనంగా సన్మానించారు.విద్యార్థుల పట్ల అంకితభావంతో పనిచేసే ఉత్తమ క్రీడాకారులుగా క్రమశిక్షణ గల విద్యార్థులుగా తయారు చేయడంవల్ల నేడు జిల్లాలో ఉత్తమ పిఇటిగా అవార్డు పొందారని ఆయన మా పాఠశాలకు మా గ్రామానికి గర్వకారణంగా కొనియాడారు.ఆయన సేవలు మరింతగా వినియోగించుకొని మా పాఠశాలలో విద్యార్థులు ఉత్తమ క్రీడాకారులుగా తయారు కావాలని ఆకాంక్షిస్తున్నామంటూ కొనియాడారు.ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# ద్రవ జీవామృతంతో వచ్చే ఉపయోగాలపై రైతుకు అవగాహన




కొత్తూరు, జనవరి 29 ప్రభాతవార్త

మండలంలోని గూనభద్ర గ్రామంలో కొత్తూరు డివిజన్ మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ ఆధ్వర్యంలో గ్రామ ప్రకృతి వ్యవసాయ రైతు శ్రీరాములు పండించే కూరగాయలైన వంగ, మిరప, బెండ, టమాటా, ఆనప, మొక్కజొన్న, మునగ వంటి పంటలకు ద్రవజీవామృతం తయారీ చేయడం జరిగింది. ఈ మేరకు 200 లీటర్ల ద్రవ జీవామృతం తయారీ చేయించడం జరిగింది. ద్రవ జీవామృతం తయారీకి కావల్సిన పదార్థాలు ద్రవ జీవామృతం వాడకం వలన కలిగే ఉపయోగాలు సంబంధిత రైతుకు ఎంటి సూర్యనారాయణ తెలిపారు. ద్రవ జీవామృతం పంట కాలంలో నాలుగుసార్లు అందివ్వడం వలన నిద్రావస్థలో ఉన్న సూక్ష్మజీవులు యాక్టివ్ అయి మొక్కలకు కావల్సిన పోషకాలు అందుతాయన్నారు. తద్వారా మొక్కలు బాగా పెరిగి అధిక దిగుబడికి సహకరిస్తాయని రైతుకు ఆయన వివరించారు. కార్యక్రమంలో ఎంటి సూర్యనారాయణ, యూనిట్ ఇన్‌చార్జ్ రవి, ఐసిఆర్‌పిలు ముఖలింగం, రైతులు హాజరయ్యారు.

# తగ్గని మంచు... జీడి మామిడి రైతుల్లో గుబులు

రేగిడి. జనవరి 29 ప్రభాతవార్త



రాజాం నియోజకవర్గం రేగిడి, వంగర, సంతకవిటి, రాజాం మండలాల్లో గల పలు గ్రామాల్లో మామిడి తోటల్లో మామిడిపూత నిండుగా దర్శనమిస్తున్నాయి. కాని రైతుల్లో ఒకవైపు ఆనందం కనిపిస్తుంది. అలాగే మరోవైపు విచారం వెంటాడుతుంది. మంచు తగ్గకపోవడంతో జీడి, మామిడి రైతుల్లో గుబులు పరిగెడుతోంది. అయితే రోజు రోజుకి మంచు కుండపోతలా పడుతుండడంతో మామిడిపూత ఎక్కడ రాలిపోతుందోనని రైతులు దిగులు చెందుతున్నారు. చాలా తోటల్లో జీడి,మామిడి తోటల్లో పూత రాలిపోయి దర్శనమిస్తున్నాయి. గత సంవత్సరం నష్టాలే గాని లాభాలు లేవని వాపోతున్నారు. ఈ సంవత్సరమైనా మంచు పడకుండా మామిడి పూత నిలబడితే బాగుంటుందని వారి అభిప్రాయం వ్యక్తం చేశారు.

# 20 మద్యం బాటిళ్లు స్వాధీనం



రేగిడి, జనవరి 29 ప్రభాతవార్త

మండలం రెడ్డిపేట జంక్షన్ వద్ద గల ఓ కిరాణాషాపులో ఓ వ్యక్తి మద్యం విక్రయిస్తుండగా పట్టుకుని అదుపులోకి తీసుకోవడం జరిగిందని ఎస్సై ఈ.శ్రీనివాస్ తెలిపారు. వివరాల్లోకి వెళితే రెడ్డిపేట జంక్షన్ వద్ద గల కిరాణా షాపులో మద్యం విక్రయిస్తుండగా ఓ వ్యక్తి పట్టుబడ్డాడని ఇతను వద్ద నుంచి 20మద్యం బాటిల్లు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈ వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం రాజాం కోర్టుకు తరలించనున్నట్లు తెలిపారు. ఎస్సై శ్రీనివాస్‌తో పాటు కానిస్టేబుల్ శివ, ధనుంజయ్, సిబ్బంది ఉన్నారు.

# ఆసరా సభలో డ్వాక్రా మహిళల అవస్థలు

కోటబొమ్మాళి, జనవరి 29 ప్రభాతవార్త



స్థానిక మండల పరిషత్ ఆవరణలో సోమవారం జరిగిన ఆసరా సభలో డ్వాక్రా మహిళలు నానా అవస్థలు పడ్డారు. ఇటీవల ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి డ్వాక్రా మహిళలకు 4వ విడత ఆసరా మొత్తాన్ని విడుదల చేశారు. అయితే ఈ కార్యక్రమానికి శ్రీకాకుళం పార్లమెంట్ వైసీపీ అభ్యర్థి పేరాడ తిలక్, టెక్కలి శాసనసభ అభ్యర్థి, ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అయితే డాక్టర్ వైఎస్సార్ క్రాంతిపథం సిబ్బంది మండలంలోని డ్వాక్రా మహిళలంతా తప్పక హాజరు కావాలని హాజరైన వాళ్ల ఖాతాల్లోనే 4వ విడత ఆసరాకు సంబంధించిన నగదు జమ అవుతుందని లేకుంటే ఆ నగదు కాతాల్లో జమ కాదని సంబంధిత సిఎఫ్‌ల ద్వారా చెప్పించారు. తీరా సమావేశానికి వచ్చిన తర్వాత మహిళలకు కూర్చోవడానికి కూర్చీలు లేవు. నిలబడడానికి నీడ లేదు. దాహం తీర్చుకోవడానికి మంచినీళ్లు సౌకర్యం కూడా లేదని మహిళలు వాపోయారు. సమస్యను చెబుదామంటే సమావేశానికి పిలిచిన సిఎఫ్‌లు కూడా సమావేశంలో దగ్గర లేరని మమ్మల్ని సమావేశానికి పిలిచి ఇబ్బందులు పాలు చేశారని ఈసారి గ్రామాలకు సిఎఫ్‌లు గాని, అధికారులు వచ్చినప్పుడు వారికి తగిన బుద్ధి చెప్పడం జరుగుతుందని సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బహిరంగ సభలో మహిళలంతా నిల్చుని ఉండడంతో సమావేశానికి హాజరైన తిలక్ కూర్చోమని చెప్పగా తప్పనిసరి పరిస్థితుల్లో ఇబ్బంది పడుతూ కూర్చోవల్సి వచ్చిందని వారు వాపోయారు. వేదికపైన ఉన్న ప్రజాప్రతినిధులకు అతిథి మర్యాదలు చేసిన డాక్టర్ వైఎస్సార్ క్రాంతిపథం సిబ్బంది వేదిక ముందు కూర్చున్న మహిళలకు మంచినీరు కూడా ఇవ్వలేదని నోరు ఎండిపోతున్నా అలా కూర్చోవల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో పక్కనే ఉన్న టీడీపీ కార్యాలయ ఆవరణలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్‌లో డ్వాక్రా మహిళలు భోజనం చేసి సేద తీర్చుకుని ఎవరి గృహాలకు వారు చేరుకున్నారు. ప్రతిరోజు సుమారు 400మందికి భోజనం అందించే అన్న క్యాంటీన్‌కు సుమారు 200మ ందికి అదనంగా భోజనం పెట్టాల్సి వచ్చిందని అన్న క్యాంటీన్ నిర్వాహకులు తెలిపారు. డాక్టర్ వైఎస్సార్ ఇందిరాకాంతి సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకోకపోవడం వలనే ఈ సమస్య దాపురించిందని డ్వాక్రా మహిళలు తెలిపారు.

# బాబుతోనే భవిష్యత్తు



కోటబొమ్మాళి, జనవరి 29 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతోనే రాష్ట్ర భవిష్యత్తు ఉందని మండలంలోని హరిశ్చంద్రపురం పంచాయతీ మాజీ సర్పంచ్ మరియు టెక్కలి నియోజకవర్గం తెలుగు మహిళ అధ్యక్షురాలు పూజారి శైలజ సత్యన్నారాయణ అన్నారు. సోమవారం పంచాయతీ పరిధిలోని చిన్నహరిశ్చంద్రపురం, ఉప్పరిపేట గ్రామాల్లో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఇంటింటా తిరిగి టీడీపీ మేనిఫెస్టోలోని పథకాలు గురించి ప్రజలకు వివరించారు. ప్రమాణపత్రాలు అందజేశారు. టీడీపీ విజయం సాధించిన వెంటనే పథకాలన్నీ అమలులోకి వస్తాయన్నారు. ప్రజలంతా చంద్రబాబునాయుడుకు, తెలుగుదేశం పార్టీకి ఆదరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఉప్పాడ జయరాం, సీనియర్ కార్యకర్తలు పాల్గొన్నవారిలో ఉన్నారు.

# ఫిజియోథెరపి చికిత్స పరిశీలన



కోటబొమ్మాళి, జనవరి 29 ప్రభాతవార్త

మండల కేంద్రం కోటబొమ్మాళిలోని భవిత కేంద్రంలో నిర్వహించిన ఫిజియోథెరపి చిక్సితలను సహిత విద్య జిల్లా సమన్వయకర్త బి.గోవిందరావు, మండల విద్యాశాఖాధికారి 2 ఎల్.వి.ప్రతాప్‌లు సోమవారం పరిశీలించారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఈ చికిత్సలు ఎంతో అవసరమన్నారు. ఈ శిబిరంలో ఐఇఆర్‌టిలు దేవమణి, శరత్‌చంద్ర, ఫిజియోథెరపిస్ట్ జి.కిరణ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

# క్రైస్తవుల సంక్షేమానికి వైఎస్సార్‌సీపీ కృషి



ఇచ్ఛాపురం, జనవరి 29 ప్రభాతవార్త

క్రైస్తవుల సంక్షేమానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్, నియోజకవర్గ సమన్వయకర్త పిరియా విజయ అన్నారు. స్థానిక ఫాస్టర్ ఫెలోషిప్ కమ్యూనిటీ హాలులో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రానున్న ఎన్నికలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో రెడ్డిక కార్పోరేషన్ ఛైర్మన్ దుక్కలోకేశ్వరరెడ్డి, వైస్‌చైర్‌పర్సన్‌లు ఉలాల భారతిదివ్య, లాబాల స్వర్ణమణి, ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ, ఏబి చర్చ్ అధ్యక్షులు, కోఆప్షన్ సభ్యులు ప్రత్తి విజయ్‌కుమార్, బలివాడ ప్రకాష్ పట్నాయక్, ఆశి పురుషోత్తంరెడ్డి, కారంగి మోహనరావు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీలక్ష్మి నరసింహస్వామి 62వ వార్షికోత్సవం

జలుమూరు, జనవరి 29 ప్రభాతవార్త

మండలంలోని చిన్న దూగాం గ్రామంలో కొలువై ఉన్న శ్రీలక్ష్మి నరసింహస్వామి 62వ వార్షికోత్సవం ఐదు రోజులు నిర్వహించుటకు పెద్దలు నిర్ణయించినట్లు ఆలయ ఈఓ తెలిపారు. ఫిబ్రవరి 20వ తేదీ నుంచి 24వ తేదీ వరకు స్వామి వారి కళ్యాణం భీష్మ ఏకాదశి రోజున జరుపుతున్నట్లు తెలిపారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



# తెలుగుదేశం పార్టీ బీసీలకు పుట్టినిల్లు

**విజయవంతంగా జయహో బీసీ**



వీరఘట్టం, జనవరి 29 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ బీసీ వర్గాలకు పుట్టినిల్లు లాంటిదని అటువంటి పార్టీకి బీసీలంతా అండగా నిలవాలని టీడీపీ పాలకొండ నియోజకవర్గం ఇన్‌చార్జ్ నిమ్మక జయకృష్ణ వివిధ హోదాల్లో ఉన్న బీసీ నాయకులు అన్నారు. సోమవారం సాయంత్రం మండల కేంద్రంలోని జామి కాంప్లెక్స్‌లో నిర్వహించిన జయహో బీసీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ రాష్ట్రంలో బీసీలకు, ఎస్సీ, ఎస్టీ మైనార్టీలకు దాడులు తప్ప జరిగిందేమీ లేదని, బీసీ కార్పోరేషన్ ఏర్పాటు చేసి ఆ కార్పోరేషన్ నిధులు లేకుండా చేసిన జగన్మోహన్‌రెడ్డి బీసీలకు ఏం న్యాయం చేశారని ఈ సందర్భంగా జయకృష్ణ తీవ్రంగా విమర్శించారు. బీసీ మహిళలకు అన్యాయం జరిగితే కనీసం పట్టించుకోని వ్యక్తి ఈ రాష్ట్రంలో ఎవరైనా ఉన్నారంటే అది మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి అని ఆయన ఘాటుగా విమర్శించారు. ఈ రాష్ట్రంలో ఏ సామాజికవర్గం కూడా ప్రశాంతంగా ఈ రాష్ట్రంలో నివశించే పరిస్థితి లేదని, కడుపునిండా అన్నం తినే పరిస్థితి కూడా లేదన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు తీవ్రంగా పెరిగిపోయాయి. ఈ రాష్ట్రంలో కల్తీ మద్యం ఏరులై పారుతోందని ఈ రాష్ట్రం ముఖ్యంగా ప్రశాంతంగా ప్రతి పేదవాడు జీవించాలంటే మరలా చంద్రబాబునాయుడుని ముఖ్యమ ంత్రిగా ఈ రాష్ట్రానికి రావల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. మినీ మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలు ప్రతి పేదవాడికి అందుతాయని ఉచిత బస్సు సౌకర్యం సంవత్సరానికి మూడు గ్యాస్ సిలెండర్లు అందరికీ అందుబాటులో ఉండే నిత్యావసర సరుకుల ధరలు ఉంటాయని ఈ సందర్భంగా జయకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ అరకు పార్లమెంటరీ కన్వీనర్ పొదిలాపు కృష్ణమూర్తి నాయుడు, రాష్ట్ర కార్యదర్శి కర్నెన అప్పలనాయుడు, అరకు పార్లమెంటరీ కార్యదర్శి పొన్నాడ నాగేశ్వరరావు, వీరఘట్టం టౌన్‌పార్టీ అధ్యక్షులు జామి లక్ష్మినారాయణ, వీరఘట్టం మండల పార్టీ అధ్యక్షులు ఉదయాన ఉదయభాస్కర్, నియోజకవర్గం మండల తెలుగు యువత అధ్యక్షులు పారిసర్ల వెంకటరమణ, మాచర్ల అనిల్, పట్టణశాఖ యువ నాయకులు బల్లారి బాబు వెలగాడ శ్రీనివాసరావు, తూముల రమేష్, పప్పల మహేష్, ఎన్‌సిసి బ్రాహ్మణ అరకు పార్లమెంటరీ అధ్యక్షులు శ్రీను మరియు వివిధ హోదాల్లో ఉన్న బీసీ నాయకులు వీరఘట్టం మండల మరియు పట్టణ నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# నేడు మరియగిరి యాత్ర

**వంద మందితో పోలీస్ బందోబస్తు**

వీరఘట్టం, జనవరి 29 ప్రభాతవార్త

మండలంలోని యు.వెంకంపేట జంక్షన్ వద్ద గల మరియగిరి యాత్ర ఈ నెల 30వ తేదీన అత్యంత వైభవంగా జరగనుంది. క్రైస్తవుల సహాయమాతగా పేరుగాంచిన ఈ యాత్రకు శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలతో పాటు ఒడిశా రాష్ట్రం నుంచి కూడా వేలాది మంది భక్తులు ఈ యాత్రకు రానున్నారు. యాత్ర కోసం పాలకొండ డిఎస్పీ జి.వి.కృష్ణారావు ఆధ్వర్యంలో సిఐ చంద్రబమౌళి నేతృత్వంలో స్థానిక ఎస్సై ఎం.గోవిందతో పాటు ఐదుగురు ఎస్సైలు, వందమంది పోలీస్ సిబ్బంది మరియగిరి యాత్ర ఏర్పాట్లును పరిశీలించనున్నారు. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. వాహనాల పార్కింగ్‌కు ఎటువంటి ఇబ్బందులు లేకుండా గట్టి చర్యలు చేపట్టారు. అలాగే భక్తుల సౌకర్యార్థం కోసం ఆర్టీసీ సంస్థ ప్రత్యేకంగా బస్సులను నడపనుంది. మరియగిరి ప్రాంతం అంతా ఇప్పటికే రంగురంగుల విద్యుత్ దీపాలంకరణలతో సుందరంగా ముస్తాబైంది.

# మండలంలో నాలుగో విడత వైఎస్సార్ ఆసరా కార్యక్రమం



మెళియాపుట్టి, జనవరి 29 ప్రభాతవార్త

మెళియాపుట్టి మండలంలో పాతపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే రెడ్డి శాంతి నాలుగో విడత వైఎస్సార్ ఆసరా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంనకు పేరాడ తిలక్ హాజరయా ్యరు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేయు సంక్షేమ కార్యక్రమాలు ఏ రాష్ట్రంలో కూడా జరగడం లేదని తెలిపారు. ఆయన చేయు కార్యక్రమాలకు కులము, మతము పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికి సంక్షేమం అందేటట్లు చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని అన్నారు. ఎక్కడైనా ఇంకా సంక్షేమం అందలేదని ఉంటుందేమోనని ముఖ్యమంత్రి ప్రతి ఒక్క ఎమ్మెల్యేకు ప్రజల వద్దకు వెళ్లి మీ సమస్య గురించి అడిగి తెలుసుకుని ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరించే దిశగా ప్రజల వద్దకు ఎమ్మెల్యేలను పంపి ప్రజల సంక్షేమం అడిగి తెలుసుకునే మన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని అన్నారు. అలాగే ఎమ్మెల్యే రెడ్డి శాంతి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేయు సంక్షేమ కార్యక్రమాలు గురించి మాట్లాడుతూ ముఖ్యంగా మన ఆడబిడ్డలకు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ముఖ్య ఉద్దేశ్యంతో ఆర్థిక భరోసా కల్పిస్తూ విద్య వైద్య ఆరోగ్య ఆర్థిక అభివృద్ధి చెందాలని అనేక సంక్షేమాలు చేపట్టారు. ఈకార్యక్రమంలో మండల అధికారులు, ఎంపీపీ ప్రతినిధి బైపోతు ఉదయ్‌కుమార్, జెడ్పీటీసీ గూడ ఎండయ్య, ఉర్లాన బాలరాజు, మండల వైఎస్సార్ పార్టీ నాయకులు మరియు మండల అధికారులు ఎపిఎం లలిత కుమారి పాల్గొన్నారు.

# జనరిక్ ఔషద కేంద్రం ప్రారంభం



జలుమూరు, జనవరి 29 ప్రభాతవార్త

మండలంలోని చల్లవానిపేట జంక్షన్‌లో పిఎసిఎస్ ఆధ్వర్యంలో మెడికల్ షాపును సోమవారం ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాసు, డిసిసిబి చైర్మన్ రాజేశ్వరరావు చేతుల మీదుగా ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మూతపడిన సహకార సంఘాలను బలోపేతం చేయడానికి 25 కోట్లు ఇచ్చినట్లు తెలిపారు. ఈ సొసైటీ పరిధిలో 22 కోట్ల రూపాయలు టర్న్ ఓవర్ జరుగుతుందని అన్నారు. ఈసొసైటీ పరిధిలో 5248 మంది ఖాతాదారులు ఉన్నారని తెలిపారు. ఖాతాదారులకు స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలను ఇస్తున్నట్లు తెలిపారు. ఆర్‌బికెకు అనుంధానంగా సహకార సంఘాలను నడుపుతున్నామని, హెచ్‌ఆర్ పాలసీ ప్రకారం ఉద్యోగులకు ఉద్యోగ భద్ర కల్పించినట్లు ఎలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వాన గోపి, పిఎసిఎస్ అధ్యక్షులు రాజప్పలనాయుడు, డిసిసిబి సీఈఓ వరప్రసాద్, జిల్లా సహకార అధికారి సుబ్బారావు, కె.దామోదరరావు, సీఈఓ సత్యారావు, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారితే ముఖ్యమంత్రి జగనన్న ధ్యేయం

**జెడ్‌పి చైర్మన్ విజయసాయిరాజు**



కవిటి,జనవరి29ప్రభాతవార్త

మహిళా సాధికారితే ముఖ్యమంత్రి జగనన్న ధ్యేయం అంటూ జెడ్‌పి చైర్మన్,ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త పిరియా విజయసాయిరాజులు అన్నారు. ఈమేరకు సోమవారంనాడు మండలకేంద్రంలో జరిగిన మహిళా జగనన్న ఆసరా కార్యక్రమములో ముఖ్యఅతిథిగా జెడ్‌పి చైర్మన్ విజయసాయిరాజులు పాల్గొని మహిళలకు ఆసరా చెక్కులను పంపిణీ చేసారు.ఈ సందర ్భముగా విజయమ్మ మాట్లాడుతూ అక్కచెల్లమ్మలంతా స్వయం సమృద్ధి సాదించి ఆర్థికంగా పురోభివృద్ధి చెందాలన్నది జగనన్న ధ్యేయం అంటూ నొక్కివక్కానించారు.ఇంటికి దీపం ఇల్లాలు ఆమె అభివృద్ధి దిశలో పయనిస్తే కుటుంబం అంతా ఆనందంగా సంతోషంగా ఉంటుందని ఆమె అన్నారు.నేడు రాజకీయాలకతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనుడు,దీరోదాత్తుడు ముఖ్యమంత్రి జగనన్న అంటూ కొనియాడారు.మీరంతా మీ జగనన్నకు అండగా రానున్న ఎన్నికల్లో నిలబడి భరోసా ఇస్తే మీకోసం మరిన్ని పథకాలు అందించి మీకు,మీ పిల్లలకు,కుటుంబాలకు భరోసాగా అన్న నిలుస్తాడని ఘంటాపథంగా తెలియజేసారు.ఈ కార్యక్రమములో స్థానిక ఎంపికి కడియాల పద్మప్రకాష్,సర్పంచ్‌లు బద్రి ప్రకాష్,ఎస్‌పి నారాయణస్వామి,దుగాన భద్రాచలం,ఎంపిటిసి పూడి నీలాచలం,మండలకోప్సన్ పాండవ చంద్రశేఖర్,ఎంఎల్‌సి ప్రతినిధి నర్తు శివాజీ,ఎఎంసి ఉపాధ్యక్షులు యలమంచి నీలయ్య,ఆర్‌బికె చైర్మన్ క్రిష్ణారెడ్డి,ఎపిఎం గోవింద్,వైసిపి నేతలు పిన్నింటి జైరామ్,బెలగాం సర్పంచ్ మద్దిలి ఈశ్వరరావు,మండలపరిషత్ ఉపాధ్యక్షులు కర్రి గోపయ్య,ఎంపిటిసి పిరియా వెంకటరమణలతోపాటు పలువురు సర్పంచ్‌లు ఎంపిటిసిలు,వైసిపి నేతలు మహిళాసంఘాల ప్రతినిధులుతోపాటు గ్రామపెద్దలు పాల్గొన్నారు.

30-1Pg10o/p:Layout 1 1/1/02 6:23 AM Page 1



# మెగాస్టార్‌ను కలిసిన కెఎస్‌భరత్




**హైదరాబాద్:** టాలివుడ్ స్టార్ హీరో మెగాస్టార్ చిరంజీవిని టీమిండియా స్టార్‌క్రికెటర్ కెఎస్‌భరత్‌మర్యాదపూర్వకంగా కలిసాడు. ఇంగ్లండ్‌తో తొలిటెస్ట్‌నేపథ్యంలో హైదరాబాద్‌లోనే ఉన్న కెఎస్‌భరత్ చిరంజీవి నివాసానికి వెళ్లాడు. అరంగటపాటు గడిపాడు. ఈసందర్భంగా తన టెస్ట్ జెర్సీని మెగాస్టార్ చిరంజీవికి బహుమతిగా ఇచ్చాడు.మెగాస్టార్ చిరంజీవి పద్మవిభూషణ్ పురస్కారానికి నామినేట్ అయిన నేపథ్యంలో ఆయన ఇంటికి సందర్శకుల తాకిడిపెరిగింది. సినీరాజకీయ ప్రముఖులతోపాటు క్రికెటర్లు కూడా ఆయన్ను కలుస్తున్నారు. ఈ క్రమంలోనే టీమిండియా స్టార్ వికెట్‌కీపర్ కెఎస్‌భరత్ మెగాస్టార్‌ను కలిసి అభినందనలు తెలిపారు. చాలారోజులుగా తన అభిమాన హీరో చిరంజీవి కలవాలనుకుంటున్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్ టెస్ట్ నాలుగురోజుల్లోనే ముగియడంతో ఐదోరోజు కెఎస్‌భరత్‌కు వీలుచిక్కడంతో చిరంజీవిని కలిసి అభినందనలు తెలిపారు.

# రెండో టెస్టుకు రాహుల్, జడేజాలు దూరం!




**హైదరాబాద్:** ఇంగ్లండ్‌తోరెండో టెస్ట్‌కనఉ ముందు టీమిండియాకు బిగ్‌షాక్ తగిలింది. స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్రజడేజా, స్టార్ బానయటర్ కెఎల్‌రాహుల్‌లు గాయాలతో జట్టుకు దూరం అయ్యారు. తొడ కండరాల గాయంతో రవీంద్రజడేజా, కుడితొడ నొప్పితో కెఎల్‌రాహుల్‌లు రెండో టెస్టుకు దూరం అయ్యారని బిసిసిఐ వెల్లడించింది. ఇద్దరినీ బిసిసిఐ మెడికల్ టీమ్ పర్యవేక్షిస్తోందని తెలిపింది. ఇద్దరి స్థానాల్లో అజిత్ అగార్కర్ సారథ్యంలోని మెన్స్ సెలక్షన్‌కమిటీసర్ఫరాజ్‌ఖాన్, సౌరభ్‌కుమార్, వాషింగ్టన్‌సుందర్‌లను ఎంపికచేసింది. ప్రస్తుతం సర్ఫరాజ్‌ఖాన్, వాషింగ్టన్‌సుందర్ భారత్ ఏ జట్టు తరపున ఇంగ్లండ్ ఏజట్టుతో అనధికారిక టెస్ట్ సిరీస్ ఆడుతున్నారు. భారత జట్టుకు ఎంపికయిన ఆవేశ్‌ఖాన్ ప్రస్తుతం రంజీట్రోఫీ ఆడుతున్నాడు. ఆతని సేవలు అవసరం అయితే భారత్‌జట్టులో చేరతాడు. జట్టులోకి వచ్చినా తుదిజట్టులో సర్ఫరాజ్ ఖాన్‌ను ఆడించే అవకాశం లేదు. ఆతడికి రజత్‌పటీదార్‌తో పోటీ ఉంది. వాషింగ్టన్‌సుందర్ రీఎంట్రీతో కుల్దీప్ యాదవ్‌కు మరోసారి నిరాశే అవుతుంది. వైజాగ్ వేదికగా శుక్రవారం రెరండో టెస్టుప్రారంభం అవుతుంది. రెండో టెస్టుకు భారత్‌లో రోహిత్‌శర్మ, శుభ్‌మన్‌గిల్, యశస్విజైస్వాల్, శ్రేయస్ అయ్యర్, కెఎస్‌భరత్, ధృవ్‌జురైల్, రవిచంద్రన్ అశ్విన్, అక్షర్‌పటేల్, కుల్దీప్‌యాదవ్, మహ్మద్‌సిరాజ్,ముకేష్‌కుమార్, జస్‌ప్రీత్‌బుమ్రా, ఆవేశ్‌ఖాన్, రజత్‌పటీదార్, సర్ఫరాజ్‌ఖాన్‌లు ఉంటారు.

# భారత్ డేవిస్‌కప్ జట్టుకు పాక్ వీసాలు!

**న్యూఢిల్లీ:** భారత్ డేవిస్ కప్‌జట్టుకు పాకిస్థాన్ వీసాలు జారీచేసింది. ఢిల్లీలోని పాకిస్థాన్ హైకమిషనర్ కార్యాలయం రోహిత్‌రాజ్‌పాల్ బృందానికి వీసాలు మంజూరుచేసింది. 60 ఏళ్ల తర్వాత టీమిండియా ఇపుడు దాయాది గడ్డపై అడుగుపెడుతోంది. ఫిబ్రవరిలో డేవిస్‌కప్ వరల్డ్‌గ్రూప్ ప్లే ఆఫ్స్ ఆడేందుకు భారత బృందం పాకిస్థాన్‌కువెళ్లనుంది. ఇస్లామాబాద్‌లోని స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో భారత్, పాకిస్థాన్ జట్లమధ్య ఫిబ్రవరి 3,4 తేదీల్లో డేవిస్‌కప్ టైమ్యాచ్‌జరుగుతుంది. తొలిసారిగా 1964లో పాక్‌కు భారత్‌జట్టు వెళ్లింది. లాహోర్‌లోజరిగిన ఆమ్యాచ్‌లో భారత్4-0తో పాక్‌ను చిత్తుచేసింది. 2019లో కజకిస్తాన్ వేదికగా దాయాదులు తలపడిన టైమ్యాచ్‌లోరనూ భారత్ 4-0తో విజేతగా నరిలిచింది. దాంతో 2019లో మాదిరిగానే ఈసారి కూడా తటస్థ వేదికపై టైమ్యాచ్ నిర్వహించాలని అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య ను భారత్ అధికారులు కోరారు. ఐటిఎఫ్ అధికారులు అంగీకరించలేదు. ఈసారి భారత్‌ఝట్టు టైమ్యాచ్‌కోసం పాక్‌కువెళ్లాల్సి వచినచంది. ఈసారి స్టార్‌ప్లేయర్ రోహన్ బోపన్న పాక్‌కు వెళ్లడంలేదు. టీమ్‌లో రోహిత్‌రాజ్‌పాల్, యుకీ భ్రాంబీ, రామ్‌కుమార్ రామనాథన్, ఎన్‌శ్రీరాం బాలాజీ, సాకేత్‌మైనేని, నికీ కలాఇయండాపూనచ, దిగ్విజయ్ ఎస్టీ ప్రజ్వల్‌దేవ్‌లు ఉంటారు.

# తనపై దాఖలైన పరువునష్టం కేసు కొట్టివేయాలని ధోనీ పిటిషన్

**న్యూఢిల్లీ:** తనపై మాజీ బిజినెస్ భాగస్వాములు దాఖలుచేసిన పరువునష్టం దావాను కొట్టివేయాలని, విచారణ అర్హత లేదని ఢిల్లీ హైకోర్టుకు భారత మాజీ కెప్టెన్ ఎంఎస్‌ధోనీ నివేదించాడు. మాజీ భాగస్వాములు మిహిర్ దివాకర్, ఆతడి భార్య సౌమ్యాదాస్ హైకోర్టులో ఈపిటిషన్ దాఖలుచేసినసంగతి తెలిసిందే. తమ పరువుకు




భంగం వాటిల్లేందుకు కారణమైన ధోనీతోపాటు కొన్ని సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్‌లు మీడియా సంస్థలపై నష్టపరిహారంతోపాటు ఎలాంటి కథనాలు ప్రచురించకుండా నిరోధించాలని పిటిషన్‌లోకోరారు. దీనితో ధోనీ తరపున ప్రతినిధులు హైకోర్టుకు హాజరయ్యారు. తాము రాంచీ కోర్టులో వారిపై పిటిషన్ దాఖలుచేసిన తర్వాతనే ధోనీపై వారు పరువునష్టం దావా వేసారు.

తమకు ఎలాంటి నోటీసులు డాక్యుమెం ట్లు అందలేదని, హైకోర్టురిజిస్ట్రీద్వారానే కేసునమోద యినట్లు తెలిసిందన్నారు. వారి వాదనలను పరిగణనలోనికి తీసుకున్న హైకోర్టు మూడురోజుల్లో ధోనీ న్యాయవాదులకు పిటిషన్ దారుల తరపున న్యాయవాది డాక్యుమెంట్లు అందించాలని ఆదేశించింది. ఈదశలో ధోనీతో పాటు మీడియా సంస్థలు పలు సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్‌లకు వ్యతిరేకంగా ఎలాంటిమధ్యంతర ఉత్తర్వులు జారీచేయలేమని హైకోర్టు వెల్లడించింది.

అయితే పిటిషన్‌దారుల పరువుకు నష్టం కలిగించేలా కంటెంట్‌ను పోస్టుచేయకుండా ఆ సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్‌లను ఆదేశిస్తామని తెలిపింది. తర్వాత విచారణను ఏప్రిల్ 3కు వాయిదావేసింది.



# పేసర్ బుమ్రాకు ఐసిసి మందలింపు

**హైదరాబాద్:** టీమిండియా పేసర్ జస్‌ప్రీత్‌బుమ్రాను ఐసిసి మందలించింది. ఇంగ్లండ్‌తో హైదరాబాద్‌లోజరిగిన తొలిటెస్టులో బుమ్రా ఐసిసి నిబంధనలు ఉల్లంఘించినట్లు గుర్తించింది. ఆతడినిమందలించడంతోపాటు ఒక డీమెరిట్‌పాయింట్ విధించింది. తొలిటెస్టు రెండో ఇన్నింగ్స్‌లో బుమ్రా సహనం కోల్పోయాడు. బౌలర్ల సహనానికి పరీక్షగా నిలిచిన ఓలీపోప్‌ను ఔట్‌చేసేందుకు తీవ్రంగాయత్నించాడు. ఈ క్రమంలోనే కాసనత సహనం కోల్పోయిన బుమ్రా ఓలీపోప్ పరుగుతీసే సమయంలో ఉద్దేశ్యపూర్వకంగా అడ్డువెళ్లాడు. దాంతో ఇద్దరూ ఒకరినొకరు ఢీకొన్నారు. ఈ ఘటనలో బుమ్రాదే తప్పిదంగా భావించిన అంపైర్లు మ్యాచ్‌రిఫరీకి ఫిర్యాదుచేసారు. ఐసిసి ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.12 రూల్‌ప్రకారంబుమ్రా తప్పుచేసాడని భావించిన రిఫరీ ఆతనిపై చర్యలు తీసుకున్నాడు. బుమ్రా కూడా తన తప్పును అంగీకరించడంతో మందలింపుతోపాటు ఒక డీమెరిట్‌పాయింట్ విధించి వదిలేసాడు. రెండేళ్లకాలంలో నాలుగు డీమెరిట్‌పాయింట్స్‌వస్తే ఒక టెస్టు లేదా రెండుపరిమిత ఓవర్ల మానయచ్ ఆడకుండా నిషేధిస్తారు. ఈ మ్యాచ్‌లో బుమ్రా ఆరువికెట్లు తీసాడు. స్పిన్‌కు అనుకూలంగా ఉన్న వికెట్‌పై అద్భుత బౌలింగ్‌తో చెలరేగాడు. ఓలిపోప్‌ను 196 పరుగులవదనద ఔట్‌చేసి ఔరా అనిపించాడు. అయినా కూడా భారత్‌కు ఈమ్యాచ్‌లో ఓటమి తప్పలేదు.




# ఐపిఎల్ 17 సీజన్‌కోసం పంత్ రెడీ!

**బెంగళూరు:** టీమిండియా వికెట్‌కీపర్ రిషబ్‌పంత్ రీఎంట్రీకి సిద్ధం అవుతున్నాడు. ఐపిఎల్ 17వ సీజన్‌లో ఢిల్లీకేపిటల్స్ కెప్టెన్‌గా రీ ఎంట్రీ ఇస్తానని చెపతున్నాడు. కెరీర్‌లో రాకెట్‌గా దూసుకెళుతున్న సమయంలో కారు యాక్సిడెంట్ జీవితాన్ని తల్లకిందులుచేసింది. రెండేళ్లక్రితం నాటి యాక్సిడెంట్‌ను గుర్తుచేసుకున్న పంత్ ప్రపంచంలో నా కథ ముగిసిందని జీవితంలో మొదటిసారి అనిపించిందని, నేను ఎంతో అదృష్టవంతుడిని అని ఎంతోపెద్దప్రమాదంనుంచి బతికి బయటపడ్డానని అన్నాడు. ఏదో శక్తితనను కాపాడిందని, కోలుకునేందుకు 16నుంచి 18 నెలలు పడుతుందని డాక్టర్లుచెప్పారన్నాడు. రెండోజీవితం లభించినందుకు లక్కీగా ఫీలవుతున్నానన్నాడు.

ప్రమాదం జరిగిన తర్వాతనుంచి పంత్ బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీకి వెళ్లి శిక్షణపొందుతున్నాడు. ఫిట్‌నెస్‌పై దృష్టిపెట్టాడు. కష్టమైన వ్యాయామాలుచేసి తక్కువ సమయంలోనే ఫిట్‌గా మారాడు. ప్రస్తుతం బ్యాటింగ్‌ప్రాక్టీస్‌తో బిజీగా ఉన్న పంత్ ఐపిఎల్ 17వ సీజన్‌కోసం సిద్ధం అవుతున్నాడు.

# మళ్లీ పెరుగుతున్న క్రూడ్ ధరలు..

**న్యూఢిల్లీ, జనవరి 29:** ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్లలో క్రూడాయిల్ ధరలు పెరుగుతున్నాయి. గడచిన మూడు రోజులుగా రేట్లలో పెరుగుదల కొనసాగుతూనే ఉంది. మూడు రోజుల కిందట అమాంతం క్రూడాయిల్ ధరలు 3శాతం మేర పెరిగిన విషయం విదితమే. అయితే దీనికి కొనసాగింపుగా సోమవారం కూడా చమురు ధరలు అంతర్జాతీయంగా ఒక శాతం మేర పెరుగుదలను నమోదుచేశాయి. ప్రధానంగా అమెరికా ఎకానమీ బలం పుంజుకోవడం, ఎర్ర సముద్రంలో పెరుగుతున్న దాడుల వల్ల ఉద్రిక్తతలు, రష్యాలోని ఆయిల్ రిఫైనరీలపై ఉక్రెయిన్ డ్రోన్ల దాడి వంటి అనేక కారణాలు దీనికి ప్రధాన కారణాలుగా నిలుస్తున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లలో బ్యారెల్ క్రూడ్ చమురు రేటు 83 డాలర్ల నుంచి 84.38 డాలర్లకు పెరిగింది. ఇవి మరింతగా పెరిగే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రధానంగా ఎర్ర సముద్ర మార్గంలో హౌతీలు చేస్తున్న క్షిపణి దాడి మెర్స్క్




నౌకలను వెనక్కి వెళ్లేలా చేస్తున్నాయని కొన్ని కథనాలు వెల్లడించాయి. ఇది ప్రపంచ వాణిజ్యానికి అంతరాయం కలిగిస్తోందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ కారణాలతో రానున్న కాలంలో పెట్రోల్, డీజిల్ రేట్లు పెరిగే అవకాశం ఉందని వారు హెచ్చరిస్తున్నారు. వీటికి తోడు చమురు ఉత్పత్తి సమైక్య ఒపెక్ తన చమురు మార్కెట్ వాటాను గత కొన్ని రోజులుగా కోల్పోతోంది. అంతర్జాతీయంగా చమురు ధరలను పెంచే క్రమంలో కొన్ని నెలలుగా ఉత్పత్తిని తగ్గిస్తూ ముందుకు సాగడం దీనికికారణంగా నిలుస్తోంది. అలాగే నాలుగో త్రైమాసికంలో అమెరికా ఆర్థిక వ్యవస్థ అంచనాలకు మించి పుంజుకోవడం, చైనా ఆర్థిక వ్యవస్థ తిరిగిగాడిలోకి రావడంవల్ల వినియోగం పెరగడం ధరల పెరుగుదలను ప్రేరేపిస్తోంది.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జనవరి 29:** గత వారం డీలా పడిన దేశీయ మార్కెట్లు, ఈ వారం బౌన్స్ బ్యాక్ అయ్యాయి. సోమవారం ట్రేడింగ్‌లో భారీ లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు, బ్యాంకింగ్ కౌంటర్లలో కొనుగోళ్ల మద్దతు సూచీలకు ఊతమిచ్చింది. గత వారం తీవ్ర అమ్మకాల ఒత్తిడి ఎదుర్కొన్న హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, రిలయన్స్ షేర్లు రాణించాయి. చివరికి సెన్సెక్స్ 1240.90 పాయింట్లు పెరిగి 71,941.57 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 385 పాయింట్లు పెరిగి 21,737.60 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకం రూపాయి విలువ రూ.83.14గా ఉంది. ఐటిసి, ఇన్ఫోసిస్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, టెక్ మహీంద్రా, టిసిఎస్ వంటి షేర్లు మినహా అన్ని షేర్లూ లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ 83.35 డాలర్ల స్థాయి వద్ద ట్రేడవుతుండగా, ఔన్సు బంగారం ధర 2027 డాలర్ల వద్ద కొనసాగుతోంది. విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్ల విక్రయాలు, క్రూడాయిల్ ధరలు మాత్రం ఆందోళన కలిగి



స్తున్నాయి. స్టాక్ మార్కెట్ సూచీలు రాణించడంలో రిలయన్స్ ఇండస్ట్రీస్ కీలక భూమిక పోషించింది. సోమవారం ట్రేడింగ్‌లో కొనుగోళ్ల మద్దతు లభించింది. కంపెనీ షేర్లు దాదాపు 7శాతం మేర పుంజుకున్నాయి. దీంతో కంపెనీ మార్కెట్ విలువ కూడా రూ.19.56 లక్షల కోట్ల దాటింది. మార్కెట్ ముగిసే సమయానికి ఎన్‌ఎస్‌ఇలో రిలయన్స్ షేరు 4.8శాతం వాటాను పెంచుకునేందుకు ఎల్‌ఐసికి ఆర్‌బిఐ అనుమతిచ్చిందన్న వార్తలు ఇన్వెస్టర్లలో జోష్ నింపాయి. దీంతో ఇంట్రాడేలో బ్యాంకు షేర్లు రెండు శాతం మేర లాభపడ్డాయి. ఇదీ సూచీలు రాణించడానికి కారణమైంది. మార్కెట్లకు ఊతమిచ్చేలా చైనా చేపట్టిన చర్యల రణంగా చాలా వరకు ఆసియా మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిసాయి. మరో వైపు ద్రవ్యోల్బణం అదుపులోకి వచ్చిన నేపథ్యంలో యుఎస్ ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లు తగ్గిస్తుందన్న అంచనాలు కొనుగోళ్ల సెంటిమెంట్‌కు కారణమైంది.

# క్షీణించిన భారత్ పెట్రోలియం లాభాలు



**ముంబై, జనవరి 29:** ప్రభుత్వ రంగంలోని భారత్ పెట్రోలియం కార్పొరేషన్ మూడో త్రైమాసికంలో నికరలాభాలు తగ్గిపోయాయి. అయితే మార్కెట్ నిపుణుల అంచనాలు మాత్రం దాటేసింది.కంపెనీ నికరలాభం 60.03శాతం క్షీణించింది. 3397.27 కోట్లుగా ఉంది. మార్కెట్ నిపుణులు మాత్రం 3270న కోట్లు మాత్రమే అంచనా వేస్తే వాటిని అధిగమించి లాభాలు ఆర్జించింది. రాబడులు 11.47శాతం పెరిగి 1,15,4984.24 కోట్లుగా వెల్లడించింది. ఇతర బిజినెస్ నిపుణులు మాత్రం 1,05,220.86 కోట్లుగా అంచనావేసారు. పన్నుల చెల్లింపులకు ముందు లాభాలు 51.77శాతం పడిపోయాయి. 6226.25 కోట్లుగా ఉంది. అదే సర్వేల అంచనాలుచూస్తే 5123.23 కోట్లే ఉంది. ఇక మార్జిన్ 5.39శాతం తగ్గింది. 12.53శాతం నుంచి గణనీయంగా తగ్గింది. అదే నిపుణుల అంచనాలు మాత్రం 4.9 శాతంగా ఉన్నాయి. నికరలాభాలు 60.03శాతం క్షీణించి 33897.27 కోట్లుగా ఉన్నాయని తేలింది. మార్కెట్ అంచనాలు 3270 కోట్లే ఉన్నాయి. స్థూల రిఫైనింగ్ మార్జిన్ తొమ్మిదినెలలకుగాను బ్యారెల్‌కు 14.72 డాలర్లుగా ఉన్నాయి. ఏడాదిక్రితం ఈ మార్జిన్ బ్యారెల్‌కు 20.08 డాలర్లుగా ఉంది. ప్రత్యేక అదనపు ఎక్సైజ్ సుంకం, రోడ్డు ఇన్‌ఫ్రా సెస్ వంటి వాటి ప్రభావం ఉన్నాయి. ఇక రిఫైనరీ అమ్మకాలు 5.45శాతం పెరిగాయి. 9.86 మిలియన్ మెట్రిక్ టన్నులుగా ఉంది. మార్కెట్‌లో అమ్మకాలు కూడా త్రైమాసికం వారీగా 5.99 శాతం నుంచి 12.92 మిలియన్ మెట్రిక్ టన్నులకు పెరిగాయి. ఇక ఎగుమతుల విక్రయాలు 12.5శాతం ఉండేవి కాస్తా 0.28 మిలియన్ మెట్రిక్ టన్నులకు పడిపోయాయి. కంపెనీ షేర్లు 3.88శాతం పెరిగి 492.80 వద్ద ట్రేడ్ అయ్యాయి.

# రైట్స్ ఇష్యూతో బైజూస్ 200 మిలియన్ డాలర్ల సమీకరణ

**న్యూఢిల్లీ, జనవరి 29:** విద్యారంగానికి చెందిన స్టార్టప్ బైజూస్ ప్రస్తుత ఇన్వెస్టర్ల నుంచి 200 మిలియన్ డాలర్లను రైట్స్ ఇష్యూ ద్వారా సమీకరించేందుకు నిర్ణయించింది. నిర్వహణలో లాభదాయకత రానున్న మూడునెలల్లో సాధించి తీరుతామని సంస్థ సిఇఒ రవీంద్రన్ చెపుతున్నారు. ప్రస్తుతం సంస్థలో ఉన్న అందరు ఈక్విటీ షేర్ హోల్డర్లకు ఈ రైట్స్ ఇష్యూ చేయనున్నట్లు కంపెనీ ప్రకటించింది. తక్షణ అప్పులను క్లియర్ చేసి నిర్వహణ సామర్థ్యం మరింత పెంచుకునేందుకు ఈనిధులు వినియోగిస్తామని సిఇఒ వెల్లడించారు. యూనికార్న్‌పై బ్యాంకర్లు దివాలా చర్యలు చేపట్టిన కొద్దిరోజులకే బైజూస్ ఈ నిర్ణయం ప్రకటించింది. అంతేకాకుండా ఎలాంటి లీగల్‌కార్యాచరణ అమలయినా కూడా సంస్థ ఆర్థిక స్థిరత్వానికి ఎలాంటి సమస్య ఉండదని అన్నారు. సంస్థ చీఫ్ ఫైనాన్షియల్ అధికారి నితిన్ గోలానీ మాట్లాడుతూ తక్కువ మార్కెట్ విలువలతోనే ఈ రైట్స్ ఇష్యూ ద్వారా నిధులు సమీకరించనున్నట్లు తెలిపారు. ఇన్వెస్టర్లకు మంచి లాభదాయకంగా ఉండగలదని ఆయన అన్నారు. కంపెనీ వాటాదారులు ప్రస్తుత బిజినెస్‌ను నిశితంగా పరిశీలిస్తున్నారని, కంపెనీసంపద విలువలపై వారికి అవగాహనఉందని చెపుతున్నారు. కంపెనీ మూడు నుంచి నాలుగుబిలియన్ల విలువల మదింపు ఉన్నట్లయితే మరింతగా ఇన్వెస్టర్లు వచ్చే అవకాశం ఉంది. అంతేకాకుండా రైట్స్ఇష్యూకు కూడా మరింత స్పందనవస్తుందని చెపుతున్నారు. ఇటీవలే బ్లాక్ రాక్ సంస్థ ఈ ఎడ్‌టెక్ కంపెనీ మార్కెట్ విలువలు వందకోట్లడాలర్లుగా అంచనా వేసింది. ఒకప్పుడు 22 బిలియన్ డాలర్లుగా ఉన్న కంపెనీ విలువలు ఒక్కసారిగా పడిపోయాయి. డచ్‌వెంచర్ కేపిటల్‌ప్రోసస్ బైజూస్‌విలువలను మూడు బిలియన్లకంటే ఎక్కువఉండవని అంచనా వేసింది.




# వ్యూహాత్మకంగా కొనసాగుతున్న పోర్టుఫోలియో ఇన్వెస్టర్లు

**ముంబై, జనవరి 29:** విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు క్రమంగా భారతీయ మార్కెట్లకు దూరమవుతున్నారు. మార్కెట్ల గందరగోళం కొనసాగుతున్న వేళ విదేశీ ఇన్వెస్టర్లు తమ పెట్టుబడులను విక్రయించి లాభాలను స్వీకరిస్తున్నారు. ముఖ్యంగా యుఎస్ బాండ్ ఈల్డ్ పెరగడం వల్ల జనవరి నెలలో ఇప్పటి వరకు రూ.24,700 కోట్ల విలువైన భారతీయ ఈక్విటీలను విత్‌డ్రా చేశారు. అయితే వారు ప్రస్తుతం డెట్ మార్కెట్‌పై బుల్లిష్‌గా ఉన్నారు. సమీక్షలో ఉన్న కాలంలో డెట్ మార్కెట్లో రూ.17,120 కోట్లను నింపారని డిపాజిటరీలతో డేటా వెల్లడించింది. జనవరి 25 వరకు ఉన్న డేటాప్రకారం భారతీయ ఈక్విటీలలో రూ.24,734 కోట్ల నికర పెట్టుబడి పెట్టారు. దీనికి ముందు ఎఫ్‌పిఐలు మొత్తం డిసెంబరులో రూ.66,134 కోట్లు, నవంబర్‌లో రూ.9వేల కోట్ల నికర పెట్టుబడులు పెట్టారు. విపరీతంగా పెరుగు తున్న యుఎస్ బాండ్ రాబడులు క్యాష్ మార్కెట్లో ఇటీవల అమ్మకాలను ప్రేరేపించిందని కూడా ఈ నివేదిక వెల్లడించింది. గతంలో 5శాతం నుంచి 3.8 శాతానికి పడిపోవడం వచ్చిన ర్యాలీకి తాజాగా 4.18 శాతానికి పెరిగిన రాబడులు అవరోధంగా మారింది. భారత్ లాంటి అభివృద్ధి చెందుతున్న మార్కెట్లలో పెట్టుబడులు పెట్టడానికి ముందు విదేశీ ఇన్వెస్టర్లు వడ్డీ రేట్ల దృష్టాంతంపై అనిశ్చితిపై క్లారిటీ కోసం వేచిచూసే ధోరణిని కొనసాగిస్తున్నారు. 2024 ప్రారంభం నుంచి ఎఫ్‌పిఐలు భారతీయ ఈక్విటీ మార్కెట్లు ఆల్‌టైమ్ హై లెవెల్స్‌ను తాకినందున లాభాలను బుక్ చేసుకుంటూ జాగ్రత్తగా ముందుకు సాగుతున్నారు. డిసెంబర్‌లో డెట్ మార్కెట్‌లో రూ.18,302 కోట్లు, నవంబర్‌లో రూ.14,860 కోట్లు, అక్టోబర్‌లో రూ.6,381 కోట్ల నికర పెట్టుబడులను ఎఫ్‌పిఐలు చేశాయని గణాంకాలు వెల్లడించాయి.



# వాణిజ్యం

## చైనా స్టాక్ మార్కెట్ నిబంధనలు మరింత కఠినం

**షాంఘై, జనవరి 29:** స్టాక్ మార్కెట్ నిబంధనలను చైనా మరింత కఠినతరం చేసింది. వరుస అమ్మకాల ఒత్తిడికి చెక్ పెట్టేందుకు సిద్ధమైంది. మూడేళ్ల క్రితం నమోదైన జీవనకాల గరిష్టాల నుంచి చైనా, హాంకాంగ్ మార్కెట్లలో ఆరు లక్షల కోట్ల డాలర్ల సంపద ఆవిరైన నేపథ్యంలో దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించింది. కొత్త నిబంధనల్లో భాగంగా షార్ట్ సెల్లింగ్‌పై 'చైనా సెక్యూరిటీస్ రెగ్యులేటరీ కమిషన్ (సిఎస్‌ఆర్‌సి)' పరిమితులు విధించింది. ఇవి సోమవారం నుంచే అమల్లోకి వచ్చాయి. 'రెస్ట్రిక్టెడ్ స్టాక్స్'ను అప్పుగా ఇవ్వడాన్ని పూర్తిగా నిలిపివేస్తున్నట్లు సిఎస్‌ఆర్‌పి ప్రకటించింది. దీనిపై మరిన్ని పరిమితులను మార్చి 18న వెల్లడిస్తామని తెలిపింది. షేర్ల ధరల్లో స్థిరత్వం కోసం పటిష్ట చర్యలు తీసుకోవాలని గతవారం ప్రీమియర్ లీ కియాంగ్ ఆదేశించిన నేపథ్యంలోనే తాజా ప్రకటన వెలువడింది. చైనా ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం తీవ్ర ఒడుదుడుకులు




ఎదుర్కొంటోంది. వృద్ధి రేటు దీర్ఘకాలం పాటు నెమ్మదించే అవకాశం ఉందన్న అంచనాలు వెలువడుతున్నాయి. గత రెండు దశాబ్దాలుగా ఆ దేశ ఆర్థిక వృద్ధిలో కీలక పాత్ర పోషించిన స్థిరాస్తి రంగంలో ఇప్పుడు తీవ్రగడ్డు పరిస్థితుల్లో ఉంది. ఇదే ఇప్పుడు అక్కడి ఆర్థిక వ్యవస్థను తీవ్రంగా కలవరపరుస్తోంది. దీంతో ఆందోళనకు గురవుతున్న స్టాక్ మార్కెట్ ఇన్వెస్టర్లు పెద్ద ఎత్తున అమ్మకాలకు దిగుతున్నారు. ఇటీవల వెలువడ్డ పలు గణాంకాలు చైనా ఆర్థిక వ్యవస్థ నెమ్మదించినట్లు సూచిస్తున్నాయి. 2023లోవృద్ధిరేటు ఐదు శాతంగా నమోదైంది. ఇతర దేశాలతో పోలిస్తే ఇదిఎక్కువే. అయితే కరోనా మహమ్మారి మునుపటితో పోలిస్తే మాత్రం బాగా నెమ్మదించింది. మరోవైపు ఆ దేశ వృద్ధిలో కీలక పాత్ర పోషించే ఎగుమతులు గత యేడాది భారీగా కుంగాయి. నిరుద్యోగం రికార్డు గరిష్టాలకు చేరింది. స్థానిక ప్రభుత్వాల అప్పులు భారీగా పెరిగాయి. ఎలక్ట్రానిక్ పరికరాల దిగుమతి బిల్లు 24.4 బిలియన్ డాలర్ల నుంచి 30.7 బిలియన్ డాలర్లకు చేరినట్లు జిటిఆర్ఐ తెలిపింది. దేశీయతయారీ కేంద్రాల్లో దిగుమతి చేసుకున్న పరికరాలను అధికంగా ఉపయోగించడమే దీనికి కారణమని పేర్కొంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.